ANDHRA BHOOMI Phone: Editorial — 74003
SECUNDERABAD ANDHRA PRADESH Office — 72244

ఉదయం * *

Regd. H. 300

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి చందా రేట్లు

	నేరుగా	పోస్టు	విమానం
	ద్వారా	ద్వారా	ద్వారా
సంవత్సరానికి	40-00	44-00	50-00
అర్ధ సంవత్సరానికి	20-00	22-50	26-00
మూడు నెలలకు	10-00	11-50	13-25
ఒక నెలకు	3-30	—	—

వివరాలకు
సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రభూమి"
సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

మీ వ్యాపార వ్యవహారములలో నష్టకష్టాలుపొందుచూవుంటే అది ఆ స్థల నిర్మాణ ప్రభావాన్ని బట్టి జరుగుతూ వుంటుందని తెలుసుకోండి. ఇది మేము చిరకాల పరిశోధన వలన తెలుసుకుని నిరూపించిన విషయం. మీరు మీ స్థానములను తగువిధంగా సరిచేయుట వలన విజయాన్ని పొంద గలరనటంలో సందేహం లేదు. నూతన నిర్మాణములు చేయనున్న వారికి అపూర్వ అవకాశము (స్థానికులకు మాత్రం)
వివరములకు: యస్ వి. రాజ్ నల్లకుంట. హైదరాబాద్ -20
సంప్రదించు వేళ మధ్యాహ్నం. 3-00 నుండి సా. 5-00 వరకు
(EMBY)

సంపుటి 7 : సంచిక 121 ★ సికిందరాబాద్ 12-2-1967 ఆదివారం ★ 8 పేజీలు : 13 పైసలు

రష్యా దాడిజరిపితే ప్రతిఘటించడానికి చైనా సేనల సంసిద్ధత

'రక్తానికి రక్తంతోటే సమాధానం చెప్పుతా'మని పెకింగ్ ప్రగల్భాలు

సోవియట్ రివిజనిస్టులను నాశనంచేయడమేకర్తవ్యమని చౌఎన్‌లై హితోపదేశం

హాంకాంగ్. ఫిబ్రవరి, 11 (రాయిటర్)

సోవియట్ యూనియన్ తమపై దాడికి తలపడితే చైనా భూభాగంలోనే రష్యా సేనను ప్రతిఘటించడానికి పాంఘెలో చైనా సేనలు సిద్ధంగా ఉన్నాయని పెకింగ్ రేడియో నేడు ప్రకటించింది.

సోవియట్ "రివిజనిస్టుల సేనాలను" అణచివేసిన తీరు గురించి రేడియో ద్వారా తెలుసుకున్న అనంతరంపై చైనా విమోచన సైన్యం పైవిధంగా సోవియట్ సేనల ప్రతిఘటనకు దృఢ నిర్ణయం ప్రకటించినట్టు ఆ రేడియో తెలిపింది.

సభ జరుగుతుండగానే ఆ కార్యక్రమాన్ని రేడియోలో ప్రసారం చేసారు.

"రక్తానికి రక్తమే సమాధాన"మని మావో వంధా నినుసరించే విప్లవవాదులూ, సైనికులూ అన్నట్టు పెకింగ్ రేడియో పేర్కొన్నది.

"సోవియట్ రివిజనిస్టులూ అమెరికా సామ్రాజ్యవాదులూ దాడిజరిపే సాహసానికి పూనుకుంటే చైనా ప్రజలువారిని పూర్తిగా తుడిచిపెడతారని విప్లవోద్యమ కార్యకర్తలు, సైనిక వర్గాలవారు అన్నట్టు ఆ రేడియో తెలిపింది.

చైనాలోని మావో వ్యతిరేకులనుండి అంతర్జాతీయ రంగంలో తమకు ప్రధాన శత్రువైన సోవియట్ రివిజనిస్ట్ నాయకత్వం పైకి విప్లవోద్యమ కార్యకర్తల దృష్టిని నేటి సభలో చౌఎన్‌లై మళ్ళించినట్టు టోక్యోనుండి పి. టి. ఐ. విలేకరి వ్రాస్తున్నారు.

సోవియట్ యూనియన్‌కు ప్రస్తుతం నాయకత్వం వహిస్తున్న వారు రష్యా ప్రజలకు ప్రాతినిధ్యం వహించడంలేదని లక్ష మంది హాజరైన ఆ సభలో ప్రసంగిస్తూ చౌఎన్‌లై అన్నారు.

ప్రపంచ విప్లవశక్తుల సహకారంతో సోవియట్ రివిజనిస్ట్ నాయకత్వాన్ని కూలద్రోయడమే అంతర్జాతీయ రంగంలో చైనీయులు నిర్వహించవలసిన కర్తవ్యమని కూడా ఆయన అన్నారు.

విసాల విషయంలో రష్యా తనకు తానే ఒప్పందాన్ని రద్దు చేసినదని చైనా ఆరోపించింది,

నగరంలో ధరల నిరోధానికి కమిటీ ఏర్పాటు

హైదరాబాద్, ఫిబ్రవరి 11

"జీవితావసర వస్తువులన్నిటి ధరలు నిష్కారణంగా, అపారంగా పెరిగినందుకు పోటీలో ధరలు హెచ్చినందుకు నిరసనగా ఆందోళనోద్యమాన్ని కొనసాగించడానికి నగరంలో ధరల పెరుగుదలను నిరోధించడానికి ఒక కమిటీ నెలకొల్పబడింది.

ఎన్. జి. వోలు. ఉపాధ్యాయులు ఎల్. ఐ. సి. సిబ్బంది. నిర్జీవితావసరాల ప్రతినిధులు ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారు.

ఇరవై రెండు సిబ్బంది సంస్థల. యూనియన్‌ల ప్రతినిధులతో, కమిటీ సమావేశకర్త శ్రీ పి సీతారామయ్య సమావేశం ఏర్పాటుచేశారు.

హిమాయత్‌నగర్‌లోని రాష్ట్ర ఉపాధ్యాయుల యూనియన్ కార్యాలయ ఆవరణలో 18వ తేదీన సోమవారం సాయంత్రం సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో కార్యాచరణ విధానాన్ని రూపొందిస్తారు.

మధ్యప్రదేశ్ సిబ్బంది సమ్మెసంకల్పం విరమణ

భోపాల్, ఫిబ్రవరి 11 (యు.ఎన్.ఐ)

కేంద్రప్రభుత్వోద్యోగులకు లభిస్తున్న మేర రాష్ట్రప్రభుత్వ సిబ్బందికి కూడా కరువుభత్యం మంజూరు చేయడానికి మధ్యప్రదేశ్ ప్రభుత్వంఅంగీకరించినందువల్ల ఎన్.జి.వోలు తమ సమ్మెసంకల్పం విరమించుకున్నారు.

వియత్నామ్‌లో పోరాట విరమణ పొడిగింపు

అధ్యక్షాచార్యులకుదోహదం

ఇండియా ప్రతిపాదనను బలపరుస్తూ సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ ప్రకటన

ఐక్యరాజ్యసమితి, ఫిబ్రవరి 11 (పి టి ఐ, రాయిటర్)

సంవత్సరాది సందర్భంగా వియత్నామ్‌లో పోరాట విరమణను బేషరతుగాను, నిరవధికంగాను పొడిగించాలని భారత విదేశాంగ మంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా చేసిన సూచనను ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ బలపరచారు.

పోరాట విరమణ పొడిగింపువల్ల, ఈ సమస్య చర్చల మట్టానికి కొనిపోవడానికి దోహదం చేసినట్టు కాగలదని ఉథాంట్ తన ప్రతినిధి ద్వారా నిన్న జారీ చేసిన ప్రకటనలో చెప్పారు.

కొద్ది రోజుల క్రితం ఢిల్లీలో శ్రీ చాగ్లా చేసిన ప్రకటనను ఉథాంట్ తమ ప్రకటనలో ప్రత్యేకంగా ప్రస్తావించకపోయినప్పటికీ, భారతదేశం ప్రతిపాదనను బలపరచడానికిచేసిన యత్నమేనని స్పష్టమౌతున్నది.

ప్రధాన కార్యదర్శి ప్రకటన వెలువడడానికిముందు, సమితిలో భారత ప్రతినిధివర్గంవారు శ్రీ చాగ్లా ప్రకటన పూర్తి పాఠంతోకూడిన పత్రికా ప్రకటనను జారీచేశారు.

వియత్నామ్‌లో పోరాట విరమణకు లోగడ తాను చేసిన త్రిమాత్ర శాంతి ప్రతిపాదనను ఉథాంట్ ఇప్పుడు తన ప్రకటనలో పునరుద్ఘాటించారు.

ఉత్తర వియత్నామ్‌పై బాంబు దాడులను బేషరతుగా విరమించాలన్న ప్రతిపాదనను తోసిపుచ్చుతూ, అమెరికా విదేశాంగ మంత్రి డీన్ రస్క్ గురువారం నాడు టెలివిజన్ గోష్ఠిలోచేసిన ప్రకటనకు ఉథాంట్ ప్రకటనఒకవిధంగా సమాధానమే కాగలదని ఇక్కడ దౌత్య వర్గాలవారు భావిస్తున్నారు.

రహస్యంగా జరిగే అమెరికా పార్లమెంట్ ఉపసంఘ సమావేశాలలోను, అమెరికన్ విలేకరులు మాత్రమే హాజరైన పత్రికా ప్రతినిధుల సమావేశాలలోను డీన్ రస్క్ పాల్గొన్న సందర్భాలలో, ఉథాంట్ ను గురించి "అమెరికా వ్యతిరేక," "ఉత్తర వియత్నామ్ అనుకూలుడు" అనే విశ్యాదులు చేస్తుంటారని తెలుస్తున్నది.

జాన్సన్‌కు ఆహ్వానంపై హానోయ్ ధ్రువీకరణ

హాంకాంగ్, ఫిబ్రవరి 11 (రాయిటర్)

హానోయ్‌లో తనను కలసుకోవలసినదిగా కోరుతూ ప్రెసిడెంట్ హోచిమిన్ ఇటీవల ప్రెసిడెంట్ జాన్సన్‌ను ఆహ్వానించినట్టు ఉత్తర వియత్నామ్ వార్తాసంస్థ గతరాత్రి ధ్రువపరచినది.

పశ్చిమ దేశాల మహాధికారులు హానోయ్‌లో తనను కలసుకొన్నప్పుడు హోచిమిన్ వారిద్వారా నోటిమాటగా ఆహ్వానం అందచేశారు. ఆ మహాధికారులలో ఒకరైన రెవరెండ్ ఎ. జె. ముస్టే జనవరి 24న పారిస్‌లో ఆ ఆహ్వానాన్ని వెల్లడించడం జరిగింది.

ఆహ్వానం మాట వాస్తవమేనా ధ్రువపరచాలని కోరుతూ ఇద్దరు అమెరికన్ విలేకరులు హోచిమిన్‌కు కేబుళ్ళు పంపారని వార్తాసంస్థ పేర్కొనింది.

ప్రెసిడెంట్ జాన్సన్‌కు ఆహ్వానం విషయమై "మహాధికారి. పారిస్‌లో చేసిన ప్రకటన ప్రెసిడెంట్ హోచిమిన్ అభిమతాన్ని స్థూలంగా ప్రతిబింబింపచేస్తున్నదని" ధ్రువపరచగలమని ప్రెసిడెంట్ హోచిమిన్ కార్యాలయం నుండి జవాబు వచ్చింది.

ప్రధానికి మరొక రోజు విశ్రాంతి అవసరమని డాక్టర్ల సలహా

న్యూఢిల్లీ. ఫిబ్రవరి 11 [పి టి ఐ]

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ వెల్లింగ్టన్ ఆసుపత్రినుండి రేపు వెళ్ళిపోతారు.

నేటి ఉదయం డాక్టర్లు జారీచేసిన ప్రకటనలో ఆమె ఈ సాయంకాలమే వెళ్ళిపోతారని పేర్కొన్నారు.

శ్రీమతి ఇందిర రేపటి వరకు ఆసుపత్రిలో ఉండాలని డాక్టర్లు చెప్పడం అవారోగ్య కారణాలవల్ల కాదని ఒక అధికార ప్రతినిధి వివరించారు.

ఆమెను చూడడానికై ఆతురత చూపుతున్న వారివల్ల ఆమెకు ఇబ్బంది కలుగకుండా ఆమె పూర్తిగా విశ్రాంతి తీసుకొనడానికి వీలుకల్పించడమే దీనికి కారణమని ఆయన చెప్పారు.

శ్రీమతి ఇందిర బాగా కోలుకొంటున్నారని ఆయన చెప్పారు.

ఆమె నిన్నరాత్రి బాగానే నిద్రించారు. నేడంతావిశ్రాంతితీసుకొన్నారు.

నిన్న శాస్త్రచికిత్స చేయడానికి ముందు ఆమెకు ఇచ్చిన మత్తుమందు ప్రభావంనుండి ఏ ఇబ్బంది లేకుండానే ఆమె కోలుకొన్నారు.

కామరాజ్‌కు స్వల్ప శస్త్ర చికిత్స

మద్రాసు ఫిబ్రవరి 11 (పి.టి.ఐ)

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ జనరల్ ఆసుపత్రినుండి నేటి రాత్రి ఇంటికి వచ్చారు. ఆయన కుడి మోకాలుకు తగిలిన గాయంవద్ద రక్తం గడ్డకట్టింది. దానిని తొలగించి వేయడానికి నేటి మధ్యాహ్నం ఆయనకు స్వల్పంగా శస్త్రచికిత్స చేశారు.

తాను కేరళసాగా నే ఉన్నానని. రేపు ఉత్తర, దక్షిణ మద్రాసులలో జరిగే రెండు సభలలో తాను ప్రసంగించడానికి డాక్టర్లు అనుమతిస్తారని ఆశిస్తున్నానని ఆయన పి. టి. ఐ. కి చెప్పారు.

ప్రధానమంత్రి
కరువు సహాయక నిధికి
విరాళ మివ్వండి
తపాలా, రైల్వే, విమానరవాణా
శుల్కాలు చెల్లించనక్కరలేదు
ఆదాయపన్ను తగ్గింపు
రియాయతీలు వుంటాయి

ముషీరాబాద్‌లో కాంగ్రెస్ కమ్యూనిస్టుల మధ్య తీవ్ర పోటీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్. ఫిబ్రవరి 11

గత మూడు జనరల్ ఎన్నికలలోను కాంగ్రెసు అవలీలగా గెలుచుకొన్న ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గములో. రాబోయే ఎన్నికలలో తన స్థానాన్ని కాపాడు కోవడానికి కాంగ్రెసు తీవ్ర ప్రతిఘటనను యెదుర్కొనవలసిన పరిస్థితులు ఏర్పడినాయి.

"మా ప్రత్యర్థులతో మాత్రమేగాక కాంగ్రెసుతోనేపోరాడుతున్నామని" ఈ నియోజకవర్గంలో పోటీచేస్తున్న ఒక కాంగ్రెసువాది అభివర్ణించారు. కాంగ్రెసు తిరుగుబాటు వర్గం మద్దతుగలదని చెప్పబడే మాజీకాంగ్రెసు మేయరు శ్రీరామమూర్తి నాయుడు ఈనియోజకవర్గంనుండి ఇండిపెండెంటు అభ్యర్థిగా పోటీచేస్తున్నారు.

1962వ సంవత్సరం ఎన్నికలలో 8,761 వోట్లు మాత్రమే గెలుచుకొనిన కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ ఎన్. సత్యనారాయణరెడ్డి తనపూర్వ ప్రత్యర్థియైన కాంగ్రెసు అభ్యర్థి శ్రీ టి. అంజయ్యతో ద్విగుణీకృతమైన పట్టుదలతో తిరిగి పోటీచేస్తున్నారు. గతఎన్నికలలో శ్రీ టి. అంజయ్యకు 16,844 వోట్లు లభించినాయి.

నగరంలో. ఒక్క ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి మాత్రమే కమ్యూనిస్టులు తమ అభ్యర్థిని నియమించారు. కాబట్టి జండనగరాలలోని కమ్యూనిస్టు వర్గాలన్నీ, తమ సర్వశక్తులను ఈ నియోజకవర్గంపట్లనే కేంద్రీకరించినాయి. కాంగ్రెసు స్థానాన్ని సంపాదించుకోవడానికి ద్విగుణీకృతమైన ఉత్సాహంతో కృషి చేస్తున్నాయి. కమ్యూనిస్టు అగ్రనాయకులు ఇదివర కేపార్టీ బహిరంగసభలలో ఉపన్యసించి. కాంగ్రెసును వోడించాలని ఉద్బోధించారు. ఈఉద్బోధనలు కమ్యూనిస్టుల వోట్లను సుసంఘటిత పరచడానికి మాత్రమేగాక, ఇతరుల సానుభూతిని పొందడానికికూడా లెస్సగా ఉపకరించినాయి.

కాంగ్రెసు, కమ్యూనిస్టు అభ్యర్థులిద్దరు సుదీర్ఘానుభవంగల ట్రేడు యూనియన్ నాయకులు. పారిశ్రామిక ప్రాంతమైన ముషీరాబాదు నియోజకవర్గంలోని వోటర్లలో అధిక సంఖ్యాకులైన 75 శాతమంది ఫ్యాక్టరీ కార్మికులపై ఉభయులకు సమానమైన పట్టుకుబడి వుంది.

శ్రీ ఎన్. టి. కృష్ణనాయుడు, ఇదివరకే పోటీనుండి విరమించుకొని. కాంగ్రెసు అభ్యర్థి అయిన శ్రీ టి. అంజయ్యకు అనుకూలంగా ప్రచారం చేస్తున్నారు. 1962వ సంవత్సరం ఎన్నికలలో 1,206 వోట్లను మాత్రమే గెలుచుకోగలిగిన జనసంఘం పార్టి. ఈ పర్యాయం తిరిగి ఎన్నికల రంగంలో ప్రవేశించి శ్రీ టి. ఎస్. రామారావును పార్టి అభ్యర్థిగానియమించింది వోటర్ల సహకారం పొందే కృషిలో శ్రీ రామారావు కొంతవరకు సఫలమైనట్టు తెలుస్తుంది. శ్రీ పి.ఎ. ఆడమ్స్ కూడా ఇండిపెండెంటు అభ్యర్థిగా ఎన్నికలలో పోటీ చేస్తున్నారు.

కార్మిక నియోజకవర్గంలో కీలక పోరాటం

వోటర్లను తమ కనుకూలంగాత్రిప్పుకోవడానికి భగీరథ ప్రయత్నాలు చేస్తున్నట్టి కార్మిక నియోజక వర్గంలో కాంగ్రెసు కమ్యూనిస్టు అభ్యర్థులమధ్య వాస్తవానికి తీవ్రమైన పోటీ తప్పదు. సైద్ధాంతిక సమస్యలపై ఎన్నికల పోటీ జరుగుతుందని పోటీ చేస్తున్న అభ్యర్థులు. వారి తరపున ప్రచారం కొనసాగిస్తున్న ఏజంట్లు చెపుతున్నప్పటికీ, స్థానికప్రజలైన వోటర్ల దృష్టిమాత్రం వారి కనీసావసరాలైన నీటి సరఫరా, డ్రెయినేజి, విద్యుచ్ఛక్తి సౌకర్యాలను సమకూర్చుకోవడం పట్ల అన్నమై ఉన్నది

ఈ సందర్భంలో మాత్రం కాంగ్రెసు ఇరకాటపు పరిస్థితిలోపడింది ఈ నియోజకవర్గానికి చెందిన ఎనిమిదిమంది కార్పొరేషన్ సభ్యులు కాంగ్రెసువారులే కాని ఎన్నికల ప్రచారానికి. వోటర్ల సహకలుసుకోవడానికి వారందరు కాంగ్రెసువాదులు కావడం వల్ల కాంగ్రెసుకు బలీయమైన ప్రాతిపదిక ఏర్పడింది. మండలకాంగ్రెసు కమిటీలుకూడా అధికార కాంగ్రెసు అభ్యర్థిని బలపరచడానికి సమన్వయంగాకృషి చేస్తున్నాయి.

అందరు అభ్యర్థుల ఎన్నికల ఎత్తుగడ తదితర ప్రాంతాలలోవలెనే. ఇక్కడ కూడా ఒకే మోస్తరుగా వుంది. ఇంటింటికి వెళ్ళి వోటర్లను కలుసుకోవడం బహిరంగసభలు, చిన్న ముఠా సమావేశాలు ఏర్పాటు చేయడం. ఊరేగింపులు జరపడం, తమ అభ్యర్థికే వోటు వేయాలని వీధి గోడలపై రంగురంగుల అక్షరాలతో వ్రాయడం ఈ నియోజకవర్గంలో కూడా జరుగుతున్నాయి.

ఉస్మానియా విశ్వవిద్యాలయ

(మిగతా 7వ పేజీలో)

రాష్ట్రంలో వివిధ పార్టీల బలాబలాల పరిశీలన-5

అంతర్విభేదాల వల్ల వరంగల్ జిల్లాలోకాంగ్రెసుదౌర్బల్యతనేసూచన

[ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి]
వరంగల్:

పదోజనులందరికీ వోటు హక్కు లభించి 17సంవత్సరాలు నిండాయి. మూడుసార్లు జనరల్ ఎన్నికలు జరిగాయి. అయినా జనసామాన్యంలో ఇప్పటికీ రాజకీయచైతన్యం కలుగలేదు

తెలంగాణా పల్లెప్రాంతాలలో ఎక్కడికి వెళ్ళినా ఈ అభిప్రాయమే కలుగుతుంది. ఎన్నికల రంగంలో దిగిన వివిధ రాజకీయపార్టీల ఆశయాలు. కార్యక్రమాలు సామాన్యమానవునికి అర్థకావు.

వోటర్లను కలవరపెడుతున్న సమస్యలు రాజకీయమైనవికావు. పార్టీ ఏదైనా వారికి పట్టింపులులేవు. వాళ్ళనాయకుడు. గ్రామాధికారి. కులపెద్ద, పంచాయతి సర్పంచ్ సూచించిన అభ్యర్థికి వారు వోటు చేసి వస్తారు. సామాన్య వోటరు మందలో గొర్రెవంటివాడే.

ఈ పరిస్థితిని అభ్యర్థులు బాగా ఆకళింపు చేసుకొన్నారు. పల్లెగ్రామంలో నైనా ఈ కీలకవ్యక్తుల దర్శనం చేసుకోందే ఏ అభ్యర్థి తన వోట్ల వేటను ప్రారంభించడు. ఈ పెద్దలు. ఫలితాలను ఎటైనా మార్చగల సమర్థులు.

వోట్ల సంపాదనే ఏకైక లక్ష్యం

సాధ్యమైనన్ని వోట్లను సంపాదించుకోవడమే అభ్యర్థుల ఏకైక లక్ష్యం. దేశాన్ని అల్లకల్లోలం చేస్తున్న ఆర్థిక పరిస్థితులు, ప్రణాళికలు. ఆహారకొరత తదితర దైనందిన సమస్యలు అభ్యర్థులకే తెలియవు.

పిల్లలద్వారాతల్లుల ఓట్లు

పల్లెటూళ్ళలో అతిస్వల్పమైన విషయాలు కూడా వోటర్ల ఆలోచనా ధోరణిని ప్రభావితం చేస్తాయి. ఒకాయన అసెంబ్లీకి పోటీచేస్తున్నాడు. ఆయన ఎప్పుడూ బిస్కట్లూ విప్పర మెట్లూ పట్టుకొని తిరుగుతారు. ఎక్కడ పిల్లలు కనిపించినా వారికి అవి పంచిపెడతాడు. వెంటనే గుర్తుపట్టడానికి వీలుగా తన జీపునకు తెల్లని రంగు వేయించుకొన్నాడు. ఆ కారు వచ్చి ఆగడంతో నేలబాలికలుఉత్సాహంగా వరుగెత్తుకొనివచ్చి గుమిగూడుతారు. "ఈ పిల్లలద్వారా నాకు వారి తల్లుల సానుభూతి లభిస్తుంది. ఆ వోట్లు నాకే పడతాయి." అని ఆయన నాకు చెప్పారు.

ఎన్నికలంటేనే పవగింపు

ఎన్నికలంటేనే చాలా మందికి పవగింపు. ఈ తతంగంలో పాల్గొనడానికి వారికిపనేమీలా ఇష్టంలేదు. తమ సమస్యలను పరిష్కరించడానికి ఏ రాజకీయ పార్టీకైనా మంత్రదండాలైతే లేవుగదా అని వారి నమ్మకం. నరవపేటలో ఈ నమ్మకం మరీగట్టిగా ఉంది. ఈ తాలూకా ఒకప్పుడుకమ్యూనిస్టుల కంచుకోట. మొదటి ఎన్నికలలో వారు కమ్యూనిస్టులను గెలిపించారు. రెండవసారి కాంగ్రెసే మంచిదనుకొన్నారు. 7వ ఎన్నికలలో వారు కాంగ్రెసునో కమ్యూనిస్టునో ఎన్నుకోవాల్సి వచ్చింది. మార్పు కావాలనుకున్నారేమో కమ్యూనిస్టునే గెలిపించారు. ఇప్పుడు కొత్తగా స్వతంత్ర పార్టీ అభ్యర్థి లభించాడు. వోటర్లు ఆయనవైపే మొగ్గుచూపుతున్నట్లు కనిపిస్తుంది.

అభ్యర్థి మారితే అదృష్టం మారవచ్చు

"మాకు శాసనసభ ఎరుపులిచ్చేవాడే దిక్కు లేదు. ఈసారి మార్చిచూద్దాం దాని ఫలితమేలా ఉంటుందో" అన్నాడొక గ్రామీణుడు. పాకాల చెరువుకు మైలుదూరంలోనే ఉన్న ఆళోకనగర్ కు ఎరువులు బాగా కావాలి. ఇక్కడ మాగాణిసేద్యం ఎక్కువ.

"మీ సమితి సహాయం చేయడం లేదా?" అనిప్రశ్నించాను. వెంటనే జవాబువచ్చింది: వాళ్ళ చుట్టపక్కాలకే వాళ్ళు ఇమ్మనుకొంటారు. ఇక్కడజరుగుతున్న ముక్కోణపు పోటీలో సమితి అధ్యక్షుడు కూడా ఒక అభ్యర్థి. ఇంకొకాయన అతివాద కమ్యూనిస్టు. 1950 లో నేనొకసారి నరవపేట చూచాను. ఈఊరు ఈ నాటికీ ఆ నాటికీ నిద్రాణ దశలోనే వుంది. ఆనాడు అది కమ్యూనిస్టులకు పెట్టనికోట. ఇప్పుడక్కడ శాంతి నెలకొన్నది. ఆనాడున్న పోటీ ఈనాడు రోడ్లపై దుమ్ము రేగుతుంది. నీరు పుష్కలంగా లభించినా బీడుగా వదలేసినకూము తేకసుపిస్తాయి గత 17 సంవత్సరాలలోనూ ఈఊరిలో ఒకే ఒక మార్పు. ఇప్పుడు నిర్వుద్ధిపాలున్నాయి. ఇవి కూడా నిరుడెవచ్చాయి. ఈ ఊరును కావాలని నిలిపివేస్తున్నారని సమితిని పాంకాంగ్రెసే. అటు కమ్యూనిస్టుపార్టీ ముఠాతగాదాలతో కుస్తీలుపడుతున్నాయి. విద్యావంతులైన వరంగల్ పౌరులను ఇవి కలవరపెడుతున్నాయి. ఇండిపెండెంట్లు. శక్తిసామర్థ్యాలు. వీరి నిజాయితీగల అభ్యర్థులే వారికిఅభిమాన పాత్రులవుతున్నారు.

నేనొక టీచర్‌తో మాట్లాడాను. వరంగల్‌లో పోటీచేస్తున్న అభ్యర్థుల పేర్లుకూడా ఆయనకు తెలియవు తాను వోటరో, కాదోకూడా తెలియదు. ఆయనకొన్ని సంవత్సరాలుగా వరంగల్ లోనే ఉంటున్నారు మరి!

ఆవేశపరులకూ అనక్తిలేదు

వరంగల్ విద్యార్థులు చాలా ఆవేశపరులు ఈ సారి వాళ్ళుకూడా ఎన్నికలంటే నిరుత్సాహంగానే ఉన్నారు. "పార్టీ వాడైతే ఏమి. మంచి వాడైతే

(మిగతా 7వ పేజీలో)

వరంగల్ జిల్లాలో ఎన్నికల పోటీల సంగ్రహ స్వరూపం

జనాభా : 15,45,435

	1962	1967
మొత్తం వోటర్లు:	7,62,182	8,63,252
స్థానాల సంఖ్య:	18	12
అభ్యర్థుల సంఖ్య:	40	51

పార్టీలు	పోటీ చేసిన స్థానాలు	గెలిచిన స్థానాలు	లభించిన వోట్లసంఖ్య	లభించిన వోట్ల శాతం	1967లో అభ్యర్థులసంఖ్య
కాంగ్రెసు	18	7	220478	45.75	12
కమ్యూనిస్టు	9	2	130888	27.18	[illegible]
మితవాదులు	–	–	–	–	5
మార్క్సిస్ట్	–	–	–	–	5
స్వతంత్ర	4	1	21818	4.52	9
జనసంఘం	8		12678	2.62	8
సోషలిస్టులు	1	1	28860	5.98	-
ఇండిపెండెంటు	7	2	67201	13.94	14
మొత్తం	40	18	481858	100.00	51

[1962 అనంతరం కమ్యూనిస్టుపార్టీ రెండుగా (మితవాద, మార్క్సిస్ట్ పార్టీలుగా) చీలిపోయిన విషయం పాఠకులకు విదితమే.]

స్తున్న కాంగ్రెసే పై ప్రజలు మండిపడుతున్నారు.

పార్టీలకంటే ఇండిపెండెంట్లే నయం

వరంగల్ జిల్లాలో పట్టణ ప్రాంతాల రూపురేఖలు మాత్రం వేరు. ఇటు

పునర్వ్యవస్థీకరణ యోచనపట్ల అస్సాంలో తీవ్ర వ్యతిరేకత

ఆరు జిల్లాలలో హర్తాళ్‌వల్ల పౌరజీవనం స్తంభన

గౌహతి, ఫిబ్రవరి 11 [యు.ఎన్.ఐ]

అస్సాంరాష్ట్రాన్ని, ఫెడరల్ పరిపాలనా వ్యవస్థనమూనాలో పునర్వ్యవస్థీకరించాలనే సంకల్పాన్ని నిరసిస్తూ, అస్సాంరాష్ట్రానికి చెందిన బ్రహ్మపుత్ర లోయ ప్రజలు ఇవ్వాళ 12 గంటలసేపు ప్రశాంతంగా హర్తాళ్ జరిపారు.

అఖిల అస్సాం విద్యార్థుల యూనియన్ ఈ సమ్మెను జరపాలని ఆదేశించింది. రోడ్డు, రైలురవాణాలుస్తంభించినాయి. తంతి, తపాలా సర్వీసులకు అంతరాయం కలిగింది. బ్రహ్మపుత్రలోయకు చెందిన ఆరు జిల్లాలలోను అన్ని వాణిజ్య పారిశ్రామిక సంస్థలలోను ప్రతిష్టంభన జరిగింది. ఐతే రాష్ట్ర రాజధానియైన షిల్లాంగుతోసహా అన్నిపర్వతప్రాంతాలలోను సమ్మెనుపాటించినట్టు కనవడదు. కచార్ జిల్లాలోకూడా వ్యాపించలేదు.

ఆరు జిల్లాలలోని తంతితపాలా కార్యాలయాలతోసహా అన్ని ప్రభుత్వ కార్యాలయాలవద్ద విద్యార్థులు పికెటింగు జరిపారని పోలీసు అధికారులు చెప్పారు. ఒక ప్యాసింజరు ట్రయిన్‌ను వారు ఆటకాయించారు.

హర్తాళ్ గడువు పూర్తియైన తరువాత రైళ్లు ప్రయాణం కొనసాగించాలని విద్యార్థులు స్పష్టీకరించారు.

వైమానిక సర్వీసులకు ఎలాంటి అంతరాయంకలగలేదు. ప్రయాణీకులువిమానాశ్రయాల వద్దనే ఆగిపోవలసివచ్చింది.

సమ్మె కారణంగా దాదాపు ఏవేల మోటారుకార్లు ఎక్కడికక్కడ నిలిచిపోయినాయి.

బస్సు సర్వీసులుకూడా ఆగిపోయినాయి.

గౌహతిలో ప్రైవేటుకార్లు కేటి ఉదయం రోడ్లపై తిరిగినాయి. కాని విధులలో విద్యార్థులు గుంపులుగాచేరి కార్లను వెనుకకు త్రిప్పివేసారు.

సాయంత్రం వేళకు హర్తాళ్, పికెటింగులతోసహా అన్నిజిల్లాలలోను ప్రశాంతంగాను, ఎట్టి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముగిసినట్టు వివిధ ప్రాంతాలనుండి చేరిన వైర్‌లెస్ వార్తమానాలవల్ల తెలుస్తూంది.

రాష్ట్రపునర్వ్యవస్థీకరణ సంకల్పాన్ని పురస్కరించుకొని ప్రధాని పంపిన సందేశంవల్ల, నిరసన కార్యక్రమాల భవిష్యత్తులో ఏలాంటిమార్పు వుండదని నేటి సాయంత్రం విద్యార్థి యూనియన్ ప్రతినిధి ఒకరు చెప్పారు.

పంచాంగం

ఆదివారం, ఫిబ్రవరి 12

శ్రీ శ్రీ చాంద్రమాన పరాభవనామ సంవత్సర మాఘ శుక్ల తదియ రాత్రి గం. 10–20 నిల వరకు. తదుపరి చవితి పూర్వాభాద్ర సాయంత్రం గం. 5–10 నిల వరకు. తర్వాత ఉత్తరాభాద్ర. వర్జ్యం రాత్రి (తెల్లవారు జామున) గం. 8–59 నిల నుండి గం. 5–47 నిల వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా శుభము. ఉదయం క్రీడారంగ సంబంధ విషయములకూ. గృహనిర్మాణమందు మార్పులకూ, వ్యాపార సంబంధ విషయములకూ. సంగీత, నాటక, చలనచిత్ర రంగ సంబంధ విషయములకూ ప్రయాణములకూ. ఉద్యోగ ప్రయత్నములకూ శుభము.

మధ్యాహ్న సాయం సమయములు బహిరంగసభలకూ. స్పెక్యులేషన్‌కూ. వ్యాపారపు ఒప్పందములకూ. గృహములు. భూములు కొనుగోలు చేయుటకూ. ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, బంధుమిత్రుల నుండి సహాయం పేక్షకూ శుభము.

వ్యాపారరంగం:– వెండి బంగారములు. ప్రతి. జనపనార స్టాకులు పేర్లు ధర హెచ్చును. నూనెలు, నూనెగింజలు యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

ఆదివారం, 12 ఫిబ్రవరి, 67

"...చారుకీర్తికి నెలవైన పౌరుషమ్ము
పౌరుషంబున వర్తించు భాగ్యభూమి
భూమి పాలించు నృపతికి భూషణములు..."

—చాటువు

యోగ్యతాపత్రాల పట్ల వ్యామోహం

నాలుగు దశాబ్దాలక్రితం బహుశా అంతకన్నా పుంజీడు సంవత్సరాల వెనుక మిస్ కాథరీన్ మేయో అనే అమెరికన్ మహిళ (మన కొత్తపద్ధతి పరిభాషలో అందామా?) మన అనుంగు భారతదేశంపైన ఒక రసవత్తర గ్రంథం వ్రాసింది. ఇక్కడి జీవనవిధానాలన్నింటిపైనా దుమ్మెత్తిపోస్తూ, మన జాతి యింకా (ఆనాటికి) ఆటవిక యుగంలోనే జీవిస్తున్నట్లు చిత్రించింది. ఇక్కడి ఏ ఒక్క విషయమూ ఆమెకు నచ్చలేదు. అంతటితో మన జాతీయ నాయకులందరికీ చెప్పలేనంత ఆగ్రహం కలిగింది.

గాంధీజీ అంతటి సహనశీలికి సైతం మేయోగ్రంథం జుగుప్స కలిగించింది.—"మురికికాలువల ఇన్‌స్పెక్టరు రిపోర్టు లాంటి గ్రంథమది" అంటూ గాంధీజీ కొట్టిపారేశారు. ఆనాటి వీరజాతీయవాది, కన్యాలాల్ గౌబా అనే నాయకుడు —అమెరికాలోని జీవితాన్ని అంతకన్న నికృష్టంగా చిత్రిస్తూ —"అంకుల్ షామ్" అనేపేరిట సమాధాన గ్రంథాన్ని వ్రాశారు. ఆమేరకు బాకీ తీరింది.

ఆ తరవాత పాశ్చాత్యులు మనదేశం గురించి వ్రాసిన గ్రంథాలు పరశ్శతంగా వచ్చాయి; యింకా వస్తున్నాయి. కొద్దిమంది రచయితలు మన సంస్కృతిని తప్పుడుకారణాలవల్ల బ్రహ్మాండంగా మెచ్చుకుంటారు. నిఖిల ప్రపంచానికీ ఇండియా దీపస్తంభం వంటిదంటారు. ఎక్కువసంఖ్య రచయితలు తప్పుడు కారణాలవల్ల ఇక్కడి జీవనవిధానాన్ని హేయంగా చిత్రిస్తారు.

మనది అతి కోమలమైన మనస్సు; కొద్దిపాటి విమర్శను సైతం భరించలేము. విరహార్తిలో ఉన్న పరిబంధకన్యవలె తల్లడిల్లిపోతాము. పాశ్చాత్యుల యోగ్యతాపత్రాలు మాత్రం కావాలి. వాళ్లు మెచ్చుకుంటే ఉప్పొంగిపోతాము. వాటిని పటం కట్టించి అందరికీ ఘనంగా చూపిస్తూంటాము. మనం పురోగమిస్తున్నామో లేదో మనకు సరిగ్గా తెలియదు. ఇంగ్లండు —అమెరికా దేశాలనుండి ఏ తుక్కురకం పత్రికా ప్రతినిధి అయినాసరే వచ్చి. ఖేచరీమార్గంలో మొత్తం దేశాన్ని మూడు రోజులలోచూసేసి, ఆ తరవాత ఢిల్లీలో పాలకవర్గం బుజంతట్టి, —"పరవాలేదు. మీరు అభివృద్ధి చెందుతున్నారు!" అంటే చాలు, మన నేతలు బ్రహ్మానందభరితులై ఆ సంగతి మొత్తం దేశప్రజలకు ఘనంగా చెపుతారు!

ఎవడో పత్రికారచయిత, లేదా పుస్తకరచయిత, మన దేశాన్ని హడావిడిగా "అందందు పరికించి",—లాభంలేదు; భారతీయులకు యింకా జ్ఞానం రాలేదు"—అంటూ ఒక పుస్తకాన్ని గీకిపారేస్తే మనకు ఆగ్రహమిశ్రితమైన నిరాశ వచ్చేస్తుంది.

పండిత నెహ్రూలో సైతం యీ దౌర్బల్యం ఉండేది. పాశ్చాత్య పత్రికా విలేఖరి అయితేచాలు సర్వసత్కారాలూ చేసి, సర్వవిషయాలూ చర్చించి సాగనంపేవారు. దేశవాళీ విలేఖరులను—ఎంత ప్రతిభావంతులైనా సరే— నిర్లక్ష్యంగా చూసేవారు.

పాశ్చాత్యులు యోగ్యతాపత్రాలిస్తేగాని మనకు తృప్తి లేదు. అంతేగాదు, ప్రతిచిన్న విషయంలోనూ వాళ్లు గొప్ప నిపుణులని మనకొక అభిప్రాయం. ఆఖరికి పొలం దున్నడం ఎలాగో వాళ్లు వచ్చి నేర్పాలి. చైనా పద్ధతి, జపాన్ పద్ధతి, ప్రస్తుతం ఫార్మోజా పద్ధతి—అవన్నీ ప్రశస్తమైనవనీ మనల్ని ఉద్ధరిస్తాయనీ, గట్టి నమ్మకం; ఫార్మోజానుండి "తైచుంగ్ నేటివ్" అనే వరివిత్తనం చాలా గొప్పదని ప్రస్తుతం మనమైన ప్రచారాన్ని ప్రభుత్వం చేస్తున్నది. మన రైతులకు వ్యవసాయం గురించి ఏమీ తెలియదా? వేలాది సంవత్సరాల నుండి అజ్ఞానంలో ఉన్నామా? అన్ని పద్ధతులనూ ఆరాధించి గడియ కొక ప్రయోగం చేయకపోతే, "భారతీయ పద్ధతి" ఉన్న దేమోనని ఆలోచించి, కాస్త అవకాశం యివ్వకూడదా?

స్వయం వ్యక్తిత్వం,ఆత్మవిశ్వాసం—రెండింటినీ కోల్పోయి భావదాస్యానికి లొంగిపోయాక, విదేశీయులు మనగురించి రకరకాల అభిప్రాయాలను వ్యక్తీకరిస్తే ఆశ్చర్యమేముంది? విశాలమైన దేశం గనుక రకరకాల జీవనవిధానాలుంటాయి పాశ్చాత్యులకు అంత త్వరగా అర్థంకావు. వాళ్ల యోగ్యతాపత్రాలకోసం తాపత్రయం దేనికి? జాత్యహంకారాన్ని ఖండిస్తూంటాము గాని మళ్లీ శ్వేతజాతీయుడంటే లోలోపల ఏదో భయం; లేదా ఆరాధన. మనకంటె అధికుడనే భావం. మనమే అలా వ్యవహరిస్తూంటే వాళ్లపై ఆగ్రహించి [illegible]

సైన్యాలనునమ్మలేక రాజకీయాలనుండి ఉపసంహరిస్తూ లిన్ పియావో ఉత్తర్వు

టోక్యో, ఫిబ్రవరి 11 (పిటిఐ)

చైనా ఎర్రసైన్యాన్ని పూర్తిగా తనవైపు త్రిప్పుకునే ప్రయత్నంలో మావో విఫలుడైనారు. ఈ సైన్యాన్ని రాజకీయాలకు దూరంగా ఉంచడానికై అన్ని రాజకీయ కార్యకలాపాలకు స్వస్తి చెప్పాలని రక్షణ శాఖ మంత్రి లిన్ పియావో ఉత్తర్వు చేశారు అని ఒక జపాన్ పత్రిక నేడు ప్రకటించింది.

ఈ ఉత్తర్వును ఫిబ్రవరి 8వ తేదీన జారీచేశారు.

సాంస్కృతిక విప్లవానికి అనుకూలంగానీ వ్యతిరేకంగానీ పోరాడుతున్న సైనికులందరూ ఫిబ్రవరి 20వ తేదీలోగా తమతమ కేంద్రకార్యాలయాలకు తిరిగిరావాలని చైనా అధికార పీఠంలో మావోతరువాత రెండవ స్థానాన్ని ఆక్రమిస్తున్న లిన్ పియావో ఆదేశించినట్టు పెకింగ్ గోడ పత్రికలు ప్రకటించాయని ఈపత్రిక పేర్కొన్నది.

మావో బెదురు

మంగోలియా పల్లెప్రాంతాలలో ఈ సైనికులు మావో అనుకూలురని కోరుతూ "తీవ్ర భయోత్పాతాన్ని" కల్పిస్తున్నారని అంతకుముందు పెకింగ్ గోడపత్రికలు ప్రకటించాయి.

ఈ సైనికులు చివరికి తనశక్తివైన లీపావ్‌చీ పథానికే పూర్తిగా తిరిగిపోతారేమోనని మావో భయపడుతున్నారు.

మావో నుకూలురకు దినదిన గండం

ఈ ప్రాంతంలో నిరాహార దీక్షలు జరుపుతున్న సుమారు 200నుండిమావో అనుకూల ఉపాధ్యాయులు, విద్యార్థులను ఇతరఅనేకులను స్పృహతప్పేయేవరకు సైనికులు కూరాతిక్రూరంగా కొట్టారని పెనింగ్‌లో కరపత్రాలు పంచిపెట్టారు. వారిలో చాలామందిని అరెస్టు చేస్తున్నారనీ, వారిబతుకు దుర్భరంగా ఉందనీ ఈ కరపత్రాలు పేర్కొన్నాయి.

విమానయాన వ్యవస్థలు సాయుధబలాలస్వాధీనం

యుద్ధం సంభవించే పక్షంలో విమానాల రాకపోకలను మామూలుగానే జరపడానికి వీలుగాచైనాజాతీయ, అంతర్జాతీయ విమానయాన వ్యవస్థలన్నిటినీ సాయుధబలాలు స్వాధీనం చేసుకొన్నాయి

స్థానిక నాయకత్వంలో అనేక మార్పులు

స్థానిక కమ్యూనిస్టుపార్టీల స్థానాన్ని ఒక నూతన "నాయకత్రయం" ఆక్రమి చనున్నదని "పెకింగ్ రీవ్యూ డెయిలీ" సంపాదకీయంలో తెలియజేసింది.

ఈ నూతన వ్యవస్థీకరణ ద్వారా పలువురు ముఖ్యులు పదవులను కోల్పోవడం, వారి స్థానాలలో క్రొత్తవారి నియామకం జరుగుతుంది.

పదవులను కోల్పోయేవారు,కొత్తగా అధికారంలోనికి వచ్చేవారి వివరాలను కూడా ఈ పత్రిక ప్రకటించింది.

ముస్లింలపై రెడ్‌గార్డుల అత్యాచారాలు

సింకియాంగ్‌లోని ముస్లింలపైదాడులను మావో అనుయాయులు ఉధృతం చేశారు. సింకియాంగ్ "అల్ప సంఖ్యాక వర్గాల జైలు" అని వారు అభివర్ణిస్తున్నారు.

సింకియాంగ్ నుండి తప్పించుకొని ఆశ్రయం వెతుక్కుంటూ పారుగు నే ఉన్న సోవియెట్ మధ్యాసియా రిపబ్లిక్కులకు చేరుకొన్న ఉయిఘుర్‌ల గాథలు హృదయవిదారకంగా ఉన్నాయి.

కాముజమ్మా నమాజ్ (శుక్రవారం ప్రార్థనలు) చేసుకొంటుండగా తమపై రెడ్‌గార్డులు దాడి చేశారని, ఇది తమకు రెడ్‌గార్డులకూ మధ్య సంఘర్షణగామారి రక్షణానికి దారితీశారనీ వారు చెప్పారు.

మసీదుల మూసివేత

150 మసీదులలో మూడు తప్ప మిగతా అన్నింటినీ మూసివేసి, వాటి ఆస్తులను రెడ్‌గార్డులు స్వాధీనం చేయకొన్నారని వారు చెప్పారు.

బలవంతపు వివాహాలు

సింకియాంగ్‌కు చైనావారు గుంపులుగా వచ్చి స్థిరపడుతున్నారనీ, "అల్ప సంఖ్యాక వర్గాల జాతిని బలవంతంగా నిర్మూలించడానికై" ఉయిఘుర్ కన్యలను బలవంతంగా పెళ్ళి చేసుకొంటున్నారనీ వారు చెప్పారు

సోవియెట్ దౌత్యాలయంముందు ప్రదర్శనలు

"సోవియెట్ రివిజనిస్టులు అవలంబిస్తున్న ఫాసిస్టు దౌర్జన్య విధానాల" పట్ల నిరసనగా సుమారు లక్షమంది మావో అనుయాయులు మాస్కోలోని సోవియెట్ దౌత్యశాఖాలయం ముందు ప్రదర్శనలు జరిపారని పెకింగ్ రేడియో ప్రకటించింది.

సోవియట్ యూనియన్‌తో 17 వస్త్రత్రం జానుకుదుర్చుకొన్న రక్షణ ఒప్పందాన్ని భగ్నంచేసుకోవడం కోసం [illegible] నట్లు కనిపిస్తున్న నిన్న వాషింగ్టన్‌లో చెప్పారు.

ఈఒప్పందం వార్షికోత్సవం సందర్భంగా నేడు చైనా జరపదలచుకొన్న బ్రహ్మాండమైన సోవియట్ ప్రదర్శనలను గురించిప్రస్తావిస్తూ సోవియెట్–చైనా వ్యవహారాల నిపుణులు ఈ అభిప్రాయం వెల్లడించారు.

కడప జిల్లా ఉపాధ్యాయ పరిషత్తు కార్యవర్గ సమావేశం

కడప, ఫిబ్రవరి 11

కడపజిల్లా ఉపాధ్యాయ పరిషత్తు కార్యవర్గ సమావేశం శ్రీ యస్. వి. వారపరెడ్డి అధ్యక్షతను ఇటీవలఇక్కడ జరిగినది. అధ్యక్షుడు తమ ప్రారంభోపన్యాసంలో ఇటీవల రాష్ట్రఉద్యోగులు విజయవంతంగా నిర్వహించిన సమ్మెలో ఉపాధ్యాయులు. యస్.జి.వోలు తమ సంఘటిత శక్తిని ప్రదర్శించినందుకు అభినందించారు.

శ్రీయస్.మహబూబ్ సాహెబ్ (రాయచోటి) శ్రీ డి.అంకయ్య,(పుల్లారెడ్డి పేట). శ్రీ సి విరమణయ్య (బద్వేలు) శ్రీ డి పుల్లారెడ్డి (పులివెందుల). శ్రీ కె పాండులింగయ్య (నందలూరు) శ్రీ గౌస్ మోదీన్. వెంకట కృష్ణయ్య. జానకిరామ్ (కడప), శ్రీ జి. వీరారెడ్డి శింహాద్రిపురం) శ్రీ బి సుబ్బన్న(మైదుకూరు) తమతమ ప్రాంతములలోని పరిస్థితులను తెలియచేసారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ పి. శుజంగరావు అనంతపురం. కడప, కర్నూలు నెల్లూరు మొదలగు జిల్లాలలోని ఉద్యమ వివరాలను కార్యవర్గ సమావేశంలోని విషయాలను. విద్యోదయ పత్రిక ప్రచురణను గురించి. సంఘ ఆర్థికపరిస్థితిని గురించి వివరించారు.

తరువాత కొంది తీర్మానములను ఆమోదించారు.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి జిల్లాలో దానిశాఖ జయప్రదంగా సమ్మె నిర్వహించినందుకు అభినందించి. ఉపాధ్యాయుల కోర్కె పూర్తిగా నెరవేరనప్పటికీ కనీసం కేంద్ర రేట్లతో సమానంగా డి.ఏ. పెంచినందుకు హర్షం ప్రకటించారు. జూన్‌నాటికి పేకమిషన్ నివేదికను తెప్పించి, అమలుపరచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తు ధరల పెరుగుదలను అరికట్టుటకు పటుతరమైనచర్యలు తీసుకొననిచో హెచ్చించిన జీతభత్యముల ప్రయోజనం నిష్ఫలం కాగలదని తీర్మానంలో చెప్పారు.

విద్యావిధానమును జాతీయ స్థాయిలో రూపొందించుటకు నియమించిన కొఠారీ కమిషను నివేదికలోని సిఫార్సులను వెంటనే అమలుపరచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

కోఠారీ కమిషన్ నివేదికపై జిల్లా సెమినారీ మార్చి మొదటివారంలో జరపాలనీ, జిల్లా విద్యా మహాసభలు ఏప్రిల్ నెలలో జరిపించాలనీ కార్యవర్గం తీర్మానించినది.

రాష్ట్ర రెడ్‌క్రాస్ కార్యాలయం మార్పు

సికిందరాబాద్, ఫిబ్రవరి 11

సికిందరాబాద్‌లోని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి రాష్ట్రశాఖ కార్యాలయం ఈ నెల 8వ తేదీన నెయింట్ మేరీస్ రోడ్డులోని లేడీకార్టన్ సెంటర్‌ను మాసబ్‌ట్యాంక్ ప్రాంతంలోని సర్దార్ టాకీస్ వద్ద 10–5–1 నెంబరుగల ఇంటికి హైదరాబాద్–28కి మార్చబడింది.

పద్మానగరం కాలనీ సేవా సంఘం స్థాపన

కరీంనగర్, ఫిబ్రవరి 11

కరీంనగర్‌లోని పద్మానగరం హౌసింగ్ కాలనీలో నివసించే చేనేత పారిశ్రామికులు జనవరి 29వ తేదీన సమావేశమై, కాలనీవాసుల ప్రయోజనాల పరిరక్షణకు ఒకసేవాసంఘాన్ని స్థాపించడానికి నిర్ణయించారు.

ఈ కాలనీలోని పారిశ్రామికుల సమస్యల పరిష్కారానికి గతంలో జరిగిన కృషిని శ్రీ విప్పనపెల్లి నారాయణ వివరించారు. భవిష్యత్తులో కాలనీ వాసులకు సంబంధించిన అన్ని విషయాల పరిష్కారానికై 11 మంది కార్యవర్గ సభ్యులతో "పద్మానగరం చేనేత పారిశ్రామిక సేవాసంఘం. కరీంనగరం" అను పేరుతో సంఘాన్ని స్థాపించారు.

సంఘ కార్యవర్గానికి ఈ క్రింది వారిని ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు: శ్రీ దుబ్బఆనంద. ఉపాధ్యక్షుడు: శ్రీ వేముల మల్లేశం. కార్యదర్శి: శ్రీ విప్పనపెల్లి నారాయణ, కోశాధికారి: శ్రీ నల్ల మల్లయ్య. కార్యవర్గ సభ్యులు గా– శ్రీయుతులు గుంటక రాజవీరు, నల్ల వెంకట నరసయ్య. మచ్చ వీరయ్య. కోమటి రాజేశం, గుంటక అంజయ్య. గాజర్ల భూమయ్య. నల్ల నారాయణ ఎన్నికైనారు.

కన్వీనరు శ్రీ శ్యాతం రాజయ్య వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

డి. ఎం. కె. సభలో రాజాజీ ప్రసంగం

మద్రాసు, ఫిబ్రవరి 11(పి. టి. ఐ.)

స్వతంత్రపార్టీ వాయకుడు శ్రీ సి. రాజాగోపాలాచారి నిన్నటి రోజున మద్రాసీనగరంలో మైలాపూర్, తాగ్యరాజనగర్ రెండుచోట్ల జరిగిన ఎన్నికల సభలలో ఉపన్యసించారు. ఎన్నికల సమావేశానికి శ్రీ రాజాగోపాలాచారి హాజరుకావడం ఇదే మొదటి పర్యాయం.

దక్షిణ మద్రాస్‌లోక్ సభ నియోజకవర్గంనుండి పోటీచేస్తున్న ద్రవిడ మున్నేట్రకజగం వాయకుడు శ్రీ సి. అన్నాదురై, రెండుఅసెంబ్లీ నియోజకవర్గాలనుండి పోటీచేస్తున్న ఇద్దరు డి.ఎం.కె. అభ్యర్థులను సమర్థిస్తూ శ్రీరాజగోపాలాచారి ఉపన్యసించారు.

"కాంగ్రెసీ, ప్రజలను దగా "జేసిందని" శ్రీ రాజగోపాలాచారి విమర్శించారు. "కాంగ్రెసీ ప్రభుత్వం బూటకపు వాగ్దానాలను జేస్తూంది. ఈ నాడు ఎన్నికల ముందు కాంగ్రెస్ చేసే వాగ్దానాలను ప్రజలు నమ్మి మోసపోకూడదు. కాంగ్రెస్ నిధులనుండి గాక. పన్నులను చెల్లించేవారు ఇచ్చేసొమ్ముతో ప్రజలకు సౌకర్యాలు కలిగించనున్నట్టు కాంగ్రెస్ వ్యర్థ వాగ్దానాలను చేస్తూందని" ఆయన ఆరోపించారు.

కాంగ్రెస్ వ్యాధిగ్రస్తమైందని శ్రీ రాజగోపాలాచారి వక్కాణిస్తూ ఈవ్యాధిచికిత్సకు పదవీచ్యుతి యొక్కటి మాత్రమే పటిష్టమైన మార్గమని చెప్పారు.

రెండుచోట్ల జరిగిన బహిరంగ సభలకు శ్రీ రాజగోపాలాచారి రాగానే ఆప్రజలు హర్షధ్వానాలతో స్వాగతం చెప్పారు.

మే 15న కొత్త పార్లమెంటు తొలిసమావేశం ప్రారంభం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11 (యు యన్. ఐ)

జనరల్ ఎన్నికల తర్వాత కొత్త పార్లమెంటు తొలిసమావేశం మే 15వ తేదీన ప్రారంభమౌతుందని కాబ్కాలికంగా రూపొందించిన కార్యక్రమాన్ని బట్టి తెలుసున్నది. అయితే ఈ ప్రతిపాదనను మంత్రివర్గ స్థాయిలో పరిశీలించవలసిఉన్నది. పార్లమెంటు తొలి సమావేశాలు ఆగస్టు 4వ తేదీ వరకు కొనసాగుతాయి.

కొత్తపార్లమెంటు సమావేశమయ్యేలోగా, ఇదివరకే ప్రకటించినట్టు మే 10వ తేదీనాటికి రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవులకు ఎన్నికలు పూర్తయి, ఫలితాలను ప్రకటిస్తారు.

దాదాపు 11 వారాల పాటు జరిగే పార్లమెంటు సమావేశాలలో, ఆర్థికవిషయాలు మాత్రమేకాక. అధికంగా ఉన్నట్టు భావించబడుతున్న శాసన నిర్మాణ కార్యకలాపాలను కొనసాగిస్తారు.

ప్రస్తుతం పార్లమెంటు పరిశీలనలో ఉన్న 44బిల్లులలో అధికభాగం బిల్లులు ప్రస్తుత లోక్ సభను రద్దుచేసినపుడు అవి కూడా రద్దు కాగలవు. అట్టిబిల్లులపై పరిశీలన జరపడానికి వాటిని కొత్తగా ప్రతిపాదించడం అవసరమౌతుంది.

నాలుగవప్రణాళిక ముసాయిదాపై చర్చ జరపడానికి కొంత కాలాన్ని ప్రత్యేకించవలసి ఉంటుంది.

కొత్త లోక్ సభ సమావేశాన్ని మే నెల మొదటివారంలో ప్రారంభించాలని ఆర్థిక మంత్రిత్వశాఖ సూచించినట్టు తెలుస్తున్నది. బడ్జెటును ప్రవేశపెట్టిన తర్వాత 75 రోజులలోగా బడ్జెటును ఆమోదించేవరకు అనగా జూన్, జులై వరకు సమావేశాలు కొనసాగాలని ఆర్థిక మంత్రిత్వశాఖ అభిప్రాయపడినట్టు చెబుతున్నారు. పన్నుల శాస్త్రీయ వసూళ్ళలో మార్పులేకుండా చూడడానికి పైప్రతిపాదన చేసినదట.

కొత్త పార్లమెంటు తొలి సమావేశం మే 15వ తేదీన ప్రారంభంకావాలని ప్రతిపాదించడానికి ముఖ్యకారణం మే 7వ తేదీన తన పదవీకాల పరిమితిని పూర్తి చేస్తున్న రాష్ట్రపతి కొత్త పార్లమెంటు సమావేశాలను ప్రారంభించడమన్నది అభిలషణీయం కాదని భావించడమే. అందువల్ల, నూతన రాష్ట్రపతి మే 13వ తేదీన పదవీస్వీకారం తర్వాత, వచ్చే తొలి సోమవారం అనగా మే 15వ తేదీన సమావేశాలను ప్రారంభించాలని ప్రతిపాదించడం జరిగింది.

ప్రస్తుత పార్లమెంటు సమావేశాలు

ప్రస్తుత పార్లమెంటు సమావేశాలు మార్చి 13వ తేదీన ప్రారంభమై మార్చి 31 వరకు కొనసాగుతాయి. మార్చి 31 వ తేదీన ప్రస్తుత లోక్ సభ రద్దుఅవుతుంది.

1962 సంవత్సరంలో జనరల్ ఎన్నికలు జరిగినప్పుడు మార్చి 31వ తేదీన లోక్ సభను రద్దుచేశారు. కొత్త లోక్ సభ ఏప్రిల్ 2వ వీర్వారైనది. ఏప్రిల్ 10వ తేదీన నూతన మంత్రివర్గ నిర్మాణం జరిగింది. కొత్త పార్లమెంటు తొలి సమావేశంఏప్రిల్ 16వ తేదీనప్రారంభమైనది

మంగళవారం నుండి టైమ్స్‌ఆఫ్ ఇండియా సిబ్బంది సమ్మె

బొంబాయి, ఫిబ్రవరి 11 యుఎన్ఐ

జర్నలిస్టులకు, జర్నలిస్టేతర సిబ్బంది వేజిబోర్డులు 30 నెలల క్రితం మంజూరు చేసిన కాబ్కాలిక సహాయం చెల్లించాలని కోరుతూ, బొంబాయి, ఢిల్లీ నగరాలలోని టైమ్స్ ఆఫ్ ఇండియా సిబ్బంది రమారమి 4500 మంది వచ్చే మంగళవారంనుండి నిరవధికంగా సమ్మె జరుపుతారు.

టైమ్స్ ఆఫ్ ఇండియా, దీని అనుబంధ సంస్థల సిబ్బంది యూనియన్ కార్యదర్శి శ్రీమదన్ ఫాడ్నిస నిన్నటి రోజున ఇక్కడ జారీచేసిన ప్రకటనలో ఈ విషయం వెల్లడించారు.

వేజ్‌బోర్డుల సిఫార్సులను అమలుజరపక పోవడానికిగల కారణాలను టైమ్స్ ఆఫ్ ఇండియా పాలకవర్గం లిఖిత పూర్వకంగా తెలియ జేయడం గాని లేక సిబ్బందికి కాబ్కాలిక సహాయం చెల్లించడంగాని జరగలేదని ఆయన ఈ ప్రకటనలో చెప్పారు.

జర్నలిస్టులకు కాబ్కాలికసహాయం మంజూరుచేసేం. ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుపై బొంబాయి హైకోర్టులో పై సంస్థపాలక వర్గం పిటిషన్ దాఖలు చేసినట్టు తెలుస్తూందని ఈ ప్రకటనలో తెలిపారు. సిబ్బందికి ఈ పిటిషన్‌తో ఏలాటి సంబంధంలేదు. ఏకారణాలపై పిటిషన్‌ను దాఖలు చేసినదీ వారికి తెలియపరచలేదు. సిఫార్సులను అమలుపరచే విషయంలో, హైకోర్టుపై ఉత్తర్వును జారీచేయలేదు

సిబ్బంది యూనియన్ జనవరి 10వ తేదీన సమ్మె నోటీసును జారీ చేసే పర్యంతం, కాబ్కాలిక సహాయం చెల్లించే విషయంలో ఈ సంస్థపాలక వర్గం ఉదాసీనత వహించిందని కూడా పై ప్రకటనలో వివరించారు.

అణువిచ్ఛిత్తి హక్కును జపాన్ విడనాడదని ప్రకటన

టోక్యో, ఫిబ్రవరి 11 (పిటిఐ)

జాతీయత ప్రయోజనాలకై అణువిచ్ఛిత్తి కార్యక్రమాలపాలు కొనుసు జపాన్ విడనాడబోదని విదేశాంగ శాఖలో ఉపమంత్రి టకేషోషి మోడ గత గురువారంనాడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో చెప్పారు.

ప్రెసిడెంట్ సుకర్నో జపాన్ సందర్శన

టోక్యో, ఫిబ్రవరి 11 (ఎ. పి.)

ఇండొనీషియా అధ్యక్షుడు సుకర్నో విదేశ పర్యటనలో భాగంగా టోక్యో సందర్శిస్తారని జపాన్ పత్రికలు నిన్న ఒకవార్త ప్రకటించాయి

సుకర్నో వచ్చేమంగళవారం లేదా బుధవారంనాడు ప్రత్యేక విమానంలో టోక్యోవస్తారని ఒకపత్రిక ప్రకటించినది

అయితే, సుకర్నో జపాన్ సందర్శనగురించి అధికారికంగా ఎట్టిసమాచారం అందలేదని జపాన్ విదేశాంగశాఖ అధికారి ఒకరు తెలియచేశారు.

సుకర్నో భార్యలలో ఒకరైన జపనీస్ మహిళరత్నసరిదేవి ప్రస్తుతం టోక్యోలో ఉన్నారు. ఆమెత్వరలో పురుడుపోసుకోనున్నారు.

నగల కోసం 11 ఏళ్ళ బాలిక హత్య

నిజామాబాద్, ఫిబ్రవరి 11

డిచ్‌పల్లి పోలీసు స్టేషన్ పరిహద్దులలోని సుద్దపల్లి గ్రామ పొలిమేరలలో 11 సంవత్సరాలు వయస్సుగల బాలికను హత్యచేసి, రెండు తులాలు బంగారం వస్తువులను అపహరించి బాలిక శవాన్ని నూతిలోపారవేశారు. బాలిక కోసం మూడు రోజులపాటు వెతికిన తరువాత. ఆమె తల్లిదండ్రులు బాలిక శవం నూతిలో ఉన్నట్లు అనుమానించారు. పోలీసులు పంచనామా జరిపి. వైద్య పరీక్షకు హాస్పిటల్ కు పంపారు. బాలికను హత్య చేశాడనే ఆరోపణపై పోలీసులు అల్లారాయ్ నరసయ్యను అరెస్టు చేశారు.

నిజామాబాద్ పర్యిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వీరభద్రరావు సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ చొక్కారావు సహాయంతో దర్యాప్తు చేస్తున్నారు?

హనోయ్‌పై విమాన దాడులు విరమించాలన్న విజ్ఞప్తులకు అమెరికా తిరస్కృతి

ముందుగా హామీలు కావాలని రస్క్ స్పష్టీకరణ

వాషింగ్టన్, ఫిబ్రవరి 10 (పిటిఐ)

ఉత్తరవియత్నామ్‌లో శాంతిని సంస్థాపించడానికి విలుగా "బాంబులు వేయడాన్ని జేపరతుగా విరమించా" అన్న ప్రతిపాదనను అమెరికా నిన్న గట్టిగా తిరస్కరించింది ఎదుటి పక్షం కూడా అదేవిధమైన సైనిక చర్యలను తీసుకొనడానికి ముందుగానే హామీ ఇస్తేతప్ప బాంబులువేయడం నిలిపివేస్తామని స్పష్టంచేస్తూ బహుశా మొట్టమొదటిసారిగా ఉత్తరవియత్నామ్ చెల్లించవలసిన మూల్యాన్ని గురించి తెలియజేసింది. అని పి. టి. ఐ విలేకరి సి. రామచన్ వ్రాస్తున్నారు.

నిన్న మధ్యాహ్నం జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో విదేశాంగశాఖ మంత్రి డీన్‌రస్క్ ఈ ప్రకటన చేశారు. ఈ సమావేశం వివరాలను అమెరికా టెలివిజన్లూ, రేడియోలు ప్రసారం చేశాయి.

ఇంతవరకూ అమెరికా ప్రభుత్వ ప్రతిపత్తులు, ముఖ్యంగా ఆర్థర్ గోల్డ్‌బర్గు అస్పష్టంగాచేస్తూ వచ్చిన ప్రకటనలవల్ల అమెరికా విధానం గురించి స్పష్టంగా తెలియరాలేదు. సంప్రదింపులకు సిద్ధమేనని ఎదుటి పక్షం రాజకీయంగా హామీ ఇస్తేచాలు, సైనికచర్యలు ఎలాఉన్నా బాంబులు వేయడం నిలిపివేస్తామన్న ధోరణిలో ఆయన ఇదివరకు చెప్పాడు.

శాంతి చర్చలకు అవకాశం కల్పించే విధంగా ప్రస్తుత నూతన సంవత్సరం యుద్ధ విరమణ పొడిగింపు సాధ్యం కావచ్చునని గత కొద్దిరోజులు ఉండి పరిశీలకులు పెట్టుకొన్న ఆశలను రస్క్ ప్రకటన తుడిచి వేసింది.

సోవియెట్ ప్రధాని అలెక్సీకొసిగిన్ లండన్‌లో నిన్న ఉదయంజరిపిన పత్రికా విలేకరులతో సమావేశాన్ని అమెరికా ప్రజలు చూచిన తరువాత రస్క్ సమావేశం జరిగింది. కొసిగిన్ సమావేశాన్ని అమెరికా టెలివిజన్లు ప్రదర్శించాయి.

వియత్నామ్‌లో శాంతి సాధనకు మొట్టమొదటి పరతుగా అమెరికా ఉత్తర వియత్నామ్‌పై బాంబులువేయడాన్ని జేపరతుగా విరమించాలని కొసిగిన్ స్పష్టం చేశారు.

ఆస్ట్రేలియా జర్నలిస్టు విల్ ఫ్రెడ్ బుషెట్‌కు ఉత్తర వియత్నామ్ విదేశాంగ మంత్రి గుయెన్ డై త్రిన్ ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పిన విషయాలను కూడా ఆయన ప్రస్తావించారు.

అమెరికా బాంబులు వేయడాన్ని జేపరతుగా నిలిపివేయాలనీ, ఇది శాంతి చర్చలకు దారితీస్తుందని భారత ప్రభుత్వం విశ్వసిస్తున్నదని మొన్న సే భారత విదేశాంగశాఖ మంత్రి శ్రీ ఎమ్.సి. చాగ్లా ప్రకటించారు,

అమెరికా బాంబులు వేయడం నిలిపివేయడానికై, హనోయ్ సైనిక చర్యలను నిలిపివేయడం అవసరమని రస్క్ అన్నారు. అయితే హనోయ్ ఎటువంటి సైనికచర్యలను నిలిపివేయాలో ఆయన పేర్కొనలేదు గాని, పరస్పర చర్చల ద్వారా వాటిగురించి పరిశీలించ వచ్చునని మాత్రం సూచించారు.

అధ్యక్షుడు జాన్సన్ మొన్న పోప్ పాల్‌కు సందేశం పంపిస్తూ "సైనిక చర్యలకు సంతులితంగా తగ్గించడం" అన్నమాటకు రస్క్ కతినమార్గం అర్థం మార్చివేసింది.

ఈ సమస్యపై కమ్యూనిస్టులు "క్రమబద్ధమైన ప్రచారం" కొనసాగిస్తున్నా

వెలిజాలలో నీటి సరఫరా పథకానికి ప్రారంభోత్సవం

వెలిజాల, ఫిబ్రవరి 11

వెలిజాల గ్రామ పంచాయతీలో మంచి నీటి సరఫరా పథకమునకుపంచాయతీరాజ్ శాఖ మంత్రి డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య ఈనెల 7వ తేదీన ప్

ఆంధ్రభూమి వివిధ వార్షికోత్సవ సంచిక

ఆదివారం 12-2 1967

ప్రాయశ్చిత్తం

కథానిక

హిమవంతబాబుకు ఆ మునిలాయనంటే వినయవిధేయతలే కాక ప్రేమాభిమానాలుకూడాఎక్కువకొనసాగాయి, ఒకరిగొడవ మరొకరికి పట్టని యీవాగరిక ప్రపంచంలో. తానువేళకు తింటున్నాడో లేదో. ఆరోగ్యంబాగా వున్నదో, లేదోయిలాంటి యోగక్షేమాలను ఆయనకాలట్టి కనుక్కుంటున్నాడు కానీ. లేకపోతే యింకోరి కేంపని? మనుషుల్లోకూడా మంచివాళ్ళుంటారని ఆయన్ను చూసి ఆయనతో పరిచయం ఏర్పరుచుకున్న తరువాతే తెలుసుకున్నాడు హిమవంతబాబు. అంతా ఒక గదిలో నలభై రూపాయలు అద్దెవుచ్చుకుంటున్న యీరోజులలో. యీయన "ఒంటరివాడ్ని....వాకుమాత్రం ఏంతో వుంది? పూరికెవుండువాయనా....వాకూ కాలక్షేపంగా వుంటుంది" అన్నపుడు, యీయన కొంపదీసి భగవంతుడు కాదు కదా అనిపించింది. హిమవంతబాబుకు. పూరికే వుండటం యిష్టంలేక తనేనెలలో యిరవై రూపాయలు ముట్టచెపుతున్నాడు చలపతిరావుగారికి అతి బలవంతమీదే అమునిలాయన పుచ్చుకుంటున్నాడు. హిమవంతబాబుకు చలపతిరావుగారింట్లో చేరిందగ్గర్నించీ ఎంతోఆనందంగా కాలక్షేపం జరుగుతున్నది. తనుచేరకముందు, యీాలంకంత కొంపలో విక్కువిక్కుమంటూవోక్కడూ ఎలావుండేవాడో అనిపిస్తుండేది హిమవంతబాబుకు చాలాసార్లు. ఎప్పుడూఏవో పుస్తకాలు చదువుతూ, ఏవోఆలోచనల అంబరంలో విహారయాత్ర సలిపే చలపతిరావుగారి మనస్తత్వం తనకు పూర్తిగా అర్థంకావటంలేదు అని అనుకున్నాడు కూడా ఒకటిరెండుసార్లు. రోజులు గడుస్తున్నాయి. చలపతిరావుగారు ఎంతో ఆప్యాయతతో రోజూ హిమవంతబాబు మంచిచెడ్డలు విచారిస్తుండేవారు. దినచరి కార్యక్రమంలో అదిప్రధానం చలపతిరావుగారికి అనీలేని అదివారాలలో హిమవంతబాబుకు తలేకాలక్షేపం చలపతిరావుగారితో. పిల్లలతో పిల్లాడుగా, పెద్దలతో పెద్దగా సంచరిస్తుండే చలపతిరావుగారంటే హిమవంతబాబుకు ఒకప్రత్యేకమైన గౌరవం ఏర్పడింది. ఒకరోజు హిమవంతబాబు అలస్యంగా వచ్చాడు.

"ఏమోయ్! యింతఆలస్యమైంది? ఆడపిల్లల వెంటపడి బస్సుస్టాపులుపట్టుకు వేళ్ళాడుతున్నావా?" అంటూకసుక్కున నవ్వారు చలపతిరావుగారు. శాతగారి సరసానికి హిమవంతబాబు కూడా నవ్వాడు.

"అదికాదు బాబూ! యిలా అలస్యంగా నిద్రపోతే ఆరోగ్యంచెడిపోదూ. పైముకు నిద్ర, ఆహారముఖ్యం. నేను చూడు యిప్పటికీ యిలావిడరాయిలా వున్నానంటే బ్రహ్మచర్యం తప్పనిఅలవాట్లే కారణం." అంటుంటే ఆయనకళ్ళలో గర్వం వేదిక చేసుకున్నది.

ఇంకో రాడు చలపతిరావుగారు అన్నారు"చూడుహిమవన్ నీవుఎప్పుడూ గుడికివెళ్ళినట్లు గాని. భగవంతుని ధ్యానం చేసినట్లుగాని అగుపించవు.... దేముడంటే నీకునమ్మకం లేదా?" "లేకేంవుంది....కానీదేముడుఒక్కగుడిలో మాత్రమే వుంటాడని మాత్రం విశ్వసించలేను. మనసా వాచా. కర్మణా పవిత్రంగా మానవు లున్నపుడు, మనధ్యానంతో నిమిత్తంలేకుండానే భగవంతుడు మనల్ని అంటి పెట్టుకొని వుంటాడు....అఫ్ కోర్స్ .... అది నా నమ్మకం అనుకోండి"

"చిన్నవాడివయినా చాలా చక్కగా శెప్పావ్ హిమవంత్. భగవంతుడు పవిత్రమూర్తి. అందుకే ఎక్కడ పవిత్రత వుంటుందో అక్కడే ఆయన సంచరిస్తుంటాడు. కానీ యీ కవటలోకంలో, పవిత్రతమృగ్యమై పోయికయీామానిన్యప్రపంచంలో భగవంతుడికి తోచుతున్న దంటావా? పవిత్రస్థలాలుగా పేరుపడ్డ చోటలోనే అనీతి పీటలు వేసుకొనికూర్చున్నప్పుడుయింకా దేవుడికి తోచెక్కడిదిబాబూ?" చలపతిరావుగారు యీ మాటలంటున్నపుడు ఏదో పూర్తిగా వ్యక్తంకాని బాధ ఆయన వదనంలో గోచరించింది హిమవంతబాబుకు.... బహుశాఏదో జ్ఞాపకం వచ్చి వుంటుంది....ఆసంగతి ఏమిటో తెలుసుకోవాలనే ఆకాంక్షమనస్సులోకుమ్మరిపురుగై తొలిచివేస్తుంటే అడగకుండా వుండలేక పోయాడు హిమవంతబాబు అందుకే అన్నాడు....

"తాతగారూ! మీమనస్సుదో ఏదో బాధపోటుచేసుకొని మీకు అందోళనకలిగిస్తున్నది.... అదిసమిటో నేనుతెలుసుకోవచ్చా?"

"ఎందుకువాయనా?....అదిఒక పాపం పవిత్రస్థలంలో జరిగిన మహాపాపం.. నిష్కృతిలేని మహాఘోరం....అమాయకతను ఒలిగొన్న ఒక క్రూరక్షుద్రత్వం....అనిపాదవంతుటనను నీలాంటి పవిత్రహృదయులు విడకూడదు నాయనా?"

"అలాకాదు....దయచేసి అదేదో నాకుచెప్పరూ....ఆ సంగతి విందేచేకాని నామనస్సు వూరడిల్లదు. నాకుతూహలాన్ని చంపకండి...."

"అయితే చెప్పాను....ముందు. నిన్న మీఅమ్మ తెచ్చిఇచ్చిన మినపసున్నుండలు తిను—తియ్యగా అవితింటుంటే యీ చెడుగాధను వినగల్గుతావు" మందహాసంచేశారు. చలపతిరావుగారు.

"ఓ....అయితే....నిన్న మా అమ్మగారు రావటం నాకు మినపసున్నుండలు యివ్వటం చూశారన్నమాట మేడమీదనుంచి....అయినా ఆసంగతి మీతోచెప్పామనుకుంటూనే మర్చిపోయాను ఉమించండి—ఆ....మీరూ కాస్తతినండి" అంటూ హిమవంతబాబు మినపసున్నిని రెండుప్లేట్లలో నిర్దంచేశాడు.

చలపతిరావుగారు కాస్తతినిచప్పుంచే హిమవంతబాబు వింటూ తింటున్నాడు

* * * *

హైదరాబాదునుండీస్నులో విజయవాడ వెళ్ళేమార్గంలో నార్కెట్ పల్లికి వాయవ్యంగా నలభై మైళ్ళ దూరంలో చుట్టూ నల్లటి కొండలతో ఒకఅడవి వుంది

కె.ఎస్.కె. వెంకటేశ్వర్లు

ఆ అడవిలో ఆనందాశ్రమమని పవిత్రతకు ప్రతినిధిగా ఒక ఆశ్రమంవుండేది. ఆనందాశ్రమం యెప్పుడూ కలకలలాడుతు వుండేది చక్కనితోటరకరకాలచెట్లు, సుందర ప్రకృతి. కొండలమధ్యనున్న ఆ ఆశ్రమ సౌందర్యం వర్ణనాతీతం. అందులోఎంతో మందిసాధువులున్నారు....అంతాతలోచెట్టుక్రింద కూర్చుని. ధ్యానముద్రలో వుండేవారు. రకరకాల పూలచెట్లపైనుండి వన్నగా వీస్తున్న గాలి మోసుకువచ్చే సుగంధపు సంపద ఎంతో ఆరోగ్యకరమైన జీవితాన్ని ప్రసాదించేది. అడా మగా ఎంతో అన్యోన్యతతో భగవత్సేవలో మునిగివుండేవారు ఉదయం ఏడుగంటలకు అంతా. మధ్యనున్న పొగడచెట్టు నీడలోగల పర్ణశాలలో కలస్వామీజీ వద్దకు చేరేవారు. స్వామీజీ జపముగించిఆరోజుభగవంతునికి నివేదన చేసిన ప్రసాదాన్ని అందరికీ పంచిపెట్టేవారు. జీవితంలో ఎన్నో ఆపేదనలకు చికాకులకులోనై దారితెన్నూ తెలియక ప్రపంచ బాటకరంగ స్థలంలో కొట్టుమిట్టాడుతూఅయోమయావస్థలో అనేక సంవత్సరాలు గడిపి గమ్యంకోసం ఆశ్రమంచేరి ఆనందంపొందిన వారనేకం

ఆనందాశ్రమంలో ఆశ్రమవాసు లందరికీ స్వామీజీ అంటే నిపరీతమైన భక్తి, ప్రపత్తి

సాధారణ ప్రపంచంలోని సర్వసాధారణమైన అమాయ, క్రోధము. స్వార్థము ద్వేషము మృగ్యం యీ ఆశ్రమంలో అనుకునేవారంకా....! కానీ అక్కడేఅవినీతి రహస్యంగా చోటుచేసుకున్నదని. స్వార్థం రాజ్యంచేస్తున్నదనీ కామం విశ్వరూప సందర్శనాన్ని ప్రదర్శిస్తున్నదని అందరికి తెలుసు? అశక్తులకు బలిలయిన సీతకు బలిచెసిన స్వామీజీ మాత్రం తెలుసు. చిన్నప్పుడె వైధవ్యాన్ని పొందిన సీత. దిక్కు లేక అండకోసం ఆశ్రమ చేరింది తన దౌర్భాగ్యాన్ని అంతంచేసి మహాభాగ్యాన్ని కలుగజేసేందుకు భగవంతుడు చూపిన ఆశ్రయమే ఆశ్రమమనుకున్నదిసీత. సీతఅందాలరాణి. విశాల నేత్రాలు. అందమైన కనులొమ్మలు, పాలరాతిబుగ్గలు. సమగ్రంగా పెరిగిన అవయవసంపద సీతలోని ప్రత్యేకతలు. అలాంటిసీత. దిక్కు లేనిదై, ప్రపంచంలో వంటరిగానిలువలేక. శీలాన్ని కాపాడుకోవడానికి అనువైనచోటుగా ఆశ్రమాన్ని భావించి అందులోచేరింది. లోకంలో తన అందానికున్నస్థానం సీతకు తెలుసు అంతాతనఅందాన్ని అనుభవిద్దామని ఆశపడేవారేతప్ప, ఆదరించి వివాహం చేసుకుని ఆమెకొక నవ్యజీవితాన్ని ప్రసాదిద్దామనుకునేవారెవరూ ఆమెకుగోచరించలేదు. బెల్లంపై ముసురుకునే యీ గల్లా, తనఅందం కోసంతహతహలాడుతున్నయీానాగరకప్రపంచపు పొరలఖారినుండి తనకు కాపాడుకొనటానికే ఆశ్రమం చేరిందిసీత. కానీ ఆడదానికీ. అందులో వితంతువుకు అందం ఎంతశత్రువుగా పరిణమిస్తుందో సీతకు ఆశ్రమంలోనే బాగా తెలిసింది. స్వామీజీ మొదట్లో ఎంతో ఆపేక్షతో చూచేవాడు. అలా అలా ఆమెఅందం స్వామీజీహృదంలో కొత్త మార్పుతెచ్చింది. ఒకబలహీన క్షణాన ఆస్వామీజీ అనబడే ఆశామాంధుడు, ప్రసాదంకోసం వర్ణశాలలోనికి వచ్చిన ఆ అబలశీలాన్ని బలవంతంగా అపహరించేశాడు. ఆఅమాయకురాలు ఆశ్చర్యాన్ని ఎలాఎదిరించగలదు? ఆనీచుడి బాహువుల్లోంచి ఎలాబైట పడగలదు. దౌష్ట్యం అందలమెక్కిన ఆ వాతావరణంలో ఆమె కానైపోయింది. జీవచ్ఛవం అయిపోయిందిసీత. అంతేఆఅబలసర్వస్వం స్వామీజీదోచుకున్నాడు. దేన్ని కాపాడుకుందామనిఆశ్రమంలోచేరిందో దాన్నే పోగొట్టుకున్నదిసీత, జరిగిన సంఘటనకు. ఆమెకడుపులో ప్రకృతి ప్రసాదించే "ప్రసాదం" పేరుకు పోతున్నది. ఈవార్త ఆశ్రమమంతా పాక్కిపోయింది. అంతాఅసలు సంగతిని తెలుసుకుని స్వామీజీని ఎలాసత్కరించాలో అలాసత్కరించి వెళ్ళిపోయారు స్వామీజీ ఎవరికంటాపడకుండా ప్రాణాలను దక్కించుకోవటానికి పారిపోయాడు .... పాపం ఆపరిస్థితుల్లో సీతఏంచేస్తుంది? సీతే కాదు ఎవరుమాత్రం ఏంచేయగలరు?

అలా కాలగర్భంలో తొమ్మిదినెలలు గడచిపోయాయి. ఒకనాడు సీత ఒక శిశువుని ప్రసవించింది. ఆ దిక్కు ఆత్మధైర్యాన్ని కూడకట్టుకుని ఎలాంటి పరిస్థితినైనా తట్టుకుందామనే దృఢసంకల్పాన్ని అలవరచుకున్నవాడు ఆమెకు ఇకతిరుగులేదు. అందుకోసమే ప్రయత్నించిందిసీత. పిల్లవాడిని పెంచి, పెద్దచేసి విద్యాబుద్ధులు చెప్పించింది. తనజీవితాన్ని బండలుచేసిన ఆస్వామీజీ అప్పుడప్పుడు ఆమెదగ్గరకు వస్తుండేవాడు. కానిఆమె అతడిని వెళ్ళిపొమ్మనేది. పిల్లవాడు పెద్దవాడైనవాడు. యిప్పుడు తండ్రిగా నిన్నుపరిచయంచేసి వాడిమనస్సులో అగ్నిగోళాలను రేకెత్తించలేను. వాడిమనస్సునయినా శాంతిగా వుండనివ్వమని ప్రతిమాలి పంపివేసేది. మొదట్లో సే ఫారిపోకుండా ఆమెను అదరించివుంటే బాగుండేదికదా అని స్వామీజీ అనుకునేవాడు. అవును సీత మాత్రంఏంచెయ్యగలదు. తండ్రి మరణించాడని కొడుకుతో చిన్నప్పటినుంచి చెప్పియిప్పుడు యీస్వామీజీకి ఆస్థానంమళ్ళీ ఎలాకల్పించగలదు?

పవిత్రంగా బతకాలనుకున్నసీతను అధోగతి పాలుచేసిన ఆతుద్రుడ్ని ఏంచెయ్యాలి. హిమవంతబాబూ! నీవే చెప్పు" అన్నారు చలపతిరావు.

హిమవంతబాబు మాట్లాడలేదు.

కానేవు నిశ్శబ్దం వారిద్దరిమధ్య రాజ్యంచేసింది

నిశ్శబ్దాన్ని చీలుస్తూ హిమవంతబాబు అడిగాడు "అయితే తాతగారూ! ఆమెయింకా బ్రతికేవుందా? బహుశా ఆమెమీకు కూతురు అయివుండవచ్చు అందుకేపాపం ఆమెను తలచుకునియింత బాధపడిపోతున్నారు"

"బాధపడటానికి కూతురే కానక్కర్లేదుబాబూ! ఒకఅబలకు జరిగిన అన్యాయాన్ని నీముందుంచాను అంతే" అన్నారు. చలపతిరావుగారు బాధగా

"ఇంకా ఆమె బ్రతికుందా తాతగారూ"

"వుందిబాయనా"

"అయితే ఆస్వామీజీకూడా బ్రతికేవున్నాడా!"

"వున్నాడు బాయనా"

అయితేమనం చెయ్యవలసిన పనిఒకటుంది" అయిందేదో అయిపోయింది ఆమెకుమారునితో జరిగినసంగతి చెప్పి స్వామీజీనివారితో కలిసి తేమంచిది.

జరిగినదానికి ఆక్రూరవాడు క్షమిం

(మిగతా 4వ పేజీలో)

వక్రించిన అదృష్టం

కథానిక

ఇంకా అమ్మాయి నిద్దురలేవలేదు కలగంటున్నది. ఒకపచ్చని రైల్వే యింజను వచ్చింది. అందులో కూర్చుని తోటంతా తిరుగుతున్నది. మల్లెచెట్టు దగ్గర ఆగింది. కిటికీగుండా కొన్ని పూలు కోసింది. తిగెలుగా ప్రాకిన చెట్టుదగ్గరకు వెళ్ళింది. దాన్నిండా ఎర్రనిపూలున్నాయి. వాటిని కోసుకొన్నది జూదగ్గరకు వెళ్ళింది. అక్కడ కోతులున్నాయి. అవికూడా యింజనులో ఎక్కి తిరిగాలనుకొన్నాయి. కాని అందులో చోటులేదు. ఆ యింజనులో ఒక బొమ్మ. అమ్మాయి మాత్రమే ఉన్నారు. యింకెవ్వరికీ చోటులేదు. ఆ బొమ్మకు అలంకారం చేసింది. జాకెట్టు తొడిగింది. పూలుపెట్టింది. అందంగా తయారుచేసింది యింజనులో చాకొలెట్లు పడేసివున్నాయి. అని తినికుందామని ప్రయిత్నిస్తున్నది. "కుట్టీ, కుట్టీ! నిద్దురలే. ఎనిమిది గంటలు దాటింది. వాళ్ళు వస్తారు." అంటూ తల్లికేకపెట్టింది కుట్టికి మెలుకువ వొచ్చింది. "అమ్మా! నా నిద్దుర కాస్తా పాడుచేశావే. మంచి కలలో వున్నాను. ఎంత చక్కని యింజను అనుకున్నావు. బొమ్మయింటికి పోతున్నది." అన్నది కుట్టి.

"యిప్పుడొస్తారమ్మా వాళ్ళు—నీవు సిద్ధంగా వుండాలి. నీ డ్యాన్సు వాళ్ళకు నచ్చితే బోలెడంత డబ్బు యిస్తారు. యింజనులు, బొమ్మలు ఎన్నైనా కొనొచ్చు. తొందరగా తయారు కావాలి." అంది తల్లి.

"నిజంగానా అమ్మా?"

నిజం చెబుతున్నాను. తొందరగా లే. రెడీగా వుండాలి. ఎంత డబ్బు కావాలంటే అంత డబ్బు యిస్తారు."

"అయితే మరి అడబ్బింకా నీవు దీసికుంటావు మరి నాకేమి వుంటుంది. బొమ్మలు ఎట్లా కొంటాను."

"నిన్న బడిలో డ్యాన్సుచేసినట్లుగా పాట పాడినట్లుగా చేస్తే. ఆ డబ్బింతా నీకే యిస్తాను. తప్పకుండా యిస్తాను తెలిసిందా."

కుట్టి బడిలో డ్యాన్సు చేయటం. పాట పాడటం ఇద్దరు సినిమా వాళ్ళు చూచారు. ఆ అమ్మాయి పాట. ఆట వాళ్ళను బాగా ఆకర్షించింది. కుట్టిని చూద్దామని వాళ్ళు వస్తున్నారు. ఈ సంఘటన నిజంగా ఆ సంసారానికి ఒక అదృష్టం వంటిది. కుట్టి తండ్రి ఒకసాధారణ బడిపంతులు. నెలకు యాభైరూపాయల జీతం. ఆ జీతంలో కుట్టి చదువుకు కొంత ఖర్చుపెట్టాలి. చెల్లెలి పెండ్లికి ఋణంచేసిన దానికి వాయిదా చెల్లించాలి. మిగతా డబ్బుతో సంసారం గడపాలి. రెండు సంవత్సరాలనుంచీ ఆ సంసారం యిట్టి భారాలతో పతమతమగుచున్నది. దారితెన్నూ గానక బాధ ఆగలాటులపడుచున్నారు. కష్టపడు తలపనితలంపుగా అదృష్టం కలిసిరాలేదు కన్నది అప్పు తీరుతుంది జాకట్టుపెట్టిన సొమ్ములు తెచ్చుకోవొచ్చు.నలుగురిలో కుట్టితల్లి తలెత్తుకుతిరుగొచ్చి వారి ఆలోచనలు యీ రీతిలో సాగుతున్నాయి. "ఎంత అడుగుతారండీ" అంది భార్య "పైసా తగ్గకుండా పదినేల రూపాయలన్నాడు" కర్త.

తొమ్మిది గంటలకల్లా ఆ సినిమా వాళ్ళిద్దరు వచ్చారు. అందులో ఒకరు వయస్సు మళ్ళినవారు. రెండోవారు యువకులు టిప్‌టాప్‌గా సూటువేసికొని హుందాగా దర్జాగా వున్నాడు. వాళ్ళు రాగానే కుట్టి తండ్రి సాదరంగా ఆహ్వానించి అతుకులబొంతగా ఉన్న కుర్చీలనుచూపించాడు. కొద్ది నిమిషాలపాటు పిచ్చాపాటి మాటాడుకున్నారు. గడియారం చూచుకొని "టైం అవుతున్నది. అమ్మాయిని పిలిపిస్తారా?" అన్నాడు సినిమా యువకుడు

కుట్టి చక్కగా డ్రెస్సువేసికొని హాల్లోకి వచ్చింది. జడ బాగా బిగించి పూలు పెట్టుకొన్నది. నీలుగు గౌను, పచ్చని జాకెట్టు ధరించింది ముఖాన కుంకుమ బొట్టుపెట్టుకుంది. అందంగా వున్నది.

"సినిమాలంటే యిష్టమేనా?"అని ప్రశ్నించాడు వయస్సు మళ్ళిన సినిమా పెద్దమనిషి

"లేదండి"అంటూ కుట్టి తండ్రి దగ్గర నిలబడ్డది.

"ఎందుకని?"

మూలం:

ఆర్. కె. నారాయణ్

అనుకరణ:

ఎస్. ఎస్. రావు

"సినిమాలు నిల్లగా వుటాయి." అన్నది కుట్టి.

"కుట్టి పాపకాళాలను శేష్టలను నీతంగా పరిశీలిస్తున్నాడు సినిమా యువకుడు. "డ్రెసుతీసివేసి. అలంకరణ లేకుండా. మామూలుగా రమ్మనండి." అన్నాడు.

కుట్టి లోపలికి వెళ్ళి మామూలుగా వచ్చింది. అన్నాడు తండ్రి.

"పూలు ఎట్లా వాన్నా. పూలు బాగున్నాయి" అన్నది కుట్టి.

"లేకుండా మామూలుగా రా అమ్మా" అన్నాడు తండ్రి.

"అమ్మాయికి యిష్టం లేకపోతే వద్దులేండి తర్వాత చూద్దాం"అన్నాడు సినిమా యువకుడు

నిన్న బడిలో పాట పాడినట్లుగా ఒక చిన్న పాట పాడు" అన్నాడు సినిమా యువకుడు

"జ్ఞాపకం లేదండి" అన్నది కుట్టి.

"పాట పాడితే ఈ చాకొలెట్ల పొట్లం యిస్తాను." అన్నాడు కుట్టి తండ్రివైపు చూచింది.

"పాడమన్నారు తల్లితండ్రులు. కృష్ణభగవానుని గురించి కుట్టి పాట ప్రారంభించింది.

ఎంతో శ్రావ్యంగా మధురంగా పాడుతున్నది. కృష్ణుని చూస్తున్నట్లుగానే ఆ పిల్ల నేత్రాలు మిల. మిలా మెరుస్తున్నాయి. ఆమె చేతులు వీణుతున్నాయి. ఆపిల్ల పాటలో మునిగిపోయింది. ఆపిల్ల పుట్టుకతోనే డ్యాన్సు వచ్చినట్లుగా. పాట వచ్చినట్లుగా ఎంతో పోయిగా వున్నది. ఆ సినిమావాళ్ళు యింటిసంగతి. పిల్లసంగతి అంతామరచిపోయి పాటలో తన్మయత్వం పొందారు. ముగ్ధులై పోయివారు. భగవంతు నిచూచినట్లుగా వున్నది. ఆ మధుర గానంలో ఆ యిల్లంతా ప్రతిధ్వనించింది. కుట్టిపాడినపాటలో కృష్ణుని చిన్నతనపు చేష్టలు, గోపికల ప్రేమకలాపాలు, చిలికి పడుకు అన్నీ గోచరించినాయి. పాట ముగించి కుట్టి ఒకసారి చూచింది. సినిమా యువకుడు సంతోషం పట్టలేక కుట్టిని ఎత్తుకొని, ముద్దాడి గంతులు పెట్టుతూ. మరుసటి సినిమాకు యీాపిల్ల బాగా పనికి వస్తుంది. ఈ అమ్మాయినీ బుక్ చేస్తే గాని నీ సినిమాలో పని చేయకుండా."అన్నాడు రెండవ వానితో. తప్పకుండా తీసుకుందాం."

"యిప్పుడు మేము పోతున్నాం. పాయంత్రం వాటుగు గంటలకువస్తాం. మీ రేమీ అనుకోకపోతే అమ్మాయిని స్టుడియోకు తీసుకొనివెళ్ళి కెమెరా ముందర టెస్టుచేస్తాం పిల్లబాగానచ్చింది. అమ్మాయికి మంచి భవిష్యత్ ఉన్నది. సాయంత్రం వచ్చి మాట్లాడుతాం" అని చెప్పి వెళ్ళిపోయివారు.

ఆ రోజంతా కార్యాక్రమద్దిద్దేయి పిల్లను గురించే ఆలోచించారు. అదృష్టదేవత వారింటికి నడిచివస్తున్నదనికాబోలు వారు. యిక కాకట్లులేవు. అప్పులు లేవు. కావల్సినంత డబ్బు—యిప్పుడు

(మిగతా 8వ పేజీలో)

ఇతర గ్రహాలపై మనుషులను పోలిన ప్రాణులు ఉండవచ్చు

లోకచుక్కల విశ్వంలోని ఇతర పదార్థాల పరిశీలనవల్ల, సూర్యకుటుంబంలో జరిగే పరిణామాల నిజస్వభావం ఏమిటో వివరించడానికి కొత్త అవకాశాలు ఏర్పడ్డాయి. లోకచుక్కల భౌతిక లక్షణాలను వాటి చలనాన్ని గురించి వివిధ దృక్పథాలతో సేకరింపబడిన అపారమైన సమాచారాన్నిబట్టి, గ్రహాలలో జరిగే పేలుళ్లు ఫలితంగానే అవి ఉద్భవిస్తున్నాయనేనిర్ణయానికిరావచ్చు లోగడ ఎప్పుడో ప్రెంచి శాస్త్రజ్ఞుడైన జోసెఫ్ లూయి లగ్రాంగిచే ప్రతిపాదింపబడి విస్మరింపబడి, 1931—82లో సోవియట్ శాస్త్రజ్ఞులచే తిరిగి ప్రతిపాదింపబడిన సిద్ధాంతాన్ని ఇది స్ఫురణకు తెస్తుంది.

లోకచుక్కలలోనూ, ఉల్కలలోనూ రోదసీ ధూళిలోనూ వివిధ గ్రహాల, ఉపగ్రహాల ఉపరితలాల పొరలకుచెందిన పదార్థాలు వున్నాయన్న విషయంలో సందేహంలేదు. వాటిలో పూర్వం సంభవించిన అగ్నిపర్వతపు ప్రేలుళ్లు ఫలితంగానే ఇవి ఉద్భవించాయి.

ఈ సిద్ధాంతాన్ని బలపర్చే ఉదాహరణలు, లోకచుక్కలకు సంబంధించిన మంచుగడ్డ ముక్కలు, గ్రహాలకు సంబంధించిన లోక చుక్కల కుటుంబాలు. బృహస్పతిలోనూ, శుక్రునిలోనూ పెద్ద ఎత్తున సంభవించే అగ్నిపర్వతపుప్రేలుళ్లు చంద్రుని ఉపరితల నిర్మాణం మొదలైనవి.

గ్రహాల సగటు సాంద్రతలను పరిశీలించడం ద్వారా ఒక మాతన వాదం బయలుదేరింది. అది సబలైనదిగానే కనిపిస్తోంది. అదేమిటంటే గ్రహాలు సూర్యునికి ఎక్కువ దూరం అవుతున్న కొద్దీ వాటి సగటు సాంద్రత మారుతోంది. ఈ గ్రహాలలో వచ్చిన పరిణామాలకు వాటి సగటు సాంద్రత ఒక చిహ్నం కాదా? ఆరంభంలో గ్రహాల సగటు సాంద్రత సూర్యుని సగటు సాంద్రతతో దాదాపు సమానంగా వుండివుండవచ్చు. తరువాత అవి చల్లబడటం మూలంగానూ. వాటిలో అగ్ని పర్వతపు ప్రేలుళ్లు సంభవించడం మూలంగానూ. వాటి ఉపరితలం మీదగల తక్కువ సాంద్రతగల పదార్థాలు బైటికి తోసివేయబడి లోకచుక్కలుగానూ ఏర్పడ్డాయి. ఉల్కాపదార్థాలుగానూ ఏర్పడ్డాయి. సూర్యకుటుంబం ఉనికిలోకి వచ్చినప్పటి నుంచీ నేటి వరకూ దానిలో ఏర్పడిన లోకచుక్కల, ఉల్కల ఇతర ఖగోళ పదార్థాల మొత్తం పరిమాణం. వివిధ గ్రహాలు గోల్పోయిన పరిమాణంతో సమానంగా వుందని అంచనా వేయబడుతోంది.

ఖగోళ పదార్థ పరిశీలన

వివరమైన ఖగోళ పదార్థ పరిశీలన తెలుపుతున్న దేమిటంటే. గ్రహాలూ. వాటి ఉపగ్రహాలూకూడా ఆరంభంలో చాలా తీవ్రమైన ఉష్ణోగ్రత గలవాయు ముద్దలులాగనే వుండేవి. వాటిలోవున్న పదార్థాల పరిమాణాన్ని బట్టి అవి వేరువేరు వేగాలతో చల్లబడ్డాయి. మొదట వాటి ఉపరితల భాగాలు చల్లబడ్డాయి. ఆ ఉపరితలాల మీద మిశ్రమ పదార్థాలు ఏర్పడ్డాయి. గ్రహాలపైన ఒక వల్పని వెరడు, వాయువుతో కూడిన వాతావరణం ఏర్పడ్డాయని కూడా చెప్పవచ్చు. అ దశలో వేడి నీటి సముద్రాలు వుండేవని కూడా చెప్పవచ్చు. గ్రహాల అంతర్భాగంలో కూడిన వాయు పదార్థాలు. గోళపుపై వెరడు సమ్రద్దలు చేసుకుని పైకి వస్తాయి. అవే అగ్నిపర్వతపు ప్రేలుళ్లు మొదట ఇది బలహీనమైనవిగా వుంటాయి. గోళపుపై వెరడు ఎక్కువ దళసరి అయి. ఎక్కువ గట్టిపడితే తత అగ్ని పర్వతపు ప్రేలుళ్ళు ఎక్కువ తీవ్రమైనవిగానూ. విశాళకరమైనవి గానూ వుంటాయి.

ఉదాహరణకు పెద్ద గ్రహాలనే తీసుకుని చూద్దాం. వాటి పై వెరడు ఇంకా వేడిగానే వుందనినమ్మకానికిఆధారాలు న్నాయి. వాటి లోపలి నుంచి బైటికి వచ్చే వేడిమే వాటిచుట్టూ వుండే వాతావరణాన్ని వాయు రూపంలో వుండేటట్లు చేస్తోంది. హైడ్రో కార్బన్ మిశ్రమాలతోకూడిన వెచ్చని సముద్రాలపై క్రియాశీలమైన వాతావరణపు ప్రభావం మూలంగాఅవిప్రాథమిక జీవపదార్థానికి నిలయాలవుతాయి. ఆతరువాతఅక్కడ జీవ పరిణామ క్రమం ఏర్పడుతుంది.

లోక చుక్కల రూపంలో రోదసిలోకి విసరబడే మంచు. గడ్డలు రోదసిలో వుండే జీవపదార్థాన్ని కొన్ని లక్షల సంవత్సరాల పాటు సూర్యుని నుండి వెలువడే అల్ట్రావైలెట్ కిరణాల నుండి. ఎక్సరేల నుండి, ఇతర రేడియేషను నుండి రక్షిస్తాయి. అవి ఇతర గ్రహాలను ఢీకొన్నప్పుడు వాటి ఉపరితలం మీద జీవాణు బీజాలను ప్రవేశపెడతాయి.

భూగోళపు ఉపరితలం మీదికి రోదసి

(మిగతా 4వ పేజీలో)

బేబీకి బహుమతులు తీసుకొని వాళ్ళందరూ చాలా దూరం నుంచి వచ్చారు. "నీకు నా బలాన్నిస్తాను." అని ఏనుగ మీంకారం చేసింది. "నేను, నా శక్తి" అని లేడి సడిగింది. "నా బలమైన పళ్లు" అని కుందేలు అంది. "చక్కటి దృష్టి" పిల్లి మ్యావ్‌మంది. "దృఢమైన ఎముకలు." సింహం గర్జించింది. "రోగాలకు విరోధకము" ఎలుగుబంటి ఎలుగెత్తింది.

"ఈ అన్ని దీవనలను ఈ అద్భుతమైన అమూల్ డబ్బాలో నీకు ఇస్తాను," అని తెలివిగల గుడ్లగూబ కూసింది.

అమూల్ బేబీ ఫుడ్ మీ బేబీకి కావలసిన విటమిన్‌లు కలిగియున్నది

శీతలదేశమునకు రిఫ్రిజిరేటర్లు: VOLTAS వోల్టాస్ లిమిటెడ్

బల్గేరియన్ కథానిక:

నడిపించిన వాడిని నేను!

అసలు మొదట మీకో విషయం చెప్పాలి. ఒకప్పుడు నేనూ అందరి లాగానే మామూలుగా సంతృప్తిగా వుండే వాడిని అదంతా మూడేళ్ళముందు- నేను కారు కొనడానికి పూర్వం! అత్యంత సురక్షితమూ చవకా అయిన వాహనం మీద- అంటే బాళ్ళ మీద పోయిగా రోడ్లు ప్రక్కగా నా ఇష్టం వచ్చినవారిని కాటుకుంటూ వెళ్ళేవాడిని నా ఇష్టం వచ్చిన వేగంతో వెళ్ళేవాడిని; నాచిత్తం వచ్చినచోటఆగేవాడిని"ఒకవైపు దారి"- "ఇటు ప్రవేశింపరాదు"-వంటి బోర్డుల కోసం చూడకుండా వెళ్ళగలిగేవాడిని.

ట్రాఫిక్ పోలీసులూ, వారి పరికరాలు ఈ గొడవంతా లేకుండా కావలసినచోట ఆగి. కావలసినంత తిని, తాగే వాడిని, ఇక నడుస్తుండగా ఇష్టం వచ్చినట్లుతేడాలాడించవచ్చును; చప్పుళ్ళుచేయవచ్చును. అసలు లైసెన్సు అవసరమే లేదు. మిమ్మల్ని నుందలించేదల్లా మీ ఇల్లాలొక్కతే; మరి ఆ మందలింపు ఆవెపరా ఎక్కడానివుంచబోరాయె ఎవరన్నా తుంటరి పెధవలు డ్రైమిగ్ అద్దాల్నో పరిలయ్స్నో, ప్రక్క దీపాలనో పొంగలించుకు పోతారన్న భయం లేదు అంతగాపోతే మీలోపాలు పోవచ్చు వంకతో మరి మీ కేదయిలా—అయితేపర్వీస్

గెంజో తుజౌనోవ్

స్టేషన్‌కు బదులుగా ఆస్పత్రికి తీసుకు వెళతారు. రెండుపోట్లా కాచుకోవలసి వుంటేవచ్చుతుంది. కనీసం ఆస్పత్రిలో చికిత్సకు డబ్బులేమీ పుచ్చుకోరు పోతే, కాగాలేని భాగాన్ని డాక్టరు—ఏమ్ తిన్నో పుచ్చుకునో బాదడుకదా! నిదానంగా కగాలెనో పరీక్షిస్తాడు; మహా అయితే ఎలక్ట్రోకార్డియోగ్రామ్‌తో మీ కార్బు క్యాటర్ 'ను చూస్తాడు.

ఇక పెయింట్ పమ్పన్న పరిష్కారం కాలకులళం, మీకు కావలసిన రంగు పెన్నుకుని. పొర్కులోకెళ్ళి "ఆపుడే రంగు వేయబడనది" అని రాసివున్న కెంచిమీద కూర్చుంటేచాలు. లేదా బ్రాస్తగా ఇల్లు కడుతున్నచోటికి వెళితే పరిపోతుంది.

మొత్తంమీద జీవితం అద్భుతంగా వుండేది. నా అవసరాలకు నా జీతం సరిపోయేది. 100 కిలోల దూరానికి నేను చాలా తక్కువ ఖర్చుపెట్టేవాడిని. ఎపుడయినా ఏ హోటల్లోనో, పానశాలలోనో కాస్త ఎక్కువసేపు 'పార్క్' చేస్తే అధికంగా ఖర్చయ్యేది.

ఉన్నట్లుండి నా మెదడులో ఆ ఆలోచన మెరిసింది, కారుకొనాలి అనిపించింది. భార్య ఇద్దరు పిల్లలపోషణకై పడుతున్న శ్రమ చాలదన్నట్లు కాని ఈ మనసులోకి పదన్నా అభిప్రాయం వస్తే దాన్ని వదిలించుకోవడం మహా కష్టం.

కనుక తక్షణమే వెళ్ళి డ్రైవింగు నేర్చుకోగలిగాను డ్రైవింగ్ పరీక్ష పాసయి కారు కొనడానికి బయలు దేరాను. ఒక ప్రతిభావంతుడైన మెకానిక్ స్నేహితుడిని వెంటబెట్టుకుని వెళ్ళాను. అతడయితే కారు ఇంజనూగ్రహించి ముమ్మందు కష్టాలేమీరాకుండా చూస్తాడని నమ్మకం. అంటే నాకేమీ తెలియదని అనుకునేరు- ఒకరిద్దరుంటే మంచిదని పరే, ఇద్దరం కలిసి కారునెన్నికచేశాము డబ్బు నేను చెల్లించాను, అతడు స్టీరింగ్ చక్రంవద్దకూర్చున్నాడు 15 నిముషాలలో కారు మా తోటలో వుంది.

ఈ సంతోష సమయంలో—చాలా డ్రింక్ లే పుచ్చుకున్నాము నా మిత్రుడు ఇంటికి బయల్దేరుతూ అన్నాడు- "రేపు నేను వచ్చి రిజిస్టర్ చేయిస్తానుకారుని"

"ఏమిటి? అలాంటి మాటలతోనన్న సమానపరుస్తావేం? అరునెలల శిక్షణకు 45 లెవాలు చెల్లించాను. 12 గంటల డ్రైవింగ్ అనుభవంవుంది అట్లాంటివాడిని నా కారుని లైసెన్సుకు నేనడుపుకు పోలేనా!

నేను భలే కోపంతో అన్నాను కాలోలు మిత్రుడు సరేనని వెళ్ళిపోయాడు.

మరుసటిరోజుఉదయంబహ్మాండంగా వుంది తోట ద్వారంతెరచి కారుఇంజన్ స్టార్ట్ చేయడానికి యత్నించాను. కాని ఎంత ప్రయత్నించినా ఆఇంజను చప్పుడే చేయలేదు.

అపుడు—మాకు డ్రైవింగ్ క్లాసులో చెప్పినది ఒకవిషయం గుర్తుకొచ్చింది. "ఇంజన్ స్టార్ట్ కాకపోతే హేండిల్ ను బాదండి"

కనుక హేండిల్ ని తీసి. ముందువైపు తగిలించి త్రిప్పసాగాను. నేను కుడివైపు తిప్పితే అది ఎడమవైపు తిరగసాగేది. ఒకపారయితే దామ్మనివచ్చి గడ్డానికి కొట్టుకుంది. కాస్తవుంటే దవడపూడి పడిపోవలసింది!

మళ్ళీ ఒకపారి త్రిప్పేసరికి ఆ వెధవ తీసుకు హేండిల్ ఎక్కడికి వెళ్ళిందను కున్నారు—ఎగిరివెళ్ళి ప్రక్కింటివాళ్ళ తోటలో పడింది.

ఎట్టకేలకు దానిని పట్టి తెచ్చి, మళ్ళా త్రిప్పగా కారువున్నట్లుండి గర్జించి నా మీదకురికింది. నేను ఎగిరి దుమికి పరుగెడితే ఆకారు నా వెంట బడింది.

ఉన్నట్లుండి వెనక్కుచూస్తే అది ఆగి వుండడం కన్పించింది. అతి జాగ్రత్తగా దానిని సమీపించి ఒక్కతాపు తన్నాను "ఎందుకట్లా ప్రవర్తిస్తున్నదీ కారు!" అని నన్ను నేను ప్రశ్నించుకున్నాను.

"మీరు గియిరీ లో వుండగా దాన్ని స్టార్ చేస్తున్నారు గనుక—" అని గుమ్మంలో నుండి ఒకగొంతు వినిపించింది. అటుచూద్దునులద చాలమంది నిల్చుని వేడుక చూస్తున్నారు.

నేను మళ్ళీ ఇంజన్‌ను స్టార్ట్ చేసి కారుని వెనక్కునడిపాను నాముందున్న అద్దంలో చూస్తే. ఆ గుంపుగుండా ప్రాణభీతితో చెల్లాచెదరవడం కనుపించింది.

మా తోటనుండి వెనక్కునడిపి. ఎడమకుత్రిప్పి ఆగాను. అరె! ఇదేమిటి ఇక్కడోతోట వుంది!

ఆ అదేవంగతి. నేను కంగెకు అడ్డంగా పడి ఎదురింటివారి తోటలోకి వచ్చానన్న మాట. మళ్ళీబయలుదేరి, తిన్నగా వీధిలోకిచేరి, అక్కడినుండి ట్రాములైను వెంబడిపడి వంతెన వేపుమాంచి, వేగంతో పోనివ్వసాగాను. వ్యవసాయ కళాశాల విద్యార్థులు అంత హడావిడిగా పరుగెడుతున్నారేమిటి? తరగతులకు పైమయిపోయింది కాబోలు!

వంతెనదాటి లోలివార్డువైపు వెళ్ళసాగాను. అక్కడ ముగ్గురు పోలీసులు ఎదురయ్యారు, చేస్తుకులు చేశాను.

వారిలో ఒక రడిగారు "అయినా రోడ్డుపక్కన పేవ్ మెంట్ మీద నడుపుతున్నావేమిటి కారునూ?"

"ఎందుకంటే రోడ్డుమీదకన్న పేవ్ మెంటుమీద పాదచారులు తక్కువగనుకా—" అన్నాను.

"మీరు మూసేసిన వీధిలోకి ఎందుకు వచ్చారు?"

"ఏమిటి-మూసేసిన వీధా? అయితే ఆ ట్రామ్‌బండి ఎలాపోతూంది అంటా? ఏమిటి మీఉద్దేశ్యం ట్రాము డ్రైవర్లయితే ఎటుపడితే అటు పోవచ్చునుగాని మాబోటి పూఫర్లు—?

"మీరు పూఫరా....పరిసరి"

వాళ్ళు నాకు నమస్కరించి వెళ్ళిపోయారు.

నేను లొలివార్డుమీదుగా క్రాసింగ్‌ను చేరుకున్నాను. అక్కడ బస్సులు ట్రాలీలు, కార్లు లారీలు లెక్కలేనన్ని మంది పాదచారులు గుంపుగూడున్నారు. అసమూహం మధ్యలోకి ఎలాగయితేనేం జొరబడి—కారుకూపి ఒక డ్రైవరు నడిగాను— "ఏమిటిభాయ్— వంజరుగుతూంది?"

"బ్లీజ్—పోఫియారేస్ జరుగుతూంది" అన్నాడతడు—నా ధూళినిండిన, రిజిస్ట్రేషన్‌కు వెళుతున్న కారునుచూచి.

ఒక పోలీసుకార్లు ఎదుట నిలబడి అరిచాడు— "మేము జవాన్ని తొలగమని మీకు దారినిస్తాము. మీరు తక్షణం వెళ్ళిపోతే మళ్ళీ మూసివేస్తాం— బాల్కీంకన్నె నిముషాలలో వస్తున్నారు.

పరే. దారి ఏర్పడింది. అందరూ వెళ్ళారు, నేను తొంరగా బయలు దేరాను.

కాని వంజరిగిందనుకున్నారు, పరిగ్గా అక్కడే—దారిమధ్యన ఆగిపోయింది నా కారు. ఇంజన్ పిచ్చికుక్కలా అరుస్తూంది కాని కారుమాత్రం అంగుళమైనా కదలలేదు. ఏమిటేమిటోలాగాను. కొట్టాను, తొక్కాను. ఉహు, లాభంలేకపోయింది, అన్ని కార్లూ ప్రక్కకు తొలగిపోయాయి. దారి మూసేస్తున్నారు. కాని నేను మాత్రం నడిరోడ్డుమీద వుండిపోయాను. ఒక అరడజనుమంది పోలీసులు నా కిటికీ వద్ద నిల్చుని చేతులు విసురుతూ గద్దించసాగారు. చూస్తున్న జనమంతా రుమాళ్ళు ఆడిస్తూ హర్షధ్వానాలు చేయసాగారు. ఒక పోలీసు బల్గేరియా హోటలువైపు వేలు చూపించాడు. రేసులో పాల్గొనే కారు అతివేగంతో బయలు దేరడం కనబడింది ఇంకేముంది నేను వచ్చుడి అయిపోయాను అనుకున్నా నొకక్షణం.

మరుక్షణం నాకారు గాలిలో తేలింది ఇరవై మంది బలిష్టులు దానిని అలా మోసేశారు. కాస్సేపు తర్వాత నన్ను నాకారునూ విశ్వవిద్యాలయం గుమ్మం దగ్గర పడేశారు.

అపుడు ఇంజన్ కదలసాగింది. ముందు దీపాలు వెలగసాగాయి. అవమానంతో భూమిలోకి కుంగిపోవడానికి సిద్ధంగా వున్నాను నేను.

నాకారును మోసిన వాళ్ళప్పుడే ఆరేసును చూడడానికి వెళ్ళిపోయారు

సిగరెట్టు వెల్గించి. కాస్త పర్దుకుని ఆలోచించాను, నా కళ్ళు మళ్ళీ ఇటు వచ్చేలోగా వెళ్ళిపోవడంకన్న ఉత్తమమైన పనిలేదు. అపనే చేశాను.

ఇది జరిగి మూడేళ్ళయింది. ఆ అవమాన భారం కొంత సడలింది. కనుకనే ఈకథను మీకు చెప్పాను మరి.

ప్రాయశ్చిత్తం

(1వ పేజీ తరువాయి)

తవద్దూ:"

పరిస్థితుల ప్రాబల్యంవల్ల ఆమెబలవంతంగా తప్పటడుగులు వేసింది. వూబిలో పొరపాటున కాలుపడుతత మాత్రాన కాలునరికేస్తామా? శుద్ధి చెయ్యాలి. జరిగిన పొరపాటుకు స్వామీజీ అంగీకరిస్తే ప్రాయశ్చిత్తంగా సీతనుభార్యగా స్వీకరించటమే మార్గమనిపిస్తున్నది. సంస్కారవంతుడైన ఆమెకుమారుడు కూడా యీవిషయం కాదనడనుకుంటాను."

"అయితే స్వామీజీదిన్నుడే"

"యింతకు స్వామీజీఎవరు తాతగారూ?"

"ఆస్వామీజీ పేరు చలపతిరావు"

"ఆ! మీరా...." ఆశ్చర్యపోయాడు హిమవంతబాబు.

తడంఆగి హిమవంతబాబే అన్నాడు "తాతగారూ ఆరుకేమీరంత ఖోశ అనుభవిస్తున్నారు. ఆ అబలకు అన్యాయం జరిగిందని కుమిలిపోతున్నారు. పశ్చాత్తాపతో వీరు మాలిన్యంరహితులయ్యారు చెసినతప్పుకు నిష్కృతికోసం వెతకటంకంటే సుహృద్భావం పదీలేదు మీరు ఆమెను మీ కుమారుణ్ణి అర్థించండి. వారుమిమ్మల్ని అర్థం చేసుకోకపోరు. యింతకిఆమె యిప్పుడెక్కడుంది!"

"ఇక్కడే దగ్గర్లో వెంకటాపురం అనే గ్రామంలో"

"అవును ఆ మెను మీ రెప్పుడు చూశారు?"

"నిన్న....నీకు మినపసున్నుండలు తీసుకొచ్చినప్పుడు"

హిమవంతబాబు ఊహించని యీ సంఘటనకు విచలితుడై పోయాడు ఏమాట్లాడాలో తోచలేదు.

చలపతిరావుగారి కళ్ళల్లోకి లోతుగా చూశాడు. ఆయన నిజబేతాలు హిమవంతబాబుపై ఆప్యాయతను, అనురాగాన్ని కురిపించాయి. ఆకళ్ళల్లో మౌనం, ద్రోహం కనిపించలేదు. హిమవంతబాబుకు. భార్యను, కుమారుడ్ని ఎప్పుడు దగ్గరకు తీసుకుంటామానే ఆదుర్దాగోచరించింది అంతాలర్థమైంది వార్తాక్యంలో ఆయన్ని యింకా కాదనేదనకు గురిచేయటం న్యాయం కాదనిపించింది హిమవంతబాబుకు. అందుకే అన్నాడు.

"సాన్న....రండి అమ్మదగ్గరకెడదాం"

చలపతిరావుగారికి ఆనందం ముంచుకొచ్చింది"

అయితేనన్ను క్షమిస్తున్నావుకదూ" అనిమాత్రం అన్నారు కొడుకును గట్టిగా కౌగలి చుకుంటూ.

ఇతర గ్రహాలపై జీవజాలం

(1వ పేజీ తరువాయి)

నుంచి మనుగడ్డలు వచ్చి పడినట్లు చారిత్రిక సాక్ష్యంవుంది. దళసరి మంచు గెడ్డల పొర జీవపదార్థాన్ని, మైక్రోబులను. సూక్ష్మ జీవులను కాపాడతాయి ఈపని రోదసిలోనూ జరవచ్చు. గ్రహాల ఉపరితలాల మీదా జరగవచ్చు. సూర్య కుటుంబంలోని గ్రహాల మధ్య జీవపదార్థి మార్పిడికి తోక చుక్కలు ఉల్కలు ఒక సాధనంగా ఉండవచ్చు.

భూగోళం మీద వున్న అన్ని రకాల జీవ రూపాలూ ఇతర గ్రహాల ఇప్పుడున్న లేక ఒకప్పుడు వుండిన ప్రాణుల రూపాలను పోలి వుండడానికి ఎక్కువ అవకాశం వుంది ఈ జీవుల పరిణామంలో ఏదో ఒక దశ ఇప్పుడు చంద్రమండలం లోనూ, అంగారకుని లోనూ బుధుని లోనూ వుండి వుండాలి. ఇతర పెద్ద గ్రహాలలోనూ, వాటి ఉప గ్రహాలలోనూ అతి సూక్ష్మ జీవులుండవచ్చు.

ఖగోళపదార్థాల పరిశీలకుల దృష్టిని శుక్రుని మీది పరిస్థితులు ప్రత్యేకించి ఆకర్షిస్తాయి. శుక్రుని ఉపరితలం మీద కొన్ని చోట్ల ఉష్ణోగ్రత చాలా తక్కువగా వుంటున్నప్పటికీ, తీవ్రమైనవాతావరణ మార్పులు జరుగుతున్నప్పటికీ అక్కడ ఉన్న తరూపం చెందిన ప్రాణులు వుండి వుండాలి. శుక్ర గ్రహం మీద ప్రాణులు, భూగోళం మీద ప్రాణులు అభివృద్ధి చెందిన విధంగానే అభివృద్ధి చేందివుండాలి. కొవేలసంవత్సరాల క్రితం శుక్ర గ్రహంమీద పెద్ద ఎత్తున సంభవించిన మార్పులు అక్కడి ప్రాణుల అభివృద్ధిని చాలవరకు నిరోధించి వుండవచ్చు. కాని, అది అక్కడి ప్రాణులన్నిటి నీ నాశనం గావించి వుండవు. భూగోళం మీద జరిగిన సంఘటనలనే అందుకు ఉదాహరణలుగా పేర్కొనవచ్చు. కాల క్రమంలో భూగోళం మీద కూడ అనేక అగ్ని పర్వతపు ప్రేలుళ్లు సంభవించాయి కాని వాటి మూలంగా భూగోళం మీది ప్రాణులన్ని నాశనం కాలేదు. కొత్త పరిస్థితులకు పరిణామాలకు అలవాటు పడగల అద్భుతమైన శక్తి ప్రాణులకు వుంది. దాని మూలంగా భూగోళం మీద అవిరతంత అభివృద్ధి చెందాయి. శుక్ర గ్రహం చుట్టూ దట్టమైన మబ్బు తెరలు వుండటం మూలంగా అక్కడ ప్రాణులున్నాయని చెప్పగల ప్రత్యక్ష సాక్ష్యం మనకు లభించడం లేదు.

ఉద్భిజ్జ ప్రపంచంలోనూ, జంతు ప్రపంచంలోనూ నేడున్న అసంఖ్యాకమైన రకాలకూ, గ్రహాల మధ్య తోక చుక్కల ద్వారా మార్పిడి అవుతున్న జీవ పదార్థానికి కొంత వరకు సంబంధం వుందని భావించబడుతోంది. భవిష్యత్తులో మన అంతరిక్ష యాత్రికులు ఇతర గ్రహాల మీద కూడా భూగోళం మీద వున్న మాదిరి ప్రాణులనే చూడవచ్చు.

(సౌజన్యం)

మహత్తర అక్టోబర్ సోషలిస్టు విప్లవం

విజయవంతమైన వెనుకెంటనే రష్యాలో ఆర్థికంగా తీసుకొనబడిన తొలి చర్యలలో ఒకటి బ్యాంకుల జాతీయకరణం. ఈ బ్యాంకుల జాతీయకరణ చట్టాన్ని మహోపురుషుడు లెనిన్ రూపొందించి పెట్టారు దీనితో బ్యాంకింగ్ వ్యవస్థపైన ప్రభుత్వానిదే గుత్తాధికారమైంది దేశంలోని బ్యాంకులన్నింటినీ ప్రజా బ్యాంకుక్రింద ఏకీకృతంచేసి, వాటిని సంఘటితం చెయ్యబడ్డది. దీనితో బ్యాంకులన్నీ ప్రజాపరమై, ప్రభుత్వం ఈ అత్యద్భుత ధనపరిగణనలెక్కచూపే, నియంత్రణ సాధనమైన బ్యాంకింగ్ వ్యవస్థను, విస్తృతంగా, ఫలప్రదంగా వినియోగించుకొనటానికి అవకాశం లభించింది. ఆర్థిక వ్యవస్థలో సోషలిస్టు పరివర్తన రావటానికి, ప్రజా సంక్షేమ రంగంలో అభివృద్ధిని సాధించటానికి యిది దోహదంచేసే ప్రయోజనకారి అయింది

బ్యాంకుల జాతీయకరణ శ్రామిక ప్రజా ప్రయోజనాలకు. బ్యాంకులలో సొమ్మును ఉంచుకొనే వారి ప్రయోజనాలకు అడ్డంకి కాలేదు. బ్యాంకులలో డబ్బు పెట్టుకొన్న డిపాజిటరు దానిని తమ అభిమతానుసారం తిరిగి తీసుకొని సేవింగ్స్ బ్యాంకులలో నిలువచేసుకొనే అధికారాన్ని పొందారు.

ప్రైవేటు బ్యాంకుల పేరుమొతాలు ప్రభుత్వ పరమైనాయి. ఆ బ్యాంకుల వస్తువులువలు కూడా రద్దయినాయి ఇందుకు ఏ విధమైన నష్టపరిహారపు చెల్లింపులకు తావివ్వలేదు ఎందుచేతనంటే రష్యన్ విదేశ బూర్జువాలు సంపన్నులైన భూస్వాములు ప్రాబల్యం పూర్తిగా పడిపోయింది. లక్షోపలక్షల మంది శ్రామిక ప్రజలకు మునుపటి ఆ భూస్వాముల దోపిడినుంచి విముక్తిలభించింది. ఆసంపన్నులకు, గుత్త పెట్టుబడిదారులకు, పెట్టుబడులను తమ గొప్పిటలో వుంచుకొని, వాటిని తమ అభిమతానుసారం పంపకంచేస్తూ మార్పిడి చేస్తూ సాహసించి అనిశ్చితమైన స్పెక్యులేషన్ వ్యాపారాలనుచేస్తూ లాభాలను పొందే అవకాశంలేకుండా పోయింది

ఈ బ్యాంకుల జాతీయకరణంద్వారా ప్రభుత్వం పరిశ్రమల వ్యాపార ప్రయోజనాలు పెట్టుబడులను ఏకకాలంలోనియంత్రించి, సక్రమంగా వాటినినిర్వహణలో పెట్టగలిగింది. అప్పటిలో సోవియటు రష్యాలో ఈ ప్రయోజనాలు పెట్టుబడికి శక్తివంతమైన స్థానాన్ని ఆక్రమించుకొనే ఉన్నది. పెట్టుబడిదారీ సంస్థలను ప్రభావితం చెయ్యటానికి. రుణ వ్యవస్థను. సగదు చెల్లింపు పద్ధతిని క్రమబద్ధంచేసి అనుకూల పరిస్థితులను సృష్టించుకొనవలసి వచ్చింది.

ఈ బ్యాంకుల జాతీయకరణం. అంతర్జాతీయ సామ్రాజ్యవాదంపైన కూడా పెద్ద దెబ్బతీసింది రష్యాలో జాయింటు స్టాక్ బ్యాంకులు, అదివరలో, ఆ అంతర్జాతీయ సామ్రాజ్యవాదానికి పెద్ద అండగా ఉంటూ వచ్చాయి. రష్యన్ బ్యాంకులలో విదేశ పెట్టుబడులు పెట్టబడరాదని. తద్వారా రష్యన్ ప్రజలను దోచుకొని పెద్ద పెద్ద లాభాలను గడించుకొనటానికి అస్కారం లేదని సోవియటు ప్రభుత్వం స్పష్టపరచి. విదేశ పెట్టుబడులపై పెద్ద ఆంక్షను విధించింది ఈ బ్యాంకుల జాతీయకరణంవల్ల విదేశ పెట్టుబడుల దోపిడినుంచికూడా రష్యన్ ప్రజలకు విముక్తి లభించింది. ఇంత

బ్యాంకుల జాతీయకరణ

మాత్రంతో బ్యాంకుల జాతీయకరణ ప్రాధాన్యాన్నంతటిని నిరర్థకీకరించినట్టు కాదు. బ్యాంకులు ప్రజాపరం చెయ్యబడటం వాటిపై ప్రభుత్వాధిపత్యం చెలకొనటానికి పునాది అయింది. బృహత్తరమైన బ్యాంకింగ్ వ్యవస్థను. అర్థికాభివృద్ధికి. ప్రజా జీవిత ప్రమాణాలలో ఉన్నతిని సాధించటానికి పెద్ద ఎత్తున కృషి చెయ్యగలిగింది.

దేశవ్యాప్తంగా శాఖోపశాఖలతో ఒక పెద్ద బ్యాంకింగ్ వ్యవస్థ, సుసంఘటితంగా పనిచెయ్యసాగింది. వివిధ సంస్థలకు అండదండ అయింది. బ్యాంకులు వేటికవి చెదురు చెదురుగా వుంటూ పరస్పరం పోటీపడుతుండే దుస్థితికూడా తప్పిపోయింది. ప్రజాపయోగకతలను పరిపూర్తిచేసే హేతుబద్ధమైన ఒక చక్రాన్ని సుదృఢమైన బ్యాంకింగ్ వ్యవస్థ అవతరించింది

బ్యాంకులు. ఆ బ్యాంకుల యిచ్చిపుచ్చుకోవడాలవల్ల వచ్చే ఆదాయాలు ప్రభుత్వాధీనం కావటంవల్ల; ఒకనాటి వెనుకబడిన వ్యవసాయ దేశాన్ని. అత్యున్నతంగా అభివృద్ధి చెందిన పారిశ్రామిక దేశంగా పరివర్తింపజేసుకొనటానికి సోషలిస్టు పారిశ్రామీకరణానికి తోడ్పడటానికి ప్రభుత్వానికి ఎంతో వీలుకలిగింది ప్రభుత్వపు బడ్జెట్ నిధులద్వారానే గాకుండా సోవియట్ బ్యాంకింగ్ రుణ వ్యవస్థ ద్వారా సైతం ప్రభుత్వం. భారీ పరిశ్రమాభివృద్ధికి పథకబద్ధంగా ద్రవ్య సహకారాన్ని సమకూర్చి పెట్టగలుగుతున్నది. ప్రభుత్వ బడ్జెట్‌లో కొత్త పెట్టుబడి నిర్మాణానికావశ్యకమయ్యే ద్రవ్యసేకరణ ఈ బ్యాంకుల ద్వారానే కొనసాగించబడుతున్నది. పెట్టుబడి నిర్మాణంపైన ఆర్థిక నియంత్రణను, పూర్తిగా. సమర్థవంతంగా కొనసాగించుకొనటానికి ప్రభుత్వానికి ఈ బ్యాంకింగ్ వ్యవస్థే గట్టి సాధన అయింది. ఆర్థిక సాధనాలన్నింటినీ కూడగట్టి, అవి సమర్థవంతంగా క్యాపిటల్ పెట్టుబడులకు వినియోగపడేట్టు తోడ్పడుతున్నది ఈ బ్యాంకింగ్ వ్యవస్థే.

ప్రస్తుతం దేశవ్యాప్తంగా సాధించబడుతున్న మహత్తర విజ్ఞానశాస్త్ర సాంకేతిక విప్లవానికి ప్రభుత్వం పోషకంగా బ్యాంకుల ద్వారానే ద్రవ్య సాహాయం చేస్తున్నది నూతన సంస్థల నిర్మాణ వ్యయాలలో దాదాపు 50 శాతం మేరకు పునర్నిర్మాణ ఖర్చులు నూటికి నూరుపాళ్ళు ఆధునికోపకరణముల స్థాపనకు ఆ సంస్థలకయ్యే వ్యయాల మొత్తాలకు. బ్యాంకు రుణ రూపంలో ద్రవ్యాన్ని సమకూర్చి పెడుతున్నది బడ్జెట్ లో ముదింపు చెయ్యబడే క్యాపిటల్ పెట్టుబడులకు కావలసిన మొత్తాలు కూడా ఈ బ్యాంకింగ్ వ్యవస్థలోనే కేంద్రీకృతం చెయ్యబడుతున్నాయి.

సోవియట్ ప్రభుత్వపు తొలి సంవత్సరాలనుండే స్టేట్ బ్యాంకు ద్వారా వ్యవసాయ రంగానికి పెద్ద ఎత్తున ద్రవ్య సహకారమివ్వటం జరుగుతున్నది. వ్యక్తిగత వ్యవసాయి దారులు ఉంటూ వచ్చినందున, ఆ వేద రైతులకు రుణ సహకారాన్ని యివ్వటానికి సోషలిస్టు ప్రభుత్వం రుణ సహకార సంఘాలు బలపరిచింది ఆ రుణ సహకార సంఘాలకు స్టేట్ బ్యాంక్, పెద్దపెద్ద మొత్తాలను ఒక క్రమాన యిస్తూ సహాయపడుతూ వచ్చింది.

సమిష్టి క్షేత్రీకరణం ఉద్రుతస్థాయిని అందుకొనడంతో క్షేత్ర వ్యవసాయానికి పెద్ద ఎత్తున రుణ సహకారం మివ్వవలసి వచ్చింది మొదటిపంచవర్ష ప్రణాళిక కాలంలోనే వ్యవసాయ రంగానికి 2 600 మిలియన్ల రూబుళ్ళ రుణ సహకారమివ్వబడ్డది. రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో ఆ మొత్తం 3.000 మిలియన్ల రూబుళ్ళ మేరనందుకొన్నది సమిష్టి క్షేత్రీకరణ ప్రగతికి యిది దోహదకారి కావటంతో ఆ ఉద్యమం, 1935 కల్లా పరిపూర్తి అయింది.

ఈ బ్యాంకింగ్ వ్యవస్థ ద్వారా సోవియట్ ప్రభుత్వం, ప్రభుత్వ క్షేత్రాలకు. సహకార వ్యవసాయ సంస్థలకు. సమిష్టి క్షేత్రాలకు ప్రస్తుతం పెద్ద ఎత్తున రుణ సహాయం చేస్తున్నది. యంత్రాలను, రసాయన ఎరువులను ఖరీదు చేయడానికి, ఉత్పాదక శిఖరాల నిర్మాణానికి. భూమిని అభివృద్ధి పరచుకొనడానికి వర్తమాన ఉత్పాదకాశక్యకదలను వెరపెర్చుకొనడానికి, సమిష్టి క్షేత్రదారులు చేసిన పనికి ప్రతిఫలాల చెల్లింపులకు ఆ సంస్థలు ఆ మొత్తాలను వినియోగించుకొంటున్నాయి.

వస్తు సామాగ్రి ఉత్పత్తిని అధికం చెయ్యటానికి బ్యాంకయిచ్చే ఈరుణ సహకారం చాలావరకు ఉపయోగపడుతున్నది. ప్రభుత్వ సహకార వాణిజ్యంలో చేలామణి అవుతున్న పెట్టుబడిలో 70శాతం, స్టేట్ బ్యాంకు రుణ రూపంలో సమకూర్చి పెట్టినదే.

ఈ నాడు, సోవియట్ దేశ బ్యాంకింగ్ వ్యవస్థకు పునాదిగా ఉన్నదిస్టేట్ బ్యాంక్, డబ్బు మొత్తం దీనిద్వారానే విడుదల అవుతున్నది. జాతీయ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన స్వల్పకాల రుణ వ్యవస్థీకరణ యావత్తూ యీ స్టేట్ బ్యాంక్ లోనే కేంద్రీకృతమై ఉన్నది: దేశపుడబ్బు లెక్కకు సగదు విడుదలకూ అదేకూడాలి స్థానంగా వ్యవహరిస్తున్నది. ఈ స్టేట్ బ్యాంకు. ఈ నాడు దేశవ్యాప్తంగా 4 011 శాఖలతో విస్తృతంగా పనిచేస్తున్నది. ఈ శాఖలు గాక ఈ బ్యాంక్ పర్యవేక్షణ క్రింద 73 715 సేవింగ్స్ బ్యాంకులు పనిచేస్తున్నాయి

సోవియట్ దేశపు బ్యాంకింగ్ వ్యవస్థకు రెండవదన్న కన్ స్ట్రక్షన్ బ్యాంకు ఈ బ్యాంకు, క్యాపిటల్ పెట్టుబడులను సమకూర్చిపెట్టటానికి ఉద్దేశితమైనది. ఈ కన్ స్ట్రక్షన్ బ్యాంకుకు, నిర్మాణకార్యక్రమాలను పెద్దఎత్తున కొనసాగించే నగరాలలో 448 శాఖలున్నాయి. కన్ స్ట్రక్షన్ బ్యాంకు శాఖలు లేని చోట్ల అక్కడ్యాంకు వ్యవహారాలను స్టేట్ బ్యాంక్ శాఖలే నిర్వహిస్తుంటాయి. ఈ విధంగా బ్యాంకింగ్ సంస్థలు తనవులను చక్కగా పంపిణీచేసుకొంటూ వ్యవహరించే యీ మాత్రంవల్ల, నిబ్బంది మూలాన ఆ సంస్థలకయ్యే ఖర్చులు పొదుపు అవుతున్నాయి.

సోవియట్ దేశపు బ్యాంకింగ్ వ్యవస్థకు మూడవలింకు, స్పెషల్ స్టోర్గ్ బ్యాంక్, ఇదివిదేశ వాణిజ్యానికి సంబంధించినది. ఇతర దేశాలతోటి సోవియట్ దేశానికి గల ఆర్థిక సంబంధాలకు అవశ్యకమయ్యే ద్రవ్యాన్ని ఆస్పెషల్ స్టోర్గ్ బ్యాంక్ సమకూర్చి పెడుతుంది.

బ్యాంకుల జాతీయకరణంవల్ల, బ్యాంకులుపరస్పరం సంస్థలకు అప్పులు, పెడుతూ. వివిధంగా వస్తురూపంలో సహాయమిచ్చే పద్ధతిరద్దు చెయ్యబడ్డది. దీనివల్ల జాతీయ ఆర్థికవ్యవస్థకు కావలసిన మొత్తాలపంపిణీని పరకబద్ధంగా. ఏకముఖంగా కొనసాగించ వీలుకలిగింది సంస్థలు. అనిచిన్నవైనా, పెద్దవైనా. అవి ఏభాగానికి చెందినవైనా దేశమంతటా ఒకేవిధంగా రుణసహకారాన్ని పొందుతున్నాయి. ప్రభుత్వ సహకార ఉత్పాదక సంస్థలు. వాణిజ్య సంస్థలు ప్రత్యక్షంగా బ్యాంకులద్వారా రుణాలను పొందుతాయి. జాతీయ వ్యవస్థకు కావలసిన నిధులన్నింటిని ఒకచోటచేర్చి అనిధులనుండి రుణ సహకార మివ్వటానికి వాటిని, ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి పథకి కృతంగా వినియోగించటానికి ప్రజాజీవిత ప్రమాణాలను మెరుగు పరచటానికి ఉపయోగించటానికి వీలయింది. జాతీయ ఆర్థిక ప్రణాళికలను ఆధారం చేసుకొని, ప్రభుత్వం రుణ ప్రధాన ప్రణాళికలను అమోదించి. వాటిని మంజూరు చేస్తుంది ఈ పథకాలనుబట్టి బ్యాంకులు, ఆర్థిక వ్యవస్థకు చెందిన వివిధ శాఖలకు రుణ సహాయం చెస్తుంటాయి, ఆ రుణాలపైన విధించవలసిన వడ్డీ రేట్లను కూడా ప్రభుత్వమే నిర్ణయిస్తుంది.

బ్యాంకులు ప్రభుత్వాధి పత్యంక్రింద ఉన్నప్పుడే బ్యాంకింగ్ వ్యవస్థను పథకబద్ధంగా. ప్రయోజనాత్మకంగా వినియోగించుకొన వీలవుతుంది. సాంఘికోత్పాదన సంతటినీ లెక్క చూచుకొనటానికి, పంపకం చెయ్యటానికి యిది గురుతర సాధనగా వినియోగపడుతుంది.

గ్రామీణ పట్టణ జీవనవ్యయ ప్రమాణాలలో తేడా తొలగింపు

పట్టణాలకూ, గ్రామాలకూ మధ్య నున్న వ్యత్యాసాన్ని, శారీరక శ్రమకూ మానసిక శ్రమకూ మధ్య నున్న వ్యత్యాసాన్ని తొలగించడమనేది సోషలిస్టు సమాజాన్ని నిర్మించడం. సోషలిస్టు సామాజిక సంబంధాలకు రూపురేఖలు దిద్దడం అనే సమస్యలో ఒక భాగం.

పట్టణాలకూ, గ్రామాలకూ మధ్య తీరని వ్యత్యాసం వుండటమనేది పెట్టుబడిదారీ వ్యవస్థ యొక్క ప్రత్యేకలక్షణం. కొన్ని శతాబ్దాలుగా యీ వ్యత్యాసం పెరిగింది. పెట్టుబడిదారీ విధానంలో పట్టణాలు గ్రామీణ ప్రాంతాలను దోచుకుంటాయి. దాని మూలంగా ఆర్థిక.

ఈవారం గ్రహబలం

12-2-1967 నుండి 18-2-1967 వరకు

రచన, ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ అస్ట్రాలజీ, చిక్కడపల్లి మెయిన్ రోడ్, హైదరాబాద్-20 ఫోన్. 38115

మేషం

(అశ్వని, భరణి కృత్తిక 1)

ఈ వారంలో మీ కుటుంబ వాతావరణం మీకెంతో ఆనందోత్సాహాలను అందజేయగల్గుతుందని చెప్పవచ్చును. ఈ వారపు ద్వితీయార్ధ భాగంలో మీ యింటికి అతిథులు విచ్చేయుటము) మీరు వారిని ఎంతో ఆదరించి వారి అభిమానాన్ని చూరగొనటమూ జరుగగలవు మీ బంధు మిత్రుల్ని మీ కుటుంబ మందలి వ్యక్తులూ, మీరు తలపెట్టిన కార్యకలాపాలన్నింటిలోనూ మీకు చేదోడు, వాదోడుగా ఉండగల్గుతారు ఈ వారపు ద్వితీయార్ధ భాగం మీకు అనేకవిధాల లాభదాయకంగా ఉంటుందని చెప్పగల వీలున్నది. ప్రస్తుతకాలం మీకు చాలా అనుకూలమైనదేనని చెప్పడంలో సందేహంలేదు. మీరీవారమంతా ఉన్నత స్థాయిగల వ్యక్తులతో కలసి మెలసి తిరుగుతూ వారినుంచి మెప్పులను పొందగల్గుతారు. మీ ఆరోగ్యం ఈ వారంలో చాలా సంతృప్తికరంగా ఉంటూ మిమ్మల్ని అన్నివిధాల సౌఖ్యాలనూ అనుభవింప జేయగల్గుతుంది. మీకు బాకీ ఉన్న వారు యీ వారపు ద్వితీయార్ధభాగంలో తప్పక బాకీని మీకు చెల్లించగల్గుతారు ఈ వారంలో మీ వ్యాపారమూ, స్పెక్యులేషనూ. మీకు ఎక్కువ లాభాలను సాధించిపెట్ట గలరు. అధిక ధనవ్యయం తప్పక పొయినప్పటికీ మీ నిలువలు ఈ వారంలో వృద్ధి చెందుతాయనే చెప్పగల వీలున్నది. కోర్టుకు సంబంధించిన విషయాలలో విజయంమీదే అవుతుంది.

వృషభం

కృత్తిక 2,3,4, రోహిణి, మృగశిర 1,2

మీ ఆర్థిక స్థితినిగూర్చి మీరీవారంలో ఏమాత్రమూ చింతించవలసిన పని లేదు. ఈ వారపు ప్రథమార్థ భాగంలో మీ చేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందుతుంది కాని. మీరు తప్పనిసరిగా అధికమైన మొత్తాలలో వ్యయపరంగా చేయవలసిన అవసరం ఉండడంచేత మీ నిలువలు వృద్ధి చెందే సావకాశం మాత్రం ఉండకపోవచ్చును. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలలో త్వరితమైన అభివృద్ధి సాధింపబడగలదు, స్పెక్యూలేషనూ కోర్టుకు సంబంధించిన విషయాలు కొంతయినా మీకు విజయాన్ని సాధించిపెట్టగల్గుతాయి. ఈ వారపు ప్రథమార్థభాగంలో మీ కుటుంబవాతావరణం మీకు మనశ్శాంతిని అందజేయగలదిగానే వుంటుంది. కాని ద్వితీయార్థ భాగంలో మాత్రం మీ పిల్లల ఆరోగ్యంలో లోపం కారణంగా మీరు కొంత ఆందోళన చెందటం జరుగవచ్చు. మీరు కొంత కాలంగా ప్రయత్నిస్తున్న పనులు ఈ వారంలో మీకు విజయాన్ని సాధించిపెట్ట గలసావకాశం వుంది. మీకు వ్యతిరేకమైన వాతావరణం ఎంత బలంగా ఉన్నట్టుకనబడినా అంత్యాన పరిస్థితులు మారుమారై విజయంమీదే అవుతుంది. మీ ఆరోగ్యం ఈవారంలో చాలా సంతృప్తికరంగావేవుంటుంది. కాని మీరీవారంలో ఎవ్వరితో ఏ విధమైన సంప్రతింపులు జరిపినా చాలా జాగ్రత్త వహించి యుండటమే అవసరం.

మిధునం

(మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1,2,3)

ఈవారంలో మీరేవిషయంలో ప్రత్యేకంగా సాధించగలిగినదేమీ లేకపోయినా మీరుచాలా ఉత్సాహం వంతంగానూ, చలాకీగానూ కనబడుతారు, మీరుమంచి వారియొక్క అభివృద్ధికై సర్వవిధాల కృషిచేయటమూ, తత్ఫలితంగా వారి నుంచి మీకు ఆశీర్వాదములూ, ఆదరాభిమానాలూ లభించటమూ కారణం కావచ్చు. మీఆరోగ్యం ఈవారంలో సంతృప్తికరంగానే ఉంటుంది. యింటా బయటా, మీరునిర్వహించవలసిన కార్యతలు అనేకంగాఉన్నప్పటికీ బహుమేధావంతులైనవారితోనూ, అమాయకులైనా పిల్లవారితోనూ. అనేకవిధాల సంభాషణలో కాలంగడుపుతూ ఆనందాన్ని పొందగల్గటం సూచింపబడుతున్నది. ఈవారణంగా మీమనస్సు చాలాఉన్నతమైనట్లు మీరు భావించడం జరుగగలదు. ఆర్థికంగామీకు సామాన్యమైన తృప్తిమాత్రమే లభిస్తుంది. మీరీవారంలో మీ వ్యాపారంద్వారాగానీ, స్పెక్యులేషన్ మూలకంగాని అధికమైన ధనలాభాలు పొందలేకపోవచ్చు. కాని మీరుయితరులకు చెల్లించవలసిన బాకీలు కూడాతగినంతగా లేకపోవడంచేత మీకూ వారంలో ఏమిలోపమనిపించదు. ధనాభావకారణంగా మీకార్యకలాపాలు నిలచిపోవటం మాత్రం జరగదని నిశ్చయంగా చెప్పవచ్చును. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలు అభివృద్ధి కరంగానే సాగిపోతాయి, కోర్టుకు సంబంధించిన విషయాలలో ఏకొంతయినా విజయం కల్గుతుందనే చెప్పగలవీలున్నది

కర్కాటకం

(పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష):-

మీ కుటుంబ వాతావరణం సర్వసాధారణంగా మీకుమనశ్శాంతిని యివ్వగలదిగానే ఉంటుంది. కాని ఏదోకారణంగా మీరీవారపు ప్రథమార్థభాగంలో కొంతచికాకును పొందకతప్పకపోవచ్చును. కాని తృతీయార్ధభాగంలో మీ గృహంలో సంతోషకరమైన వాతావరణాన్ని చూడగల్గుతారు. మీమిత్రులు ఈ వారంలోమీకు అనేకవిధాల సహాయపడగల్గుతారని చెప్పగల వీలున్నది. మీరీవారపు ప్రథమార్థభాగంలో అధికమైన ఖర్చులు చేయవలసి యుండటమూ కాని దానికి అవసరమైన మీకువివిధముగానూ అందేఅవకాశం లేక పోవటమూ మీకుసమస్యలో కొంత ఆందోళనమకల్గింతచ్చును. కాని ద్వితీయార్ధభాగంలో మీ చేతికి మీకవసరమైన డబ్బుఅంది మీ యిబ్బందులన్నీ తీరిపోగల్గుతాయి మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలలో సామాన్యమైన అభివృద్ధి మాత్రమే సాధింపబడగల్గుతుంది. కోర్టుకుసంబంధించిన విషయాలూ, స్పెక్యులేషనూ ద్వితీయార్ధభాగంలో కొంతయినా మీకు విజయాన్ని సాధించిపెట్టగల్గుతాయని చెప్పవచ్చు మీరీవారపు ప్రథమార్థభాగంలో ఎవ్వరితో ఏవిధమైన సంప్రదింపులుజరిపినా చాలాజాగ్రత్త వహించి యుండటమే అవసరం ఈ సమయంలో మీరెవ్వరితోనైనా తగవులాడ వలసిన అవసరంగాని మీ ఆరోగ్యంలో లోపం కలుగుతూగాని జరుగవచ్చు ద్వితీయార్ధభాగంలో మాత్రం పరిస్థితులు మీకనుకూలంగా మారిమీకార్యకలాపాలలో మీకుకొంతయినా అభివృద్ధిని సాధించి పెట్టగల్గుతాయని చెప్పగలవీలున్నది.

సింహం

(మఘ పుబ్బ ఉత్తర 1)

ఈవారం మీమనస్సుకు అనేకవిధాల ఆందోళనను కల్గించేదిగా ఉండవచ్చు. మీకు అనేకవైపులనుండి వ్యతిరేకవాతావరణాన్ని ఎదుర్కొనవలసిన అవసరం కలుగవచ్చు. మీరు మీ ఆశయసిద్ధికోసం దివారాత్రములు నిర్విరామంగా కృషి చేస్తూ మీకు ఆశించిన ఫలితాన్ని పొందలేకపోవటం జరుగవచ్చు. ఏది ఎలా జరిగిన మీరు నిరుత్సాహ పడనవసరంలేదు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ మెలకువతో ముందడుగు వేయగల్గితే చివరికివిజయం మీదేఅవుతుందని చెప్పటంలో సందేహం ఉండదు. ఈ వారంలో మీరు ధనవ్యయం విషయంలో చాలా జాగరూకత వహించవలసి యుంటుంది. సరిగా ఆలోచించకుండా మీ దగ్గరనున్న డబ్బు ఖర్చుచేయడం జరిగితే మరల అంతడబ్బు మీకీవారంలో మీ చేతికి అందకపోవచ్చు. మీరు ధనాభావకారణంగా కొలది యిబ్బందిని ఎదుర్కొనవలసి యుండటమూ, మీ కార్యకలాపాలను కొన్నిరోజులు వాయిదా వేయటమూ సూచింపబడుతున్నాయి. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలలో ఏవో చిక్కుపరిస్థితులు ఎదురౌతూనే ఉంటాయి. ఈ వారంలో కోర్టుకు సంబంధించిన విషయాలు స్పెక్యులేషనులో లాభదాయకం కాజాలవనే చెప్పాల్సి ఉంది. మీగృహసంబంధమైన బాధ్యతలు కూడా యీ వారంలో అధికం కావటమూ, మీరు నిర్విరామంగా కృషి చేయవలసియుండటంవల్ల అలసిపోయి చికాకుపడటమూ జరుగవచ్చు వారాంతంలో మాత్రం మీ కుటుంబ వాతావరణం మీకు మనశ్శాంతిని ప్రసాదించగల్గుతుంది.

కన్య

(ఉత్తర 2, 3, 4, హస్త చిత్తా, 12)

ప్రస్తుతకాలం మీకు అనుకూలమైనదేనని చెప్పటంలో సందేహంలేదు కాని మీరీవారంలో తలపెట్టిన కార్యకలాపాలు ఈ వారపు ప్రథమార్థ భాగంలో మాత్రమే విజయవంతం కాగల్గుతాయి. మిగిలిన దినాలలో మీకు ఎలాఅటంకాలు ఎదురుకావచ్చు మీ కార్యక్రమాలను తాత్కాలికంగా వాయిదా వేయటం జరుగవచ్చును వీలున్నది. ఏదిఎలాఉన్నా మీకు సంబంధించిన అన్నివిషయాలలోనూ విజయంమీదే అవుతుందని చెప్పటంలో ఏమాత్రమూ సందేహంలేదు మీ ఆరోగ్యం తృప్తికరంగానే ఉంటుంది. మీ ఆర్థిక పరిస్థితి మీకీవారంలో తప్పక సంతృప్తి నీయగలదిగా ఉంటుందని చెప్పగల వీలున్నది. ప్రథమార్థభాగంలో మీ చేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందటమూ తత్కారణంగా మీ నిలవలు ఏకొంతయినా వృద్ధి చెందటంలోనూ చింతపడుతున్నాయి. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలలో త్వరితమైన అభివృద్ధి సాధింపబడ గలదు కోర్టుకు సంబంధించిన విషయాలలో స్పెక్యులేషనూ ఈ వారపు ప్రథమార్థభాగంలో మీకు లాభదాయకం కాజాలవు. మీకుటుంబ వాతావరణం ఈ వారపు ప్రథమార్థభాగంలోతప్పక మీమనస్సులో ఆనందోత్సాహాలను అందియగల్గుతుందని చెప్పవచ్చు ద్వితీయార్థభాగంలో కూడా మీకు అన్ని సౌఖ్యాలూ లభించగల సావకాశం ఉన్నది కాని మీరు మీ కుటుంబ మందలి వ్యక్తులతో గానీ మీ బంధువులతోగాని తగాదాలకు దిగవలసిన పరిస్థితి తప్పక పోవచ్చును. మీ పిల్లల ఆరోగ్యం విషయంలో మీరు తగుశ్రద్ధ వహించవలసి యుంటుంది.

తుల

(చిత్త. 3, 4 స్వాతి విశాఖ 1, 2, 3)

ఈ వారమంతా వాతావరణం మీకు సంతృప్తి నీయగలదిగానే ఉంటుంది. కాని మీరీవారంలో సాధించగలగేదేమీ లేకపోవచ్చు. మీరీవారంలో ఎక్కువ కాలం మీ మిత్రులతో కలసి వినోదంగా కాలక్షేపం చేయగల్గుతారు. ఈవారం మీఆరోగ్యం సంతృప్తికరంగానే ఉంటుందనిచెప్పవచ్చు. కాని మీపిల్లలఆరోగ్యంలో ఈవారం లోపంకలిగే సూచనలే కనపడుతున్నాయి. కాని మీరీ విషయంలో ఎక్కువగా చింతించవలసిన పని యుండదు. మీ బంధుమిత్రులూ, మీ కుటుంబమందలి వ్యక్తులూ మీతో అన్నివిధాలా సహకరిస్తూ మీకు మనశ్శాంతిని కల్గించేందు కేప్రయత్నిస్తారని చెప్పవచ్చు ఈ వారంలో మీ ఆర్థిక పరిస్థితి మీకు చాలా సంతృప్తి నీయగల్గుతుందని చెప్పనవకాశం లేదు. కాని ధనాభావ కారణంగా మీరు యిబ్బందులు పడవలసిన అవసరం మాత్రం కలుగదు. మీరు తలపెట్టిన కార్యకలాపాలు ఈ కారణగా నిలువుదల చేయబడడం జరుగదనే చెప్పవచ్చును. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలలో సామాన్యమైన అభివృద్ధి మాత్రమేసాధింపబడగల్గుతుంది. కోర్టుకు సంబంధించిన విషయాలు స్పెక్యూలేషన్ ఈ వారంలో లాభదాయకం కాజాలవనే చెప్పాల్సి వుంది. సాధ్యమైనంతవరకూ మీరీవారంలో ఎక్కొత్తపనులూ ప్రారంభం చేయడం మంచిదికాదు. అలాగే మీరు ఎవ్వరితో ఏ సంప్రతింపులు జరిపినా చాలా జాగ్రత్త వహించి యుండటమే అవసరం.

వృశ్చికం

(విశాఖ 4, అనురాధ. జ్యేష్ఠ)

మీ ఆర్థిక పరిస్థితినిగూర్చి మీరీవారంలో ఏమాత్రమూ చింతించనలసిన పని లేదు. ఈవారంలో ద్వితీయార్థ భాగంలో మీచేతికి అధికమైన మొత్తాలలో డబ్బుఅందగల్గుతుంది. ప్రథమార్థ భాగంలో మీరుఅధికమైన మొత్తాలలో ధనవ్యయం చేయవలసియున్నప్పటికీ మీరీవారాంతానికి ఏకొంతయినా మిగుల్చుకొన సావకాశంఉంది. మీవృత్తి వ్యాపార. ఉద్యోగాలలో క్రమక్రమంగా అభివృద్ధి సాధింపగల్గుతుంది. కోర్టుకు సంబంధించిన విషయాలూ స్పెక్యులేషనూ, ఈవారపు ద్వితీయార్థ భాగంలో విజయవంతం కాగల్గుతాయి. మీకుటుంబ వాతావరణం సర్వసాధారణంగా మీమనస్సుకు ఆనందాన్ని కలుగజేసేదిగానే ఉండగలదు. కాని ఈ వారంలో మీ కుటుంబ మందలి వ్యక్తుల ఆరోగ్యం అంతగా బాగుండకపోవటంవల్ల మీకు తాత్కాలికంగా ఆందోళన చెందటం తప్పక పోవచ్చును. వారాంతంలో పరిస్థితులన్నీ మీకు అనుకూలమై మీకు హాయినికూర్చుటమూ, మీకేవైనా శుభవార్త అందటమూ సూచింప బడుతున్నాయి. సర్వసాధారణంగా మీకీవారంలో ఆర్థికమైన యిబ్బంది ఏమీ కలుగదనే చెప్పాల్సిఉంది. కాని మీ ఆర్థికపరిస్థితి సంతృప్తికరంగా ఉందని చెప్పగలిగేసావకాశం మాత్రం ఉండకపోవచ్చును. మీ వృత్తి, వ్యాపార ఉద్యోగాలలో సామాన్యమైన అభివృద్ధిమాత్రమే సాధింపబడగలదు. కోర్టుకు సంబంధించినవిషయాలు స్పెక్యులేషనూ ఈ వారంలో లాభదాయకం కాజాలవు.

మకరం

(ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ఠ 1, 2)

మీ ఆర్థిక పరిస్థితి ఈవారంలో మీకు చాలా సంతృప్తి నియగలదిగా ఉంటుందని చెప్పవచ్చు ఈ వారమంతా మీచేతికి అధికమైన మొత్తాలలో డబ్బుఅందుతూండటమూ వారాంతానికిమీనిలువలు తగినంతగా వృద్ధి చెందటమూ మీరు చూడగల్గుతారు. మీవృత్తివ్యాపార, ఉద్యోగాలు అభివృద్ధి కరంగానే సాగుతాయి. కోర్టుకుసంబంధించిన విషయాలు స్పెక్యులేషనూ. ఈ వారపు ప్రథమార్థభాగంలో మాత్రమే మీకువిజయాన్ని సాధించిపెట్టగల్గుతాయి ఈ వారమంతా మీకుటుంబ వాతావరణం మీకు అవసరమైన ఆనందోత్సాహాలను అందజేయగల్గుతుంది. మీ బంధుమిత్రులూ, మీకుటుంబమందలివ్యక్తులూ మీరుతలపెట్టిన కార్యకలాపాలలో మీకు అన్నివిధాల తోడ్పడుతూ మీమనస్సుకు ఆనందాన్ని కల్గించగలరు. మీగృహానికి ఈవారపు ప్రథమార్ధభాగంలో అతిథులు విచ్చేయుటకూ, వారిని మీరుఎంతో గౌరవించి ఆదరించటమూ సూచింపబడుతున్నాయి. సాధ్యమైనంత వరకు మీరీవారంలో తలపెట్టిన కార్యకలాపాలకు ఈ వారపు ప్రథమార్ధభాగంలోనే ముగించివేయ ప్రయత్నించటం మంచిది మిగిలిన దినాలలో ఏదోకారణంగా మీ కార్యకలాపాలకు ఆటంకాలుకలిగి కాతాత్కాలికంగా వాటిని విరమించటం జరుగగల వీలున్నది మీరీవారమంతా ఉన్నత స్థాయిగల వ్యక్తులతో కలసి మెలసి తిరుగుతూ మీ స్థాయనికూడా తగినంత ఉన్నతం నేనుకొనటం జరుగగలదు.

కుంభం

(ధనిష్ఠ. 3,4 శతభిషం. పూర్వాభాద్ర 1. 2. 3)

మీరీవారంలో ఎవ్వరితో ఏ విధమైన సంప్రతింపులు జరిపినా చాలా జాగ్రత్త వహించి యుండడమే అవసరం కాగలదు. ఈ వారంలో మీరు చేసిన ప్రతి పనినీ మీతోటివారు ఏదో కారణంగా అపార్థం చేసుకొనడం జరుగ వచ్చు. ఈ వారపు ప్రథమార్థ భాగంలో మీరు మీ ఆరోగ్య విషయంలో కూడా తగు జాగ్రత్త వహించవలసి యుంటుంది. ద్వితీయార్థ భాగం మాత్రం ప్రథమార్థ భాగంకంటె కొంతయినా మెరుగులో వుంటుందని చెప్పవచ్చు. మీరీవారంగా మీ ఆరోగ్యం విషయంలోనూ మీ కుటుంబమందలి వ్యక్తుల ఆరోగ్యం విషయంలోనూ తగు జాగ్రత్త వహించవలసి యుంటుంది. ప్రథమార్థ భాగంలో మీకుటుంబవాతావరణం మీ మనస్సుకు అంతగా ఉత్సాహాన్ని కలిగించలేక పోవచ్చును. కాని ద్వితీయార్థ భాగంలో మాత్రం పరిస్థితులు మీకు కొంతయినా మీకు అనుకూలంగా మారి మీకు మనశ్శాంతి లభించగల్గుతుంది. ఈవారంలో మీఆర్థిక పరిస్థితి మీకంతగా సంతృప్తి నీయలేకపోవచ్చును. ప్రథమార్థభాగంలో మీరు కొలదిగా ఆరిక యిబ్బందికి గురికావడం కూడా తప్పకపోవచ్చు. ద్వితీయార్థ భాగంమాత్రం మీకేవిషయంలోనో కొంత అనుకూలత కల్గించగల్గుతుందని చెప్పవచ్చును. మీవృత్తివ్యాపార ఉద్యోగాలలో సామాన్యమైన అభివృద్ధిమాత్రమే సాధింపబడగలదు. కోర్టుకు సంబంధించినవిషయాలు స్పెక్యులేషనూ ఈవారంలో లాభదాయకం కాదు.

మీనం

(పూర్వాభాద్ర 4. ఉత్తరభాధ్రా రేవతి)

ఈవారపు ప్రథమార్థ భాగంలో మీ ఆర్థికపరిస్థితి మీకు సంతృప్తినీయగలదుగానే ఉంటుంది. కాని ద్వితీయార్థ భాగంలో మీచేతిలోఉన్న డబ్బుకాస్తా ఖర్చుకావటమూ, మీరు మరలడబ్బుకై ఎదురుచూస్తూ ఉండటము జరుగగలదు కాని మీరుఎదురు చూచేడబ్బు మీచేతికి వచ్చేయానికిఅందక మీకుకొలది యిబ్బందిని ఎదుర్కొనవలసిన అవసరంకూడా వర్ధవచ్చు. కోర్టుకు సంబంధించిన విషయాలూ, స్పెక్యులేషనూ ఈవారంలో లాభదాయకం కాజాలవు. వృత్తి, వ్యాపార ఉద్యోగాలు యథారీతిగా పురోగమిస్తూ ఉండగలవు. కానివేవో పెద్దపెద్ద ఆశయాలతో శీఘ్రంగా కృషి చేయటం మాత్రం ఈవారంలో వాంఛనీయం కాజాలదు దీనివల్ల మీఆరోగ్యానికి భయం కలగడంతప్ప మీరుఆశించిన ఫలితాన్ని సాధించడానికి మాత్రం అవకాశంఉండదు. మీరుయితర వ్యక్తులవద్ద నుంచి లభిసుందనుకున్న ఆదరణం మీరు ఎదురుచూచిన సమయాన లభించక మిమ్మల్ని విభ్రాంతులను చేయవచ్చు ఆ కారణంగా మీరుకొంత ఆందోళన చెందటంకూడా జరుగగలవీలున్నది. ఈ వారపు ప్రథమార్థభాగంలో మీకుటుంబ వాతావరణం మీకు మనశ్శాంతి నీయగలదిగానే ఉంటుంది. కాని ద్వితీయార్థ భాగంలో మీపిల్లలఆరోగ్యంలో లోపం కలగటంవల్ల మీరుకొంత ఆందోళన చెందటం జరుగవచ్చు ఏదిఎలాఉన్నా వారాంతంలో మీకుఅన్నివిధాలు అనుకూలమైన పరిస్థితులు ఏర్పడతాయని చెప్పవచ్చు.

కూపను

పేరు ....

జనవస్థలము, సమయము. తేదీ.... ....

ప్రశ్న వ్రాయుచున్న సమయము. తేదీ ....

ప్రస్తుతవృత్తి మరియు చిరునామా ....

ప్రశ్న ....

(మీ జాతక చక్రము ఉన్న యెడల దీనితో జతపరచండి)

సెంటిస్టులు నొప్పిని అతి శీఘ్రంగా తొలగించునట్టి విధానమును కనుగొన్నారు

క్రొత్త మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో'

ఇప్పుడు, మొదటిసారిగా భారతదేశంలో ప్రవేశపెట్టబడినది

బాధ మా సమస్య: 'ఆస్ప్రో' యొక్క పరిశోధన సంస్థలో, బాధ యొక్క సమస్య మీద పని చేస్తూన్న సెంటిస్టులు ఇప్పుడు, క్రొత్త మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో'ను కనుగొన్నారు — ఇది బాధను అతి శీఘ్రంగా పోగొట్టే సాధనము.

మైక్రోఫైన్డ్ అంటే ఏమిటి? మైక్రోఫైన్డ్ అంటే, 'ఆస్ప్రో'లోని నొప్పిని పోగొట్టే పదార్థము ముప్పది రెట్లు సన్నగా క్రొత్త ప్రత్యేకమైన పద్ధతిలో చెయ్యబడినది. ప్రతి మాత్రలోను ఇప్పుడు, ఇంచుమించు 15 కోట్లు అతి సూక్ష్మమైన అణువులు వుంటాయి. అందువలన, రెండింతల కన్నా ఎక్కువగా నొప్పిని పోగొట్టే శక్తి అతి శీఘ్రంగా పనిచేసి, మూడు రెట్లు శీఘ్రంగా నొప్పిని తొలగించును.

క్రొత్త మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో' ఈ విధంగా పనిచేస్తుంది



బిళ్లలోని అణువు ఎంత పెద్దదిగా వుంటే అంత వెమ్మదిగాను అది ఇమిడుతుంది—అందువల్ల మీకు, నొప్పి తగ్గడానికి చాలాసేపు అగాలి.



ఐది మైక్రోఫైన్డ్ చెయ్యబడుటవలన, ప్రతీ, క్రొత్త మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో' బిళ్లలోను ఇంచుమించు 15 కోట్లు అతి సూక్ష్మమైన అణువులు వుంటాయి. ఇందువలన, ఐది అతి త్వరగా ఇమిడి, అతి శీఘ్రంగా నివారణ చిచ్చును.

అతి శీఘ్రంగా పనిచేస్తుంది - చాలా సేపు ఉంటుంది: క్రొత్త మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో'లోని చురుకైన, పదార్థము సువాయాసంగా, అతి త్వరగా ఇమిడి శరీరమందు 5 నుండి 7 గంటలదాకా వుంటుంది. ఇందువల్లనే, మైక్రోఫైన్డ్ ఆస్ప్రో అతి శీఘ్రంగా నొప్పిని తొలగిస్తుంది, మరియు చాలాసేపు వుంటుంది.

తీసుకోవడం చాలా సులభము: క్రొత్త మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో'ను మీకు ఇష్టమైనట్లు తీసుకోవచ్చును. అల్లాగే కాని, నీళ్లలో కలిపి కాని, ఒక గ్లాసుడు నీళ్లతో కాని, లేక వేడి పానీయముతో కాని తీసుకోవచ్చును.

వీటికోసం క్రొత్త మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో'ను వాడండి: నొప్పి • తల నొప్పి • ఒళ్లు నొప్పి • పంటి పోటు • కీళ్ల నొప్పి • జ్వరముతో కూడిన జలుబు • ఫ్లూ • కీళ్ల నొప్పిలతో కూడిన జ్వరము • గొంతుక నొప్పి.

మోతాదు: పెద్దవారికి. రెండు బిళ్లలు, అవసరమైతే మళ్లీ వేసుకోండి. పిల్లలకు: ఒక బిళ్ల, లేక డాక్టర్ సలహా ప్రకారము వేసుకోవలెను.

క్రొత్త మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో', నొప్పిని, నివారించుటకు, ఇప్పుడు మీకు లభించే వాటిలో అతి ఆధునికమైన సాధనము.



క్రొత్త మైక్రోఫైన్డ్ ఆస్ప్రో

అతి శీఘ్రంగా నొప్పిని తొలగించును

చికోంప్ ఉత్పత్తి

బెంగాలీ నటి అంజు పరిచయం

వెస్టిండీస్ క్రికెట్ జట్టు కెప్టెన్ గార్ ఫీల్డ్‌సోబర్స్‌ను పెళ్ళాడనున్నట్లుగా ప్రకటించడంతో ప్రపంచ ఖ్యాతిగాంచిన బెంగాలీనటి అంజు మహేంద్ర జీవితం ఇంతవరకు శరవేగంతో సాగుతూ వచ్చింది.

14 సంవత్సరాల ప్రాయం నుండే ఆమె బాలికాలలో నాయక పాత్రలు ధరించడం ప్రారంభించింది.

అంజు అని ఇంట్లో ముద్దుగా పిలిచే ఈ తార పూర్తి పేరు గీతాంజలి.

రెండేళ్ల పాటు బాలికాలలో నటనాను భవం పొందినవిమ్మట "ఉన్కికహానీ" అనే చిత్రంలో తొలిసారిగా అవకాశం లభించింది. ఆమెకు ఆచిత్రంలో పాత్ర ఇవ్వాలని వచ్చిననిర్మాతలు ఆమె వాచాలతుర్యానికి, పాముర్ధ్యానికి ముగ్ధులై ప్రధానభూమికనే ఇవ్వాలని అక్కుడికక్కడే నిర్ణయించుకొన్నారు. మరోగంటలో షూటింగ్‌కు రావలసిందని ఆమెనువారుకోరారు.

"అంత హఠాతుగా పని పారంభం అవుతుందని నేను ఊహించలేదు. అందులో నాయికపాత్ర కావటం మరీ ఆశ్చర్యం" అని ఆమెఅన్నది.

అప్పటినుంచి మరింతత్వరగా పరిణామాలు సంభవించాయి. మిగిలిన వర్ధమాన తారల వలెకాక. ఆమెకుతొలి చిత్రం విడుదలకాకముందే పెక్కుని ర్మాతలు తమ చిత్రాలలో అవకాశం ఇవ్వడానికి ముందుకువచ్చారు. ఆమె తొలి చిత్రం ఇంకా విడుదల కాలేదు. అయినా ఒక్క నెలరోజుల లోనే ఆమెకు తమ చిత్రాలలో నటించవలసిందని 20 మంది నిర్మాతలు కోరారు. దానికి ఆమె పొంగిపోలేదు. తగినంతగా మంచిపాత్ర అయితేనే తప్ప అంగీకరించదలుచుకోలేదని ఆమె వారందరికి సమాధానం చెప్పింది.

చిత్రరంగంలోవలెనే నిజజీవితంలో కూడా వివిధ పరిణామాలు శరవేగంగా సంభవించాయి. సోబర్స్, అంజు ప్రణయం వారి వివాహం జరుగుతుందన్న ప్రకటన అన్నీ చలనచిత్రంలో నన్నివేళలవలెనే జరిగాయి.

భారత ఫిల్మ్ పరిశ్రమ అభివృద్ధిలో ప్రముఖ పాత్ర వహించిన స్వర్గీయ రాయబహదూర్ చున్నీలాల్ ఆమెకు తాతగారు చున్నీలాల్ మొదట బొంబాయిటాకీస్ తదుపరి ఫిల్మ్‌స్థాన్ స్టూడియోలను నిర్వహించారు.

బాల్యంనుండికూడా నటీనటుల కుటుంబాల చలనచిత్ర ప్రముఖులు ఉన్న వాతావరణంలో పెరగడంతో ఆమె స్వభావం. వ్యక్తిత్వం నటిగా ఆమెకు ఉజ్వల భవిష్యత్తుకు మార్గాన్ని సుగమం చేశాయి.

అంజు ఇప్పుడు ఐదు చిత్రాలలో నటిస్తున్నది. మరో రెండు చిత్రాలలో నటించడానికి అంగీకరించింది. 'ఉన్కికహానీ'లో తాలేజీ విద్యార్థినిగానూ, "రోడ్ టు సిక్కిమ్‌లో" దేవానంద్‌తో నాయికగానూ, 'సంఘర్ష్'లో దిలీప్‌కుమార్ సోదరిగానూ ఆమె నటిస్తున్నది.

"రాముతో దివానాహై" చిత్రంలో ఆమెకు చాలా ముఖ్యపాత్ర ఉన్నది

ఇంత స్వల్పకాలంలో అతి చిన్న వయసులో ఇంతగా ఖ్యాతి మహాదవకాశాలు లభించినా ఆమెకు పూర్తిగా సంతృప్తి కలిగిందనడానికి వీలులేదు.

వర్తమాన నటీనటులకు ప్రత్యేకించి తరుణ వయస్కులపట్ల చిత్ర పరిశ్రమ న్యాయంగా మెలగటంలేదని ఆమె భావిస్తున్నది.

లేపాయవు యువతీ యువకులపై చిత్రాలు నిర్మించాలని కాంక్షిస్తున్నట్లు పలువురు నిర్మాతలు అంటూవుంటారు. ఆచరణలోకివచ్చేసరికి మనీల్ దత్, మిథున్ కపూర్ లే వారికి నవయువకులుగా కనిపిస్తారు ఇక బాలికల పరిస్థితి మరీహీనం పరిణీత, మమత, మజాత వంటి చిత్రాలు నిర్మించేటప్పుడు పాత వారినే నాయికలుగాఎంచుకొంటారు అనిఆమె అభిప్రాయించింది.

18 నెలల అనంతరం సోబర్స్‌తో వివాహం గురించి ప్రశ్నించగా ఆమె యిలా అన్నది. "చలన చిత్రాలలో నటించడం కొనసాగించాలనే వారోరిశ. గార్ అర్థం చేసుకోగలడు. సహృదయుడు."

అంజు మంచినటి మాత్రమేకాక నృత్యంలో శాస్త్రీయం గా శిక్షణ పొందింది. భారత శాస్త్ర సంగీతంతో కూడా ఆమెకు పరిచయం లేకపోలేదు.

క్రికెట్ ఆటఅంటే సోబర్స్‌తో ప్రణయంవల్లనే ఆమెకు ఆసక్తి కలిగిందనది అపోహ మాత్రమేనని 1960 నుండి కూడా తనకు ఆ క్రీడలో ఆసక్తి ఉన్నదనీ బొంబాయిలో జరిగిన క్రికెట్ మ్యాచ్‌లు ముఖ్యమైనవాటన్నిటిలోకి హాజరౌతూనే వచ్చానని ఆమె అన్నది.

* * *

మరో డబ్బింగ్ చిత్రం "హంతకుని హత్య"

సుజాతా ఫిల్మ్స్‌వారు తొలిసారిగా కొత్తపంథాలో నిర్మించిన అపరాధ పరిశోధక చిత్రం "హంతకుని హత్య" ఈ వేసాఖరున విడుదలవుతుంది.

ఈ చిత్రంలో పావిత్రి ముఖ్యమైన పాత్ర ఒకటి నిర్వహించినది. నర్తకిగా తెలుగు సినీరంగంలో ఇటీవలే ప్రవేశిస్తున్న కె. ఆర్. విజయ ఇందులో నర్తకి పాత్ర నిర్వహించినది. పోతయసీ. వి. రంగారావు. చంద్రబాబు, మనోహర్, తంగవేలు ఇతరనటీనటులు చంద్రబాబు దర్శకత్వం వహించిన ఈ తమిళ చిత్రానికి తెలుగుమాటలు మహారథి, పాటలు అనిపెట్టి వ్రాశారు.

చిత్రభూమి

చలన చిత్ర పరిశ్రమపై నగరంలో చర్చాగోష్ఠి

ఏప్రిల్ మాసం రెండో వారంలో జరుగనున్న హైదరాబాద్ ఫిలిం వాణిజ్య మండలి రజతోత్సవాల సందర్భంగా భారతీయ చలన చిత్రాలపై చర్చాగోష్ఠి జరగనున్నది.

ఈ గోష్ఠి ఏప్రిల్ 9, 10 తేదీలలో హైదరాబాద్‌లో జరుగుతుంది.

చలన చిత్రాల నిర్మాణానికి సంబంధించిన మొదటి గోష్ఠిలో స్టూడియోల ప్రాముఖ్యత చిత్రనిర్మాణంలో నైతిక విలువలు ప్రజల మనస్తత్వం కథను ఎన్నుకోవడం నిర్మాత ఆశయాలు. లక్ష్యాలు చలన చిత్రాల ఆర్థిక సమస్యలు; చిత్రనిర్మాణ ధోరణులు, పద్ధతులు అన్న అంశాలపై చర్చలు జరుగుతాయి.

రెండవ గోష్ఠి బహుముఖ్యమైన కళ చలనచిత్రంలో ఆనక్తిదాయకమైన అంశాలు అన్న విషయంపై జరుగుతుంది దీనిలో భాషను ప్రతిరూపంగా చిత్రం చిత్రకళాచారిత్ర చిత్రాలకి జీవమైనకళాకారుడు; చిత్రాన్ని సౌందర్యమయం చేసే సంగీత నృత్యాలు; చిత్రవైతన్యానికి కీలకమైన దర్శకత్వం; వర్ణనాత్మకం. నేపథ్యసంగీతం చర్చకువస్తాయి. 10వ తేదీ పగలు జరిగే మూడవ గోష్ఠిలో చలనచిత్రాలు సమాజం అన్న అంశం ప్రధానచర్చనీయాంశం. దీనిలో కూడా అరు విషయాలపై విడివిడిగా చర్చలు జరుగుతాయి. అవి: పెద్దఎత్తున విద్యా బోధనా సాధనం, సంస్కృతి సంభావన; పామర ప్రజల ప్రచార సాధనం బాలల మనస్సులపై చలన చిత్రాల ప్రభావం వినోదసాధనం, చిత్రనిర్మాత సాంఘిక బాధ్యతలు.

పద్మశ్రీ చిత్రానికి ఔట్‌డోర్ దృశ్యాలు

పద్మశ్రీ వారి "ప్రాణమిత్రులు" బృందం ఇటీవల విశాఖపట్టణంలో కొన్ని ఔట్‌డోర్ దృశ్యాలను చిత్రీకరించి తిరిగి వచ్చినది. ఇందులో ఒకటి నృత్యగాన సన్నివేశం. జగ్గయ్య గీతాంజలి పాల్గొన్నారు. కె.వి. మహాదేవన్ సంగీత దర్శకులు.

ఈ చిత్రంలో శాంతకుమారి పాడిన ఒకపాట చాలా బాగా ఉన్నట్టు తెలుస్తున్నది.

వివేకానందజీవిత గాథతో మరోచిత్రం

స్వామి వివేకానందుని జీవితగాథ ఇతివృత్తంగా మరోచిత్రం తయారు కానున్నది. ఫిలిమ్ ఇంటర్ నేషనల్ సంస్థ నిర్మించే యీచిత్రం షూటింగ్ స్వామి వివేకానందు సందర్భంచిన వివిధ దేశాలలోని ఆయా స్థలాలలో జరుగుతుంది. షికాగోలో షూటింగ్‌కు వెళ్లేందుకై అమెరికా ప్రభుత్వ అనుమతికోసం నిర్మాతలు ఎదురుచూస్తున్నారు.

దేవానంద్ దర్శకుడుగా నవకేతన్ చిత్రం

ఇంతవరకు నటుడుగా మనదేశంలోనేకాక విదేశాలలోనైతం ఖ్యాతి కార్జించిన దేవానంద్ దర్శకుడుగా తన ప్రతిభను చూపబోతున్నారు.

ఈచిత్రానికి ఇంకా పేరుపెట్టలేదు. దేవానంద్, వహీదారహమాన్ ప్రధాన పాత్రలను నిర్వహిస్తారు.

చిత్రానికి దర్శకత్వం వహించాలని ఎంతో కాలంగా తనకు కోరిక ఉన్నదనీ, అందుకు కావలసిన పరిజ్ఞానం అనుభవం చేకూరినదనే విశ్వాసం కలిగిన మీదటనే ఇప్పుడీ బాధ్యతను చేపట్టాననీ దేవానంద్ అన్నారు.

ఈ చిత్రానికి నిరాజ్ రచించే పాటలకు ఎస్.డి. బర్మన్ సంగీతం సమకూరుస్తారు.

ఆంధ్ర ఫిలిమ్‌ఫాన్స్ బ్యాలట్ ఫలితాలు

ఆంధ్రప్రదేశ్ ఫిలింఫాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన జనవరి 26వ తేదీన జరిగిన ఫిలింఫాన్స్ బ్యాలట్‌లో ఈక్రింది నారు ఎన్నికైనట్లు కార్యదర్శి శ్రీ టి. కుటుంబరావు ప్రకటించారు.

ఉత్తమచిత్రం–లేతమనసులు; ఉత్తమ దర్శకుడు ఎస్. టి. రామారావు; సంగీత దర్శకుడు. ఎస్. రాజేశ్వరరావు; నటుడు. ఏ నాగేశ్వరరావు; ఉత్తమనటి. సావిత్రి; నేపథ్య గాయనటుడు. పద్మనాభం; సహాయనటుడు. కె. జగ్గయ్య; సహాయనటి గీతాంజలి; రచయిత, ఆచార్య ఆత్రేయ; బాలనటి బేబిపద్మిని; కొత్తనటుడు, కృష్ణంరాజు కొత్తనటి కె.ఆర్. విజయ.

* * *

రాజేంద్రకుమార్, వాసన్ సమష్టిగా చిత్రనిర్మాణం

సుప్రసిద్ధ హిందీ నటుడు రాజేంద్రకుమార్, ఎస్. ఎస్. వాసన్ సమష్టిగా నిర్మించే ఈస్ట్‌మన్ కలర్ చిత్రం మద్రాసు జెమినీ స్టుడియోలో తయారవుతుంది.

వక్రించిన అదృష్టం

(8వ పేజీ తరువాయి)

చేసే పాడు ఉద్యోగం మానుకుంటాను. మనమ్మాయి సినిమాలో జేరి తేసుడిమాండు పెరుగుతుంది. మంచి యిల్లు కొంటాను" అన్నాడు భర్త.

"అమ్మాయికి కానల్సిన యింజను సంగతి జ్ఞాపకంపెట్టుకోండి. బొమ్మ సంగతి గుర్తుపెట్టుకోండి. లడిలో ఉన్న బొమ్మకోసం కుట్టి ఎన్నాళ్ళనుంచో గోలచేస్తున్నది. దాని ఖరీదుఅరురూపాయలే." అన్నది భార్య.

"అరవయి రూపాయలైతే మాత్రం ఏమి. అమ్మాయికికొంటాను." అన్నాడు భర్త. భార్యా భర్త లిద్దరూ గాలిలో మేడలు నిర్మించుకొన్నారు.

సాయంత్రం మూడు గంటలైంది. కుట్టి డ్రెసుచేసికొని సిద్ధంగా ఉన్నది. సాధారణ దుస్తులేవేసింది తల్లి. కుట్టికి యిష్టంలేదు. చక్కగా జడవేసికోవాలని మంచి దుస్తులు ధరించాలని కుట్టి కోరిక తల్లి బుజ్జగించి మంచి మాటలుచెప్పింది. కుట్టి ఆడుకుంటానని పెరటిలోనికి వెళ్ళింది.

సాయంత్రం నాలుగు గంటలకల్లా సినిమా వాళ్ళు వచ్చారు. కుట్టి కోసం దొడ్లోకి వెళ్ళాడు తండ్రి అయితే కుట్టి అక్కడలేదు. భార్యను ప్రశ్నించాడు.

"ప్రక్క యింటికి పోయివుంటుంది. నే చూస్తాను" అంటూ భార్య బయలు దేరింది. కొన్ని నిమిషాలు గడచిన తర్వాత తిరిగివచ్చింది. చుట్టుప్రక్కల యిళ్ళన్నీ గాలించాను. ఎక్కడాలేదు, ఎక్కడకు వెళ్ళివుంటుంది అన్నది.

పదిహేను నిమిషాలు గడిచినాయి "మేము స్టుడియోలో వుంటాం. పిల్లకనపడగానే తీసుకురాండి" అన్నారు సినిమా వాళ్ళు.

సరే అన్నాడు తండ్రి.

కుట్టి కోసం వెతకటం ప్రారంభించారు. తలితండ్రులు, తల్లి పిధులన్నీ గాలించింది. తండ్రి కుట్టి బడికివెళ్ళాడు. ఎక్కడ వెతికినా కుట్టి కనపడలేదు. భయపడ్డారు. ఆందోళనపడ్డారు. అంతా అయోమయంగా వున్నది. "కుట్టి, కుట్టి" అంటూ కేకలుపెట్టారు. ఇల్లంతా గాలించారు. నిరాశచెందారు. తల్లి ఆవేదన భరించలేక దుఃఖించడం ప్రారంభించింది. తండ్రి దిగాలుపడి గుమ్మంలో నిలపడ్డాడు. "ఎవ్వరైనా ఎత్తుకెళ్లారా!" అని సందేహంలోపడ్డాడు. అట్టి సంఘటనలు సామాన్యంగా జరుగుతూవుంటాయి. పిల్లలకు మిఠాయిపెట్టి తీసికొనిపోతూవుంటారు.

"ఒక నిమిషంలో వస్తాను" అని భార్యకు చెప్పి పోలీసుస్టేషన్‌కు వెళ్ళాడు. ఒక గంట గడిచిన తర్వాత కుట్టి తల్లి దుఃఖాన్ని దిగమింగి గదులన్నీ పరికించి చూచింది. ఒక మూల గదిలో పెద్ద బుట్టిలో ఏదో కదిలికకన్పించింది. వెంటనే వెళ్ళి మూత తీసి చూచింది. వెంట్రుకలతో ముఖమంతా కప్పుకొని మెలికలుగా తిరిగిపడివున్నది "కుట్టీ. కుట్టీ!" అంటూ అరిచింది. బుట్టను కదిలించింది. కదలికలేదు. బుట్టలోనికి వొంగి కుట్టిని బయటకు తీసింది "బాబిడ్డ చనిపోయింది. డాక్టరు దగ్గరకు తీసికొని వెళ్ళండి" అంటూ బజారునపడ్డది పరిచయస్తులు డాక్టరు వద్దకు తీసికొని వెళ్ళారు. డాక్టరు పరీక్షించాడు. "బిడ్డ చనిపోలేదు, మూర్ఛపోయింది. భయపడకండి" డాక్టరు చెప్పి మందిచ్చి ఉపచారం చేశాడు. ఒక గంటలో కుట్టి లేచి కూర్చున్నది, తల్లిని చూచి అనంతం కౌగలించుకొన్నది. తల్లి ఆనందానికి అవధులేవి. పిల్లను తీసికొని యింటికి వస్తూ. "కుట్టీ. బుట్టలోనికి ఎందుకు వెళ్లావమ్మా?" అని అడిగింది.

"వాళ్ళు వెళ్ళిపోయినారా?" అని అడిగింది కుట్టి,

"ఎవరు?"

"సినిమా వాళ్ళు."

"వెళ్ళారు."

"అమ్మా, వాళ్ళు మన యింటికి వస్తే నేను బుట్టలోనే వుండిపోతాను తిరిగి రాను,"

కుట్టిని కౌగిలించుకుంది "భయపడకమ్మా—వాళ్ళను యిక మన యింటికి రానివ్వను," అంటూ సముదాయించింది.

జర్మన్ల 'స్వప్న సుందరి' మేరియన్ కాచ్

జర్మనీలో పురుషులు కలలుగనే స్వప్న సుందరి ఫిలిమ్‌నటి మెరియన్ కాచ్ అని ఇటీవల కంప్యూటర్ సహాయంతో మ్యూనిచ్‌లో నిర్వహించిన ఒక పరిశోధనలో తేలింది.

ఐదువేల మందికి ప్రశ్నావళులుఇచ్చి వారినుండి వచ్చిన ఐదున్నర లక్షల సమాధానాలను ఈకంప్యూటర్ ద్వారా పరిశోధన జరిపించగా జర్మన్‌లదృష్టిలో స్వప్న సుందరికి ఈ దిగువ లక్షణాలు ఉండాలని నిర్ధారణ అయినది: ఐదు అడుగుల పదు అంగుళాల ఎత్తున కోలముఖం. నీలిరంగు కళ్ళు, నల్లని శిరోజాలు. చురుకుగా, ఉత్సాహం, సహజనిర్దేశమైన పరిహాసం, అయినా తీవిగా, హుందాగా మెలగడం, ఔదార్యం, డబ్బు విషయం నిక్కచ్చిగా వ్యవహరించడం, మతవిషయాల విమర్శాత్మక విశ్వాసాలు. పిల్లలంటే అనురాగం అనేవి వారిదృష్టిలో వాంఛనీయమైన లక్షణాలు.

* * *

నాయికా, నాయకులుగా దిలీప్ దంపతులు

దిలీప్‌కుమార్ దంపతులు నాయికా నాయకులుగా నటించే తొలిచిత్ర నిర్మాణం వచ్చే ఏప్రిల్‌లో మద్రాసులో ప్రారంభంకానున్నది.

దిలీప్ స్వంతసంస్థ నీటిజన్స్ ఫిలిమ్ కార్పొరేషన్ చిత్రాని ర్మాణాన్ని చేపట్టింది.

దిలీప్ వ్యయంగా కానో, లేక హృషీకేశ్ ముఖర్జీ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తారు. దిలీప్ స్వంత సంస్థ చేపట్టిన రెండవ చిత్రాన్ని కూడా నౌషాద్ సంగీతం సమకూరుస్తారు.

అంటగా ఇద్దరూ నటించవలసిందిని దిలీప్ దంపతులను సుమారు 14 మంది బొంబాయి, మద్రాసులకు చెందిన ప్రముఖ నిర్మాతలు కోరుతున్నా మద్రాసునిర్మాతల ఒకటిరెండు చిత్రాలలో నటించడానికి మాత్రమే వారు అంగీకరించనున్నట్లు తెలుస్తున్నది.

సోవియట్ వైజ్ఞానిక విజయాలు

(సోవియట్ దేశ మంత్రి మండలి ఉపాధ్యక్షులు, వైజ్ఞానిక, సాంకేతిక శాస్త్రాల కమిటీ అధ్యక్షులు అయిన అకడమీషియన్ వి. ఎ. కిరిలిన్‌తో ఇంటర్వ్యూ దిగువ వ్రాసినదానికి ఆధారం.)

సోవియట్ ప్రభుత్వం త్వరలోనే 50వ వార్షికోత్సవాన్ని జరుపుకొనబోతోంది. ఈ సందర్భంలో సోవియట్ విజ్ఞాన శాస్త్రం సాధించిన విజయాలతో పిర్యావలోకనకావించుకోడం. దాని భవిష్యత్ కార్యక్రమం గురించి తెలుసుకోడం అవసరం.

ఈ సమీక్షను విద్యుత్ ఇంజనీరింగుతో ప్రారంభిస్తాను. సోవియట్ ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజులలోనే వ్లాడిమిర్ లెనిన్ దేశాన్ని విద్యుదీకరణ మొనర్చే సమస్యపట్ల ఎక్కువ శ్రద్ధవహించారు ఉత్పత్తి శక్తులు త్వరితగతిని అభివృద్ధి చెందడానికి అదిఅవసరమని భావించారు లెనిన్ యిచ్చిన ఆదేశాలను సోవియట్ విద్యుత్ ఇంజనీర్లు విజయవంతంగా నెరవేరుస్తున్నారు. జల విద్యుత్ కేంద్రాల నిర్మాణంలో నేడు సోవియట్ యూనియన్ రెండవ అగ్ర స్థానం. మొదట 80 వేల కిలోవాట్ ఉత్పాదన శక్తిగల వోల్గోవ్ జలవిద్యుత్ కేంద్రం నిర్మింపబడింది. ఆ తరువాత 56 లక్షల కిలోవాట్ల ఉత్పాదనశక్తిగల బ్రాట్‌స్క్ జలవిద్యుత్ కేంద్రం నిర్మింపబడింది. అక్టోబరు విప్లవ 50 వ వార్షికోత్సవం నాటికి ప్రపంచంలో కెల్లా పెద్దదైన, అపూర్వమైన క్రాస్నోయార్‌స్క్ జలవిద్యుత్ కేంద్రం పని అరంభిస్తుంది. అందులో వుండే జన రేటర్లు ఒక్కొక్కటి 5 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి చొప్పున ఉత్పాదన చేస్తాయి.

మా దేశం సువిశాలమైనది శాచదం చేత విద్యుచ్ఛక్తి నలు మూలలకు సప్లయి చేయడంకోసం విద్యుత్‌వాహక తీగ మార్గాల నిర్మించడమనేది ఒక ముఖ్య సమస్య అవుతుంది. అందులో కూడ సోవియట్ యూనియన్ గొప్ప విజయాన్ని సాధించింది. నేడు కొనకొనా—మాస్కోల మధ్య 7 లక్షల 50 తీగ మార్గం నిర్మింపబడుతోంది. వోల్గా గ్రాడ్—డాన్‌బాస్‌ల మధ్య 8 లక్షల వోల్టుల వేల వోల్టుల విద్యుచ్ఛక్తిని సరఫరాచేసే డి. సి. కరెంటును సప్లయిచేసే తీగ మార్గం నిర్మింపబడి పని చేస్తోంది. 15 లక్షల వోల్టుల ఎ. సి. కరెంటును సప్లయి చేసే తీగ మార్గాల నిర్మాణానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. వీటిద్వారా సైబీరియానుంచి యూరపియన్ సోవియట్ ప్రాంతంలోని పారిశ్రామిక కేంద్రాలకు విద్యుచ్ఛక్తిని సప్లయి చేయవచ్చు.

ఎక్కువ ఉత్పాదనశక్తిగల ఉష్ణ విద్యుత్ కేంద్రాల నిర్మాణంకూడా కొనసాగింపబడుతూనే వుంది. అరవై లక్షల కిలోవాట్ల ఉత్పాదన శక్తిగలిగి ఆ తరువాత 8 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పాదన చేసే "బాయిలర్ టర్బయిన్లు" నిర్మింపబడుతున్నాయి. నచ్చే అయిదేళ్లలోనూ దేశంలోని విద్యుత్ కేంద్రాల మొత్తం ఉత్పాదనశక్తి 6 కోట్ల కిలోవాట్లు ఎక్కువ అవుతుంది.

నూతన శాఖలు

విద్యుత్ పరిశ్రమలో నూతనశాఖలు కూడ అభివృద్ధి చెందుతున్నాయి. అణు విద్యుచ్ఛక్తిని ఎక్కువగా ఉత్పత్తి చేయడం కోసం సోవియట్ శాస్త్రజ్ఞులు, ఇంజనీర్లు కృషి చేస్తున్నారు.

నేడు విజ్ఞానశాస్త్ర రంగంలోనూ, సాంకేతిక శాస్త్రరంగంలోనూ పెద్ద ఎత్తున విప్లవం వస్తోంది. కనక అన్ని సాంకేతిక శాస్త్ర రంగాలకు కొత్తరకం పరికరాలు అవసరం మరియుతున్నాయి. ఈ అవసరాన్ని తీర్చడంలో సోవియట్ విజ్ఞానశాస్త్రం చాలా కృషి చేస్తోంది. ఎక్కువ పటుత్వం గలిగి, ఎక్కువ వేడిమి తట్టుకోగల పదార్థాలు నేడు తయారు చేయబడుతున్నాయి. ముఖ్యంగా యంత్రనిర్మాణానికి కావలసిన గట్టి ఉక్కు సామాన్యమైన మిశ్రమలోహ సామాన్య తయారు చేయబడుతోంది.

శ్రామిక ఉత్పాదనశక్తిని ఎక్కువ చేయడం అతి ముఖ్యమైనది గనుక దానికి అత్యంత ప్రాముఖ్యత ఇవ్వబడుతోంది. అందుకోసం ఎలక్ట్రానిక్ గణక యంత్రాలు (కంప్యూటర్లు) ఎక్కువగా తయారుచేయబడి పారిశ్రామికసంస్థలకు సప్లయి చేయబడుతున్నాయి. ఒక పెక్కునకు 10 లక్షలపనులను చేయగల ఎలక్ట్రానిక్ గణక యంత్రాలు రూపొందించబడ్డాయి.

వ్యవసాయ రంగం

విజ్ఞాన శాస్త్రమూ, సాంకేతిక శాస్త్రమూ సాధించినవిజయాలను వ్యవసాయ రంగంలో కూడ వినియోగించుకోడానికి గొప్పకృషి జరుగుతోంది. వ్యవసాయాన్ని ఇంకా ఎక్కువగా యాంత్రికీకరణ మొనర్చడానికి రసాయినిక ఎరువులఉత్పత్తిని తక్కువ చేయడానికి కృషిజరుగుతోంది! కొత్త రకం మొక్కలను, వృక్షాలను చేయడంలోనూ, పశువుల పెంపకంలోనూ మరికొంత పురోగమనం సాధించబడుతోంది. అందులో మైక్రోజీవిశాస్త్రం బాగా వినియోగింపబడుతోంది.

విజ్ఞానశాస్త్ర అభివృద్ధికోసం, పరిశోధన కార్యకలాపాలను ఎక్కువ చేయడం కోసం పటా ఎక్కువధనం కేటాయించబడుతోంది.

ప్లానింగు

ప్లానింగును, వివిధపరిశోధక సంస్థలలో సాధించిన ఫలితాలను గురించి అంచనాలు వేయడానికి మెరుగు పరచడానికి శాస్త్ర పరిశోధన కార్యకలాపాలను ఒకనిరీత పద్ధతిలో త్వరితపర్చడానికి ఇటీవల కొన్ని సూచనలు కావ్యబడ్డాయి. అందుకోసం పారిశ్రామిక సంస్థలలో శాస్త్రవేత్తలహోదాలను పెంచకొన్నాలని సోవియట్ మంత్రిమండలి ఇటీవలనే నిర్ణయించింది. దీనిమూలంగా ప్రముఖ శాస్త్రజ్ఞులను పారిశ్రామిక కార్యకలాపాలలో పాల్గొనేటట్లు చేయగలుగుతాము. విజ్ఞానశాస్త్రానికీ, ఉత్పత్తికి మధ్య సంబంధాలు మరింత పటిష్టమవుతాయి.

నేడు సోవియట్ పరిశోధక సంస్థలలో డాక్టరీ ఆఫ్ సైన్సుడిగ్రీలను పొందినవారు 15 వేలకు పైగానూ, మాస్టర్ ఆఫ్ సైన్సు డిగ్రీలను పొందినవారు 185 వేలకుపైగానూ పనిచేస్తున్నారు. అయినప్పటికీ ఉన్నత యోగ్యతలుగల వారని తర్ఫీదు చేసే పనిఇంకా వెనుకబడే వుంటోంది. అందుకనీ, పోస్టుగ్రాడ్యుయేటు స్థాయిలో ఇంకా ఎక్కువ మందిని తర్ఫీదు చేయడానికి నిశ్చయించబడింది.

పరిశోధక కార్యక్రమం ఇంకాఎక్కువ సార్థకంగా జరగడంకోసమని త్వరితమైన సాంకేతిక ప్రగతిని సాధించడంకోసమని, విజ్ఞాన, సాంకేతిక శాస్త్రాలకు సంబంధించిన సమాచార సేకరణశాఖ ఇంకాఎక్కువ చురుకుగా పనిచేయవలసివుంటుంది. సోవియట్ దేశంలో నేడుఒక్క ప్రకృతి, సాంకేతిక శాస్త్రాలలోనే దాదాపు 50 వేల పత్రికలు ప్రచురింపబడుతున్నాయి.

దేశమంతటా శాస్త్రీయ, సాంకేతిక సమాచార సేకరణను ఇంకా మెరుగు పర్చడానికి ముఖ్యమైనచర్యలు త్వరలో తీసుకొనబడుతాయి.

వివిధ పరిశోధక సంస్థలలోనూ ప్రయోగశాలలలోనూ జరిగేపరిశోధక కార్యకలాపాలను గురించి సమాచారం ఆలస్యంలేకుండా మిగతా సంస్థలవారందరికి అందేటట్లు చేయబడుతోంది.

సోవియట్ ప్రభుత్వ చరిత్రలోఅన్ని దశలలోనూకూడా విజ్ఞానశాస్త్ర అభివృద్ధిపట్ల ఎక్కువ శ్రద్ధ వహించబడుతూనేవుంది. కమ్యూనిస్టు సమాజ నిర్మాణానికి పార్టీచేసే సహాయాన్ని విస్తృతమొనర్చడానికి కావలసినదంతా మనకువుంది. సోవియట్ ప్రభుత్వం 50వ వార్షికోత్సవంనాటికి సోవియట్ విజ్ఞానశాస్త్రజ్ఞులు ప్రధానశాస్త్ర, సాంకేతిక రంగాలలో మరికొన్ని కొత్త విజయాలను సాధించగలుగుతారని ఆశిస్తున్నాము.



అమెరికన్ సూపర్ టాంకర్ నౌక ఎస్. ఎస్. మన్హాటన్

లక్ష టన్నుల గోధుమతో విశాఖపట్నం చేరిన అమెరికన్ నౌక "మన్హాటన్"

అమెరికన్ సూపర్ టాంకర్ నౌక ఎస్. ఎస్ మన్హాటన్ 1,08,400 టన్నులుగోధుమ వేసుకొని బుధవారం నాడు ఉదయం విశాఖ పట్టణం చేరింది. విశాఖపట్టణం రేవులోఇంత పెద్దనౌకవచ్చి నిలచే సౌకర్యం లేనందున ఈ నౌకను రేవుకు దాదాపు 2 మైళ్ళు ఎడంగా సముద్రంమీదనే నిలిపారు.

అమెరికా ప్రభుత్వం డిసెంబరు 22న భారతదేశానికి ఇస్తానన్న 9 00 000 టన్నుల కాలూకు ఈ సరకును ఈనౌక పశ్చిమ అమెరికన్ పోర్టులో సియాటల్ రేవులో ఎత్తుకుని జనవరి 14న బయలుదేరి 25రోజులలో ఇక్కడికిచేరింది. మామూలుగా భారతదేశానికి ఆహారధాన్యాలు చేరవేసే నౌకల ప్రయాణానికి పట్టేకాలంకంటే దాదాపు రెండు వారాలు తక్కువ

మన్హాటన్ నౌక ఇక్కడికి చేరగానే ఎస్. ఎస్. ప్రెసిడెంట్ ఎస్. ఎస్ ఏంజెలా 2 అనేరెండు నౌకలలోకి 20,000టన్నుల సరుకు దింపటం ప్రారంభించింది. ఈ రెండు నౌకలలో ఒకటి కలకత్తా వెళ్ళుతుంది. మరొకటి విశాఖ పట్టణం రేవులోకివచ్చి సరుకు దిగుతుంది. ఈధాన్యం ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్, కేరళ రాష్ట్రాలలో పంపిణీచేస్తారు.

ఈభారీనౌక మద్రాసులో అక్టోబరు 80 000టన్నుల ధాన్యం దింపి మరీ బొంబాయి రేవులో పి టాంకర్ నౌకలలోకి దింపుతుంది. వీటిలో ఒకటి 20 000 టన్నులు కాండ్లా (గుజరాత్) రేవుకు తీసుకువెళ్తుంది.

అమెరికన్ రవాణా నౌకలలోకెల్లా పెద్దదగు ఈమన్హాటన్ నౌక. 1,45 000 ఎకరాలలో పండినపంటను వెనుకకు వచ్చింది. ఈనౌక ఆటోమేటిక్ పద్ధతుల్లో పర్యాటుద్వారా రోజుకి దాదాపు 10,000 టన్నులు దింపగలదు.

సరుకు రవాణాకు ఇంతపెద్ద నౌకలను వినియోగించటంవల్ల ఆహార అవసరంగల ప్రాంతాలకు శీఘ్రగతిని ధాన్యాలు తక్కువఖర్చులో సమర్థంగా నెరవేయటానికి అవకాశం ఏర్పడింది.

ఇంతసరుకు వేసినప్పుడు ఈ నౌక నీటిలో 52 అడుగుల లోతువరకు ఉంటుంది. విశాఖపట్టణం రేవులో 31–33 అడుగులవరకు మాత్రం అవకాశం ఉంది. ఈ నౌకపొడవు 940అడుగులు. విశాఖపట్టణం రేవులో 600అడుగులకు మించని నౌకలుమాత్రం వచ్చే వీలున్నది అందుకే దీనిని రేవులోకి తీసుకురావీలులేదు.

ఈ నౌకను 1962లో నిర్మించారు దీని వెడల్పు 140అడుగులు 1.08 000 టన్నులవరకు సరుకు మోయగలదు దినిలో 60 మంది సిబ్బంది ఉన్నారు. దీనికెప్టెన్ శెరార్డ్ రెడెన్.

జ్యూపిటర్

రోలింగ్ షట్టర్లు
రోలింగ్ గ్రిల్స్
మార్కెట్‌లో మంచివనే వాటితో సమానమైనవి
తక్కువధరకే రేట్లు
ఆఫీసు: 1-7-878, బాకారం
హైదరాబాద్
ఫ్యాక్టరీ: 5-28 నవజీవన్‌నగర్
ఫోన్లు: 35942-39089
ప్రతినిధ్యం లేనిచోట్ల ఏజన్సీలు ఇవ్వబడును.

ఆపరేషన్ లేకుండ....

బుడ్డ 30 రకాలు, భగందరం, క్యాన్సర్, మొలలు, టాన్సిల్స్, కంతులు మొదలైన వ్యాధులను ఎన

వాణిజ్యభూమి

బొంబాయి మార్కెట్

వారాంత సమీక్ష

స్టాక్ మార్కెట్

బొంబాయి, ఫిబ్రవరి 11

ఈవారం బొంబాయి స్టాక్ మార్కెట్ లో వ్యాపారం మొత్తంమీద పెరుగుదలధోరణిలోనే సాగిందని చెప్పాలి. కొన్ని ప్రముఖ కంపెనీల షేర్ల ధరలలో పెరుగుదల చెప్పదగినట్లుగా ఉండగా ఇతరత్రా కొన్ని కంపెనీల షేర్లలో పరిమితమై తగ్గుదల కూడా స్వల్పంగానే ఉంది.

స్టీల్స్‌లో వ్యాపారం పరిమితంగా జరిగినప్పటికీ వాటి షేర్ల ధరలు ఇంచుమించు నిదానంగా ఉండి క్రిందటివారాంతపు ధరల స్థాయికి సమీపంలోనే ఉన్నాయి. టాటాఆర్డినరీ షేర్లధర స్వల్పంగా పెరగగా ఇండియన్ ఐరన్స్ షేర్లధర స్వల్పంగా తగ్గింది.

టెక్‌స్టయిల్స్‌లో సెంచరీ మిల్స్ షేర్లధర ప్రారంభదశలోనే నిదానంగా ఉండి, నిరాశాజనకంగా ఉన్న బోనస్ ప్రకటన అనంతరం పడిపోయింది.

పశ్చిమ జర్మనీతో దౌత్య సంబంధాలు: కమ్యూనిస్టు దేశాలమధ్య విభేదాలు

వార్సా ఫిబ్రవరి 11 [రాయిటర్]

పశ్చిమ జర్మనీతో కమ్యూనిస్టు రాజ్యాల భావి సంబంధాల విషయమై ఒక అంగీకారానికి రావాలన్న ఉద్దేశంతో మూడు రోజులుగా ఇక్కడ జరిగిన వార్సాకూటమి ఏడుదేశాల సమావేశం గతరాత్రి సమాప్తమైనది.

సోవియట్ విదేశాంగ మంత్రి ఆండ్రీ గ్రోమికో మరి ఐదు దేశాల విదేశాంగ మంత్రులు ఈసమావేశానికిహాజరై వారు రుమేనియా తరఫున ఉప విదేశాంగ మంత్రి వచ్చారు

పశ్చిమ జర్మనీతో దౌత్య సంబంధాల ఏర్పాటుకు రెండువారాల క్రితం రుమేనియా ప్రకటించినిర్ణయంపట్ల తూర్పు జర్మనీ అక్షేపణల పరిశీలనకు ఈ సమావేశం ఏర్పాటైనది.

సమావేశానంతరం, జారీచేసిన సంగ్రహ ప్రకటనలో అంతర్జాతీయ ఉద్రిక్తతలను సడలించడానికి, యూరప్‌లో శాంతి భద్రత, సహకారాల పరిరక్షణకు చేయవలసిన ప్రయత్నాలపై మంత్రులు పరస్పరాభిప్రాయాలు తెలియ చేసుకొన్నారని చెప్పారు.

గోలు ధర 10-05.

కలకత్తా స్టాక్ మార్కెట్

కలకత్తా ఫిబ్రవరి 11

(ముగింపు ధరలు)

కియర్డ్ సెక్యూరిటీలు:- బిర్లా జనరల్ 27-00 డక్లస్ 19-25 28-20. గెస్టుకీన విలియమ్స్ 17-20 హిందుస్తాన్ మోటార్స్ 17-92 ఇండియా కేబుల్ 22-25 ఇండియన్ అల్యూమినియమ్ 30-80 కైపూర్ ఉద్యోగ్ 11-30 ఇండియన్ కాపర్ 3-07 ఇండియన్ ఐరన్ 31-24. కెకె టాటన్ 7-64 కేశోరామ్ ఇండస్ట్రీస్ 24-70. ఆర్ఎంటీ పేపర్ 42-60 ఎరిస్సా సిమెంట్స్ 11-35 రోహ్‌టాస్ ఇండస్ట్రీస్ 9-48.

కాన్డిషనర్డ్ సెక్యూరిటీలు: 8 శాతం రుణం (1966) 54-00, 8 శాతం రుణం (1970-75) 88-40.

బ్యాంకులు: హిందుస్తాన్ కమర్షియల్ 12-12. యునైటెడ్ (10-00) 7-81

కాలర్స్: భారత్ కామర్స్ 17-56 ఆయుర్ క్లాత్ స్టయిల్స్ 12-37.

టీలు:- భారత్ కారీనీ 2-50.

ఆనపకాయలు: కాలెడోనియన్ 1-10-00. సైహాటు 50-00, ప్రెసిడెన్సీ 2-75.

ఇంజనీరింగ్స్: ఎ. పి. వి. 6-81. భారతీయ ఎలెక్ట్రికల్ 10-62.

టీ: దుప్లాఘడ్ 13-75. గ్రాంట్ 9-69. గంగారామ్ 126-00 న్యూ దాంప్టా 11-50.

మిశ్రమజాబితా: అల్యూమినియమ్ కార్పొరేషన్ 12-06. ఏషియాటిక్ ఆక్సిజన్ 4-94, కాల్మర్ లారీ 144-00 భారత్‌నిధి 5-81, బర్న్స్ ఇన్వెస్ట్‌మెంట్ 5-69 ఎలెక్ట్రిక్ కన్‌స్ట్రక్షన్ 14-00 గుడ్ ఇయర్ 25-59. హిందుసాన్ అల్యూమినియమ్ 28-06 హిందూస్తాన్ డెవలప్‌మెంట్ 4-00, హిందూస్తాన్ నేషనల్ గ్లాస్ 5-50 (ఎస్‌బోనస్) ఇంపీరియల్ టొబాకో 9-28, జార్జి 5 70-00, ఇండియా ప్లాస్టిక్ 7-00 ఇండియన్ ట్యూబ్ అండ్ వెయిల్ 7-44, కె.కె. సింథటిక్ 15-00. జయశ్రీ టీ 14-10. మోహన్‌మీకిన్ డివెరీస్ 15-81. నేషనల్ ఇన్సులేటెడ్ కేబుల్ 24-25. పాలిమార్ వైర్ 7-87. పిరనిల్క్ 8-87, యూనివర్సల్ కేబుల్ 16-25 యూనివర్సల్ ఎలెక్ట్రిక్ 9-50. ఉషా మార్టిన్ 13-75, యూనివర్సల్ ఇండస్ట్రీస్ 7-75, మెటల్ కార్పొరేషన్ 6-87, చార్మియా 14-12, అల్కాలీ 29-25 ఇండియన్ ఎక్స్‌ప్లోజివ్ 23-81 ఆగా ఎలెక్ట్రిక్ 118-00. బజారస ఎలెక్ట్రిక్ 13-25, స్టార్ ప్రోడక్ట్స్ 8-37. టిటాఘడ్ 9-69 నిర్పూర్ 13-62. ఇండియా స్టీల్ఫిప్ 8-94.

వివిధ రెస్పాన్సిబిలిటీలు:-న్యూఎక్స్‌టోరియా 0-72, ఆక్ల్యాండ్ [రెండవది] 51-25, వైహాటీ [రెండవది] 56-00

బొంబాయి మార్కెట్

శనివారం, 11-2-1967

వెండిరేకు	869-00
లవంగాలు	285-00
మిరియాలు	194-00
పాదరసము	7400-00
పుదీన	116-00
కర్పూరం	26-50

మూసెగింజలు రెడీ

వేరుసెనగ పెద్దవి	106-00
నిజాం	108-00
కోరమాండల్ రెడీ	112-50
వేరుసెనగ మూసె	45-50
అవిసె చిన్నవి	88-00
అవిసె పెద్దవి రెడీ	94-00
అవిసెమూసె రెడీ	44-25
ఆముదాలు (మద్రాసీ)	75-00
ఆముదాలు పెద్దవి	73-50
ఆముదం (మొదటిది)	39-00
ఆముదం (రెండవది)	35-00
కొబ్బరినూనె రెడీ	46-50

విపద పార్టీలపట్ల వరంగల్ జిల్లా ప్రజల వైఖరి

(1వ పేజీ తరువాయి)

చాలు" కొందరు కాలేజీ విద్యార్థుల మాటలివి.

ప్రజలను మెప్పించలేని ప్రచారాలు

కొందరు అభ్యర్థులనుచూచాను వారి ప్రసంగాలు విన్నాను ప్రచార ధోరణులు గమనించాను. వాదనాబలం అంతగా కనిపించలేదు గతంలో సాధించిన ఘనతను కాంగ్రెస్ ప్రచారం చేసుకొంటున్నది. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలకు జవాబు చెప్పడమే కాంగ్రెసుకు కష్టంగా ఉంది. వినియోగవస్తువుల కొరతను నిర్మూలించాలి.

స్వేచ్ఛావాణిజ్యం సంపూర్ణ ఆర్థిక స్వాతంత్ర్యం ఉంటేనే అది సాధ్యం. ఇదివ్యతంత్రపార్టీ ప్రచారం. "ఇక్కడి సాంకేతిక శాస్త్ర సంస్థలలో వందలాది మంది చదువుతున్నారు. వారికి ఉద్యోగాలు కావాలికదా! నేను ఇక్కడ కొత్త పరిశ్రమలు నెలకొల్పుతాను." అంటున్నారు. స్వతంత్రపార్టీ టిక్కెట్ పై లోక్ సభకు పోటీచేస్తున్న పారిశ్రామికవేత్త

వర్తక వర్గం చిరాకు

ప్రభుత్వం పన్నుల విధానంవల్ల వాణిజ్యపు పన్నుల శాఖలోని చిన్న చిన్న ఉద్యోగములు వ్యాపారవర్గాన్ని బాధిస్తుండడంవల్ల వర్తకులు చిరాకు పడుతున్నారు. కాంగ్రెసేతర పట్ల వారికి విముఖత వారి వ్యతిరేకత పెరుగుతూంది. చాలా మంది జనసంఘాన్ని బలపరుస్తున్నట్టు కనిపిస్తోంది లోక్ సభకు జనసంఘం కూడా అభ్యర్థిని నిలబెట్టింది.

ఎవరి సమస్యలు వారివే!

ఎన్నికల హడావుడి. గోల చెవులను గింగురెత్తిస్తోందని గృహిణుల బాధ. కొందరికి మాత్రం ఈ గొడవంతా బాగానే ఉంది. ముద్రణాలయాలు రాత్రింబవళ్ళు నిర్విరామంగా పనిచేస్తున్నాయి. అక్షర సంఖ్యలో సమానావోటు కాగితాలు. పోస్టర్లు అచ్చువేయాలికదా! నిరుద్యోగులలోకొందరి సమస్య తాత్కాలికంగానైనా తీరింది. ఎవరో ఒక అభ్యర్థి పక్షాన వాళ్ళకు పని దొరుకుతుంది. ఒక యువకుడు కనిపించాడు. ఒక అభ్యర్థికోసం అతడు ఆవేశంతో ఉత్సాహంతో ప్రచారం చేస్తున్నాడు.

"ఏమిటి అక్షణ!" అని ప్రశ్నించాను.

"ఆయన వాగ్దానంచేశారు. ఎన్నికల తరువాత నాకు ప్రభుత్వోద్యోగం ఇప్పిస్తారు." అని సమాధానం. ఈ యువకుడు మెట్రిక్ పాసయినవాడు. సెప్టెంబర్ లో పరీక్షలు అయిపోయినప్పటి నుండి నిరుద్యోగిగానే ఉన్నాడు.

ప్రతిపక్షాలకు ప్రాణంపోస్తున్న కాంగ్రెస్ చీలికలు

జిల్లాలో ఎక్కడచూసినా, కాంగ్రెసు పార్టీలో చీలికలే చీలికలు. ఒక ముఖారమరొక ముఖానికి లోలోపలినుండి దెబ్బ తీయడమే ప్రస్తుత కార్యక్రమం. జిల్లాలో మొత్తం ఆరు అసెంబ్లీ స్థానాలు 12. కాంగ్రెసు పార్టీలోని అధికార వర్గం తొమ్మండుగురినీ, తిరుగుబాటువర్గం ముగ్గురినీ నిలబెట్టింది డోర్నకల్, చేర్యాల, వరంగల్ అభ్యర్థులు తిరుగుబాటు వర్గం వారు. ప్రతి నియోజకవర్గంలోనూ ఒకటే వరస. తమ ముఖానికి కాంగ్రెసు అభ్యర్థితో పోటీ చేస్తున్న ఇండిపెండెంట్ నో, కమ్యూనిస్టునో, స్వతంత్ర అభ్యర్థినో బలపరుస్తున్నారు కాంగ్రెసు వారలు.

జిల్లాలోని ఒకేఒక లోక్ సభ స్థానం టికెట్ తిరుగుబాటువర్గానికి దక్కింది. ఈ అభ్యర్థి శ్రీ సురేంద్రరెడ్డి ప్రస్తుతం పత్యుడే.

రాజకీయ హత్య?

డోర్నకల్లు అసెంబ్లీ స్థానానికి రాష్ట్ర సివిల్ సప్లయిలశాఖ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి మరొకసారి పోటీ చేస్తున్నారు. ఆయన ప్రధాన అనుచరులలో ఒకరిని శాళ్ళ సంకీస గ్రామంలో ఘోరంగా హత్య చేశారు. జిల్లా రాజకీయరంగంలో ఇది పెద్ద సంచలనం రేపింది. ప్రశ్నలూ, సందేహాలూ పరంపరగా లేస్తున్నాయి. ఇది రాజకీయ హత్యేనా? మరే సమాధానాన్ని ప్రజలు ఆమోదించలేక పోతున్నారు.

ఈ ఘోర దురంతానికి ప్రత్యర్థి వర్గానిదే బాధ్యత అని కొందరు అంటున్నారు. ఈ సంఘటనపై సమగ్రంగా దర్యాప్తు జరగనంతవరకు నిజమేమిటో తెలియదు. అంతవరకూ కారణమున్నా లేకపోయినా ప్రజలు వేరేమాటనమ్మరు.

శుక్రవారంనాడు ఈ ఊరికి వెళ్ళాను మహబూబాబాద్ నుండి ఈ ఊరికి జీప్‌లో తప్ప వెళ్ళలేము. నేను అక్కడికి చేరుకునేసరికి రాత్రి చాలా ప్రొద్దుపోయింది.

కొందరు గ్రామపెద్దలు కలిశారు. ఇది రాజకీయ హత్యేనని వారి అభిప్రాయం. ఇదే నిజమైతే, ఈ ఎన్నికలో దేశంమొత్తంమీద జరిగిన మొట్టమొదటి రాజకీయహత్య ఇదేఅవుతుంది.

హతుని పేరు శ్రీ బి. పరమేశ్వరయ్య. ఐదుగురు వ్యక్తులు ఆయనను ఇంటిముందు లైటులాగారట. కర్రలతో, ఇనుప తుపాకులతో కొట్టారట. ఆయన గురువారం ఉదయం మరణించాడు.

శాళ్ళసంకీస ఒక కుగ్రామం. అరవై దాకా ఇళ్ళుంటాయి. చిన్న చిన్న బజార్లున్నాయి ఊరు నిరామయంగా కన్పిస్తుంది అక్కడక్కడా కన్పించే విద్యుద్దీపాలు తప్ప ఊరిలో ఆధునాతనత్వం వాసనలుకూడా లేవు

పరమేశ్వరయ్య నాటు ఆయుర్వేద వైద్యుడు. పలుకుబడిగలవాడు. శ్రీ రామచంద్రారెడ్డికోసం ఆయన గట్టి ప్రచారంచేశాడు. కాంగ్రెసుకే అండగా నిలవాలని విజ్ఞప్తి చేస్తున్న పోస్టర్లు ఆయన ఇంట్లో కన్పించాయి ఈ పోస్టర్లమీద నెహ్రూ, శాస్త్రి ఇందిరాగాంధీ చిత్రాలు ఉన్నాయి.

పరమేశ్వరయ్య మరొక పెద్దమనిషి ఆ రాత్రి వోటర్లను కలుసుకొనడానికి వెళ్ళాలనుకున్నారు, ఆయన పరమేశ్వరయ్య ఇంటికి వస్తుండగా దారిలోనే ఆగిపోవలసివచ్చింది. దూరంనుండే ఈ దురంతాన్ని చూశారు

విషమించిన పరిస్థితులు

శాళ్ళసంకీసకు 7 మైళ్ళ దూరంలో కొరివి అనే ఊరుంది. అక్కడ మంత్రి రామచంద్రారెడ్డి గారిని చూశాను ఆయన చాలా క్రుంగిపోయినట్టు కనిపించారు. ఈ దుర్ఘటన జరిగినప్పటినుండి ఆయన కంటిమీద రెప్ప వేయలేదని ఆయన అనుచరులు చెప్పారు.

"పరిస్థితులు ఈ దశలో ఉన్నాయి" అన్నారాయన కాంగ్రెసే నమ్ముకొన్న కార్యకర్తను పొట్ట పెటుకొనే దాకా వచ్చింది. వ్యవహారం ఈ దుర్భర పరిస్థితులను చూడలేక పోతున్నాను." అని ఆయన ఆవేదన పడ్డారు.

భూస్వాములకు శత్రువైన "భూస్వామి"

శ్రీ రామచంద్రారెడ్డి "భూస్వామి దేశముఖ్" అంటారు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల ప్రజలు. దేశ్‌ముఖ్ వ్యవస్థను కూకటి వేళ్ళతో పెల్లగించడానికి ఆయన నిర్విరామంగా పోరాడుతున్నాడనిస్థానికులంటారు. సమితులలో ఇతర ముఖ్యపదవులలో ఆయన సామాన్య కుటుంబాల వారినే ఎన్నిక చేయించారు. స్థానిక భూస్వాములకు ఆయన ప్రబల శత్రువు

డోర్నకల్ లో ఇండిపెండెంట్ గా స్థానిక న్యాయవాది శ్రీ వనం లక్ష్మీనారాయణ పోటీ చేస్తున్నారు. ఈయనకు కాంగ్రెసులోని అధికార వర్గం మద్దతుఉన్నదనిజాబితాటంగాచెప్పకొంటున్నారు. ఈయనే కాదు మరొక అభ్యర్థి కూడా ఉన్నారు. స్వతంత్రపార్టీ అభ్యర్థి శ్రీ బి. బిక్కోజీ నాయక్ డోర్నకల్ లో మొదటినుండీ కాంగ్రెస్ గెలుస్తున్నది. గత ఎన్నికల్లో ముఖాముఖి పోటీ జరిగింది. శ్రీ రామచంద్రారెడ్డి 7468 వోట్ల మెజారిటీతో ఇండిపెండెంట్ ను వోడించారు.

చతుర్ముఖ పోటీలో హయగ్రీవాచారి

తెలంగాణా ప్రాంతీయసంఘం అధ్యక్షుడు శ్రీ టి. హయగ్రీవాచారి ఈసారి ఘనపురం నుండి పోటీ చేస్తున్నారు 1962లో ఆయన ధర్మసాగరం నుండి నెగ్గారు. ఇప్పుడు ఆ నియోజకవర్గం రద్దయిపోయింది. ఈయనకు పోటీగా మితవాద కమ్యూనిస్టు శాసనసభ్యుడు శ్రీ పి. మోహన్ రావు ఉన్నారు అసలు పోటీ ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ తోకల లక్ష్మారెడ్డితో నే తిరుగుబాటు కాంగ్రెసు వాదులు ఈయనకు తోడ్పడుతున్నారని కూడా చెప్పుకొంటున్నారు, వీరంతాగాక స్వతంత్రపార్టీ అభ్యర్థి శ్రీ రావుల ముకుంద రెడ్డి కూడా ఉన్నారు.

వాత అభ్యర్థుల కొత్త పోటీ

నరసంపేట మొదటినుండీ కమ్యూనిస్టులకు బలమైన కేంద్రం 1962 ఎన్నికలలో ముఖాముఖి పోటీ జరిగింది. ఇప్పుడు పోటీచేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కటంగూరు సుదర్శన్ రెడ్డి అప్పుడు పరాజయం పొందారు. కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ కొండవలి వెంకటేశ్వరరావు 4418 వోట్ల మెజారిటీ తెచ్చుకొన్నారు. వీరిద్దరూ మరొకసారి రంగంలో ప్రవేశించారు ఈసారి ఇంకొక ఇద్దరుకూడా దూకారు. స్వతంత్రపార్టీ: శ్రీఎస్ రంగారావు మితవాద కమ్యూనిస్టు శ్రీ కందిపి రామారెడ్డి. అతివాద కమ్యూనిస్టు. స్వతంత్రపార్టీ అభ్యర్థికి తీవ్ర పోటీఉంది

వరంగల్ పురపాలక సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీ పి. ఉమారెడ్డి, జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షుడు శ్రీ తక్కళ్ళపల్లి పురుషోత్తమరావుతో గట్టిపోటీలో ఇరుక్కొన్నారు. ఇదివరదన్న పేట నియోజకవర్గం, అధికార తిరుగుబాటు వర్గాల మధ్య తీవ్రపోరాటంజరుగుతున్న నియోజకవర్గాలలో ఇదొకటి.

వరంగల్ లో లోక్ సభస్థానం ఈసారి ఒక్కటేఉంది. అభ్యర్థులనలుగురున్నారు ప్రస్తుత సభ్యుడు శ్రీ రామ సహాయం సురేందర్ రెడ్డి ఉపఎన్నికలో మహబూబాబాద్ నుండి గెలిచారు. స్వతంత్రపార్టీ శ్రీ పి. ఎస్. కాల సుబ్రమణ్యన్. జనసంఘం శ్రీ ఎల్. ఎస్. రాజు. ఇండిపెండెంట్ శ్రీ ఆర్. యాదగిరిరావు కాకెడ్డులు- నక్షత్రానికే గట్టి పోటీ.

అధిక వేతనాలకై టెలిగ్రాఫ్ సిబ్బంది సామూహిక సెలవు

హైదరాబాద్, ఫిబ్రవరి 11 (పి.టి.ఐ)

వేతనాల పెంచివుంటకై నిబంధనల మేర పనిచేయాలనే ఉద్యమాన్ని ఇటీవల ఆరంభించిన టెలిగ్రాఫ్ సిబ్బంది నిన్నటి నుండీ రెండు రోజుల పాటు సామూహికంగా సెలవుపెట్టడం ద్వారా తమ ఉద్యమాన్ని ఉధృతం చేసారు.

నగరంలోనూ, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలోనూ ఆ ఉద్యమాన్ని పురస్కరించుకుని అధికశాతం సిబ్బంది ఉద్యోగులు ఆఫీసులకు హాజరు కాలేదు. సికిందరాబాద్ టెలిగ్రాఫ్ ఆఫీసులో 82 మందికి ఒక్కరు మాత్రమే ఈరెండు రోజులూ పనికి హాజరైనారు. దానివల్ల అత్యవసరమైన టెలిగ్రాములనుమాత్రమే పంపడానికి వీలైనది. హైదరాబాద్ టెలిగ్రాఫ్ ఆఫీసులో మాత్రం 50శాతం మేర ఉద్యోగులు డ్యూటీకి వచ్చినట్టు అధికారులు చెప్పారు.

మూములు (ఆర్డినరీ) టెలిగ్రాములలో కొన్నిటిని పోస్టుద్వారా పంపుతున్నట్టు కాకినాడ నుండి సమాచారం అందినది.

సుమారు 20 మంది ఉద్యోగులు గత మూడు రోజులుగా సిక్ లీవ్ పెట్టిన కారణంగా పని స్తంభించిపోయినదనీ వార్తా పత్రికలకు సంబంధించిన టెలిగ్రాములనుపంపడానికిమాత్రంపర్యాట్లు జరిగాయనీ, అధికారులు తెలిపారు.

రాజమండ్రి ఆఫీసులో తొమ్మిదిమంది సిక్ లీవ్ పెట్టారు. అక్కడి నుండి మామూలుగా రోజుకు 200 టెలిగ్రాములు పంపేవీలున్నది. ఈఉద్యమం వల్ల నిన్న 25 టెలిగ్రాములుమాత్రమే రాజమండ్రి నుండి ఇతర ప్రాంతాలకు చేరాయి.

పార్టీకిగల పలుకుబడిని ఆధారం చేసుకొని వారు నిర్భయ ధైర్యంతో ఉన్నారు. కార్మికవర్గాల శ్రేయస్సుకై కమ్యూనిస్టుపార్టీ చేసిన సేవను వారు కృతజ్ఞతతో భావిస్తున్నారు. కాంగ్రెసీ వర్గాలలో ముఠాలు ఏర్పడడం, జనసంఘపార్టీ ఎన్నికల రంగంలో ప్రవేశించడం మొదలైన కారణాలవల్ల వోట్లు రెండుపార్టీల అభ్యర్థులకు చీలిపోవగలవని వారు అభిప్రాయపడుతున్నారు. వోటర్లలో కాంగ్రెసు పట్ల సహజంగా ఏర్పడిన విముఖత్వంకూడా కమ్యూనిస్టు అభ్యర్థి విజయానికి తోడ్పడగలదని కమ్యూనిస్టు కార్యకర్తలుచెపుతున్నారు కాని కాంగ్రెస్ కు వ్యతిరేకంగా వెళేవోటు ఇతరపార్టీల అభ్యర్థులకు అనుకూలంగా వుండవచ్చును.

ముషీరాబాద్ నియోజకవర్గం

(1వ పేజీ తరువాయి)

విద్యార్థులు జనసంఘ అభ్యర్థిని బలపరుస్తూ, ఆయనకు అనుకూలంగా సంఖ్యాబాహుళ్యంలో వోట్లు పేరకించడానికి ప్రచారం జరపడం, ఈ నియోజకవర్గంలోని ప్రత్యేకత, కాని ఉస్మానియా విశ్వవిద్యాలయ సిబ్బందిమాత్రం కాంగ్రెస్ అభ్యర్థియైన శ్రీ టి. అంజయ్యకు అనుకూలంగా ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో జంటనగరాలలోని విద్యార్థులు పెక్కు ప్రాంతాలలో నిర్వహిస్తున్న పాత్రగమనార్హమైంది. విద్యార్థులలో అధిక సంఖ్యాకులు జనసంఘ పార్టీకి అనుకూలురు.

తమకే విజయం చేకూరడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ భావిస్తున్నప్పటికి ఎన్నికలలో వెచ్చు వోట్లను పొందే అవకాశాలను సమీక్షించడంలో, పటిష్టమైన కృషి చేయడంలో ఉదాసీనతను చూపడంలేదు. ఇండిపెండెంటు అభ్యర్థియైన శ్రీ రామమూర్తి నాయుడు జనసంఘ అభ్యర్థి మధ్య వోట్లు చీలిపోవడం సంభవం. కాంగ్రెసీ పార్టీ, తీవ్రంగా ప్రచార కార్యక్రమాలను కొనసాగించడంతో, "పరిస్థితి" రోజురోజు మెరుగుపడుతూందని కాంగ్రెసీ కార్యకర్త ఒకరు మా ప్రతినిధికితెప్పారు

పార్టీలో కొందరు విధ్వంసక చర్యలను తలపెట్టకపోయినట్లయితే, కమ్యూనిస్టు అభ్యర్థితోసహా, ప్రత్యర్థులందరినీ సులువుగా ఓడించవచ్చునని కాంగ్రెసీ పార్టీ కార్యకర్తలు అభిప్రాయ పడుతున్నారు.

కమ్యూనిస్టు కార్యకర్తలు కూడా తమపార్టీకే జయం లభిస్తుందని భావిస్తున్నారు. కార్మికవర్గాలలో తమ వ్యక్తిగత పలుకుబడి కారణంగా తమ అభ్యర్థి విజయానికి పనిచేయగలరని వారు నమ్మకంతో ఉన్నారు. ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలు కూడా తమ అభ్యర్థి విజయానికి పనిచేయగలరని వారు ఆశిస్తున్నారు.

శుభవార్త శుభవార్త



రైతులకు వరప్రసాదమువంటి "అశ్వమేధ" క్రూడ్ ఆయిల్ ఇంజను ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు వ్యవసాయ శాఖచే హెచ్.పి.యస్. (3) 1691/66 తి. 19-12-66 నాడు ద్వారా తక్కువధరలో యిచ్చుటకు మంజూరీ చేసిరి. కావున భూస్వాములు వారి అభీష్టమైన అశ్వమేధ ఇంజనును కొని పంటలను బాగా పండించి దేశమును సుభిక్షం చేయండి.

వలయు భూస్వాములు యీ క్రింది వారివద్ద ఖరీదు చేయగలరు.

ఆంధ్రప్రదేశ్ డిస్ట్రిబ్యూటర్లు -

లక్ష్మీ కంపని

7936 A రాణిగంజ్ సికింద్రాబాద్.

ఆంధ్రప్రదేశ్ జిల్లా వారి అమ్మకందార్లు కావలెను.

శుభవార్త! శ్రీసాయిబాబా ప్రసన్నత త్వరపడుడు!!

ఆంధ్ర ప్రఖ్యాత జ్యోతిష్యులు హైదరాబాదు పురజనులకు గొప్ప అవకాశం



వీరు ఫిబ్రవరి 15 వ తేదీ బుధవారం సాయంత్రం గం. 5-00వరకు వుందురు. ఇదివరకే విమానంలో దిగుతారు. సుప్రసిద్ధ సాముద్రిక శాస్త్రి తిప్ప పండిత పండితులు పురజనుల బృందావన్ రూమ్ నెం. 41 ఫోన్: నెం. 44581

వీరు అత్యద్భుత శక్తితో ముఖముచూచి అద్భుతమంగా జోతిష్యము చెప్పగలరు. హస్తముచూచి భూత భవిష్యత్ వర్తమాన కాలములు చెప్పుటలో గొప్ప నైపుణ్యులు. జాతకములుచూచి చెప్పుటలో, వ్రాయుటలో గొప్ప పేరుపొందివున్నారు.

వీరి ప్రత్యేకత, గ్రహశాంతి, గ్రహబాధ, దుష్టగ్రహ సర్పజన్మ, అష్టగ్రహ శాంతిచేయుటలో అరితేరిన నిపుణులు. వీరిఅద్భుత శక్తిచే తన చేతినుండైన ప్రసాదము విభూతి యివ్వటంలో సందేహములేదు.

అనంతపురం జిల్లా కదిరి — ఇట్లు టి. లక్ష్మీనరసింహశాస్త్రి

(B.A.P.)

భారత దేశములో సుప్రసిద్ధులైన హాకీం షాహాజీగారి ప్రఖ్యాతమైన ప్రతిజ్ఞ చికిత్సయే లేదని నిరాశచెందిన రోగులకు

సంతోష వార్త

హాకీం షాహాజీగారు ప్రత్యేకమైన తమ వంశ పారంపర్యముగావచ్చు చికిత్సా విధానమువలన వైద్యవృత్తిలో యొక అలజడిని ఉద్భవింపజేసిరి. అతని ప్రఖ్యాతి భారత దేశములోనే గాక విదేశములలోగూడ ప్రబలియున్నది. అతడు దమ్ము దగ్గు శ్వాస ఉబ్బసము, సొమ్మ, కంఠమాల, అరికాలిమంటలు రక్తము చీముతోసహా అరికాలిమంటలు చెవుడు, తెల్లపూత, కుష్టు, కాళ్ళ నరముల తీపు, వాతపుడు చక్కెరవ్యాధి పనుకాలు, బుద్ధి మున్నగు ప్రమాదకరమైన మరియు చికిత్సయే లేదనుకున్నటువంటి వ్యాధులను ఔషధములచేత లేక ఔషధములను వాడకుండనే చెవి యొక్క ప్రత్యేక నరములో రంధ్రముచేసి కొద్ది దినములవరకు యొక నల్లనిదారమును దానికి కట్టియుంచెదరు. దానివలన రోగి అట్టి వ్యాధి నుండి శాశ్వతముగా విముక్తిని పొందును. మరియు పూర్తి ఆరోగ్యము కాగలదు.

ప్రత్యేకమైన దుర్బలము యొక్క చికిత్స

ఒక వ్యక్తి హృదయము నుండి మరియొక వ్యక్తి హృదయమున కొనంగబడిన ఔషధ వజ్రములచే చేయబడును. ఇంకేకాక నూతన యుగము యొక్క ప్రత్యేక పరికరములు మరియు విజ్ఞాన శాస్త్ర ప్రకారము నవీన అస్త్రశస్త్రములుగూడ ఉపయోగింపబడును. నపుంసకత్వమును పోగొట్టుట, నూతన యవ్వనము నూతన పుష్టి మరియు నవీన పడుచుతనమును పొందుటకై బాణమువంటి చికిత్స అతి రహస్యము మరియు నమ్మకముగా చేయబడును.

సలహాపొందే సమయము :- ఉదయము 8 గం॥ నుండి మధ్యాహ్నము 1 గంటవరకు సాయంత్రము 5 గం॥ నుండి 9 గం॥ వరకు. ఔషధాలయము ఆదివారం మరియు సెలవు దినములలోగూడ తెరువబడియుండును.

ప్రత్యేక గమనిక :- ప్రాంతీయ జిల్లాలలో నివసించు రోగులు ఉత్తర ప్రత్యుత్తరముల ద్వారా ఉపచారమును పొందవచ్చును.

దవాఖాన జీవన్ సుధార్ అండ్ ఫార్మసీ

బ్రాంచులర్ క్వార్టర్సు (మొదటి అంతస్తు) నిజామ్ పాలిరోడ్ మోజంజాహీమార్కెట్ - హైదరాబాద్-1. ఫోన్ నెం. (44975)

శస్త్రచికిత్స లేకుండా 24 గంటలలో విశ్రాంతి పొందగలరు

ఒకవేళ మీరు చిన్నతనములో చెడుగాతిరిగినను లేక వయసుమాటిన కారణంగా బలహీనతగాను మరియు అనేక విధములుగా సాధారణమైన మందులను తీసుకొనుటవలనరోగము వయసుకాక విసుగుచెందిన యెడల ఈ దినమే ప్రఖ్యాతిగాంచిన

డా॥రాయ్ గవర్నమెంట్ రిజిస్టర్డ్ సెక్స్ స్పెషలిస్టు

చాలావిధములైన గుప్తరోగములను వయసుచేసిన వారిని కలుసుకొని పోగొట్టుకున్న శక్తిని ఆరోగ్యమును యౌవనమును మరల 24గంటలలో పొంది తమజీవితమును సుఖవంతము చేసుకొనుడు.

నరములయొక్క బలహీనతకు మందువల్లనేగాక విద్యుచ్ఛక్తి యంత్రములవలనకూడా బాగు చేయబడును. దీనివలన అతిస్వల్పకాలములో విశ్రాంతి పొందగలరు.

సంప్రదించు సమయము. ఉ. గం.8-00నుండి గం.1 సా. గం.4నుండి 9-30

రాయ్ మెడికల్ హాల్

1వ అంతస్తు, సెంట్ పాట్రిక్స్ రోడ్ మనోహర్ టాకీస్ సమీపమున సికిందరాబాద్

అందులో తేడా లేదు

రిట్రేడ్స్ మరియు

కొత్త టైర్లమధ్య... ఖరీదు మినహా!



ఎక్కువ మైలేజితో చక్కగా నిర్మించిన రిట్రేడ్‌లను మీకు త్వరితంగా డెలివరు చేయడానికి మేలురకానికి చెందిన వస్తువులను ఆధునిక రిట్రేడింగ్ పాంకేతికాలను మేము ఉపయోగిస్తాము-కొత్త టైర్లకంటే ధర తక్కువకూడాను. మా సరికొత్త టైరు మౌల్డ్స్ అరిగిపోయిన మీ పాత టైర్లను పరికొత్త టైర్లుగా చేస్తాయి.

డెక్కన్ టైర్ రిట్రేడింగ్ కం.,

పోస్టు బాక్స్ నెం. 1623 రాణిగంజ్, సికిందరాబాద్

ఫోన్లు: 72677, 72733 74196 * తంతి: TYRETREADS.

పుల్లీ బౌలి, హైదరాబాద్. ఫోన్: 34860-43857

ఏనుగు మార్కు రిబిల్ టైర్లు

నోటీసు

హైదరాబాద్ అర్బన్ తాలూకాలో వున్న లాలాగూడాలోని 20, 21, 23 24 25 26 సర్వే నెంబర్లలోగల 7 ఎకరాల ఒకగుంట భూమిని హైదరాబాద్ లాలాపేట వాస్తవ్యులైన శ్రీ గోకిలార్ ర

వెంటనే కావలెను

రిఫ్రాక్టరీ మాసన్లు:

మెల్టింగు ఫర్నేసులలో రిఫ్రాక్టరీ ఇటుక పనియందు అనుభవము కలిగి యుండవలెను. వీరికి వేతనము ఎంత కావలసినదీ తెలియ పరుచుగా ఆంధ్ర ఫౌండ్రీ అండ్ మెషిన్ కంపెనీ లిమిటెడ్ 28, సరోజినిదేవి రోడ్ సికింద్రాబాద్-26, అడ్రసుకు 20-2-67 తేదీ లోపల దరఖాస్తులు పంపవలెను.

వివాహములు, అన్ని శుభకార్యములకు

అందమైన చీరెలు

మరియు

వసంతైన సూటింగులకు

ఫ్యాషన్స్

పార్కులేన్. ఫోన్: నెం 72258

సికిందరాబాద్

శ్రీ పురుషులకు నమ్మకమైన టైలరింగ్

(A.A.)

వివాహాది శుభకార్యములకు

బనారస్, కాంచీపురం ధర్మవరం చీరెలు

దేహాతి మరియు ఫ్యాన్సీ రకాలు

సరసమైన ధరలకు లభించును

వెంకటరమణ బనారస్ సిల్క్‌హౌస్

ఆంధ్రబ్యాంక్ ఎదుట. సికిందరాబాద్.

ఫోన్: 78548

ఫుట్బాల్ అండ్ పాటరీ (ట్రాన్స్‌పోర్ట్) ప్రయివేట్ లిమిటెడ్

మహాత్మాగాంధీరోడ్ నెం. 61 (రాణీగంజ్ చౌరాస్తాలో మా సికిందరాబాద్ బ్రాంచిని 13-2-1967 నుండి ప్రారంభిస్తున్నామని తెల్పుటకు సంతసించుచున్నాము

హెడ్డాఫీసు: కొల్హాపూర్ బ్రాంచి: బేగంబజార్, మా సర్కులర్ రోడ్ వద్ద. హైదరాబాద్ 12 ఫోన్: 46158

జి.పి.టి ద్వారా వెళ్లే ఫ్రెయిట్ ఆగదు

నేడేచూడండి! నేడేచూడండి!!

శ్రీజ్యోతి పిక్చర్స్

అడుగుజాడలు

దర్శకత్వం: పాణి క్య

ఎన్. టి. రామారావు జమున, ఎస్. వి. రంగారావు, రేలంగి

జగత్-సైదాబాద్

నేడు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

నేడే చూడండి! నేడే చూడండి!!

"మేరే సనమ్"

(ఈస్ట్‌మన్ కలర్)

ఆశాపరేఖ్. విశ్వజిత్. ప్రాణ్. ముంతాజ్

అమర్ (చిల్కలగూడ)

నేడు, 3 ఆటలు: 3-30, 6-30, 9-30

విజయవంతంగా నడుస్తున్న 150వ రోజు

నేడే చూడండి!

ద్వేషాన్ని ప్రేమతో జయించవచ్చునన్న మహాత్ముని మహోపదేశాన్ని అక్షరాల అమలు పరచిన చిన్నారి పాపల విచిత్ర గాథ!

ఏవిఎమ్ వారి

లేత మనసులు

డైరెక్షన్: కృష్ణన్ పంజు

మాటలు: D.V.నరసరాజు • సంగీతం: వీరమణి & కమలి

పాటలు: దాశరథి, కొసరాజు, ఆరుద్ర, వీటూరి • నృత్యం: అలీ, ప్రభాస్ ఎంటర్‌ప్రైజెస్ • నిర్మాత: A.V.M. ప్రొడక్షన్స్

దీపక్-హైదరాబాద్

2-00, 5-45, 9-30

10వ వారం!

ప్రభాత్ ఖమ్మంమెట్టు | అశోక్ నిజామాబాద్ | రోజ్ కరీంనగర్

5వ వారం!

లక్ష్మి-రామవరం | నరసింహ-నాగార్జునసాగర్

మద్రాస్‌లో వజ్రాల దగా కేసు

ఒకపోలీసు హెడ్ కానిస్టేబిల్ ఇద్దరు కానిస్టేబిల్స్ అరెస్టు

మద్రాస్, ఫిబ్రవరి 11 (యుఎన్ఐ)

ఇరవై ఐదు వేల రూపాయలు ఖరీదు చేసే 78 వజ్రాలదగా కేసుసందర్భంలో ఒక పోలీసు హెడ్ కానిస్టేబిల్ ను, ఇద్దరు పోలీసు కానిస్టేబిళ్ళను నిన్న టి రోజున మద్రాసు నగరంలో అరెస్టు చేశారు.

రమారమి 15.96 కారట్లు తూకం గల వజ్రాలన్నిటిని వారివద్ద స్వాధీన పరచుకొన్నారు.

నగరంలో వజ్రాలనుకొనే ఒక వర్తకుని పేర జనవరి 25వ తేదీనలోంబాయిలోని ఒక సంస్థనుండి కవరులో పంపబడిన 78 వజ్రాలను ఇద్దరు పోలీసు కానిస్టేబుళ్ళు పట్టుకొని తన నిజాయితీని రుజువుపరచుకోవాలని నిర్బంధించినట్టు ఆరోపించబడింది. అప్పుడు వజ్రాలవర్తకుడు శ్రీ మనూకాంత్ తన నిజాయితీని రుజువు పరచుకోవడానికి సాక్షులకోసం వెళ్ళి. చివరికి సాక్ష్యాలను వెంట పెట్టుకొనిరాగా నిర్ణీత స్థలంలో పోలీసులలో ఒక్కరుకూడా లేరు.

శ్రీ మనూకాంత్ పోలీసు అధికారులకు ఫిర్యాదు చేశారు. పోలీసు అధికారులు దర్యాప్తు జరిపి ఒక హెడ్ కానిస్టేబుల్ ను. ఇద్దరు పోలీసు కానిస్టేబుళ్ళను అరెస్టు చేశారు.

వజ్రాల వర్తకునకు ఇన్సూరుకవరును బట్వాడా చేసిన తపాలా బంట్రోతును మరొక వ్యక్తినికూడా ఈ దగా సంఘటన సందర్భంలో అరెస్టుచేశారు

విక్రమ సారాభాయ్ సోవియట్ పర్యటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11 (పి.టి.ఐ)

అణుశక్తి వ్యవహారాల సంస్థ అధ్యక్షుడు శ్రీ విక్రమ సారాభాయ్. సభ్యుడు శ్రీ ఎల్. కె. ఝా మూడు రోజుల సందర్శనపై రేపు మాస్కో వెడతారు.

అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించుకోవడంలో భారత-రష్యాల మధ్య ఒక ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికిగల అవకాశాల గురించి వారిద్దరు సోవియట్ అధికారులతో చర్చలు జరుపుతారని తెలుస్తున్నది.

త్వరితగతిని పారిశ్రామికాభివృద్ధి జరగకపోతే అనేక మంది ఇంజనీర్లకు నిరుద్యోగం తప్పదు

విద్యుచ్ఛక్తి బోర్డు ఛీఫ్ ఇంజనీరు శ్రీ తిమ్మయ్య హెచ్చరిక

హైదరాబాద్, ఫిబ్రవరి 11 (యు. ఎన్. ఐ.)

పారిశ్రామికాభివృద్ధి శీఘ్రగతిని జరగని పక్షంలో దేశంలోని 130 ఇంజనీరింగ్ కళాశాలలనుండి ప్రతి సంవత్సరం ఉత్తీర్ణులౌతుండే అనేక మంది నిరుద్యోగులుగా ఉండిపోవలసిన పరిస్థితి ఏర్పడుతుందని రాష్ట్రవిద్యుచ్ఛక్తి బోర్డు ఛీఫ్ ఇంజనీర్ శ్రీ ఓ. తిమ్మయ్య నేడు ఇక్కడ అన్నారు.

"ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్" రాష్ట్ర శాఖ 29వ సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహిస్తూ శ్రీ తిమ్మయ్య పై విధంగా అన్నారు.

గత సంవత్సరం దేశంలోని 130 కళాశాలలనుండి 10 800 మంది ఇంజనీర్లు ఉత్తీర్ణులై వచ్చారు. ఇదే విధంగా కళాశాలల అభివృద్ధి జరిగితే 1973 సంవత్సరంలో ఇంజనీర్లుగా ఉత్తీర్ణులయ్యే వారి సంఖ్య 27 వేల వరకు ఉంటుంది

ఇంజనీర్లు సంఖ్యతో పాటు పారిశ్రామికాభివృద్ధి కూడా త్వరితగతిని జరగకపోతే ఇంజనీరింగ్ వృత్తికి భవిష్యత్తు అంధకారం కాగలదని శ్రీ తిమ్మయ్య అన్నారు.

సాంకేతిక సంస్థలు అసంఖ్యాకంగా పెరిగిపోవడంవల్ల విద్యాప్రమాణాలు పడిపోయినవని ఆయనఅన్నారు.

అధ్యాపకులు, పరికరాలు, వసతి సౌకర్యం మొదలైన విషయాలలో ఇంజనీరింగు సంస్థలు మరింత శ్రద్ధగైకొనడం అవసరమని ఆయన సూచించారు.

పరిశ్రమలకు, సాంకేతిక సంస్థలకు మధ్య సన్నిహిత సంబంధాలు ఉండడం అవసరమని అటువంటి సాన్నిహిత్యం ఉంటే ఆయా సంస్థలనుండి శిక్షణ పొంది ఇంజనీర్లయ్యేవారికి పారిశ్రామిక సంస్థలలో సరైన అవకాశాలు లభ్యపడగలవనీ ఆయన అన్నారు.

కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన అఖిలభారత ఇంజనీరింగ్ సర్వేక్షణత్వరలో అమలులోకి రావాలని శ్రీ తిమ్మయ్య విజ్ఞప్తి చేశారు.

సమావేశాన్ని గుజరాత్ మాజీ గవర్నర్ శ్రీ మెహిదినవాజ్ జంగ్ ప్రారంభించారు. పారిశ్రామికాభివృద్ధి స్థాపిలో తోడ్పడ వలసిందిగా ఇంజనీర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు.

ఇంజనీర్ల ఇన్‌స్టిట్యూట్ రాష్ట్ర శాఖకు శ్రీ తిమ్మయ్య అధ్యక్షుడుగా ఎన్నికైనారు.

రుద్రసాగర్ నూనెబావి ప్రమాదంపై త్వరలో నివేదిక సమర్పణ

డెహరాడూన్, ఫిబ్రవరి 11 (యు. ఎన్. ఐ)

రుద్రసాగర్ చమురుగనులలో 25వ నెంబరు బావివద్ద ఇటీవల సంప్రాప్తించిన అగ్నిప్రమాద సంఘటనపై దర్యాప్తు జరపడానికి చమురు, సహజ వాయువు కమిషన్ శుక్రవారంలో నెలకొల్పిన దర్యాప్తు సంఘం ఆరు వారాలలో నివేదికను సమర్పిస్తుంది.

చమురుబావిలో పేలుడు సంప్రాప్తించడానికి గల కారణాలను సీనియర్ అధికారులు, కమిషన్‌కు చెందిన సాంకేతిక నిపుణులు. స్వయంగా అక్కడికి వెళ్ళి పరిశీలిస్తున్నారు.

కమిషన్ ప్రతినిధి ఈ విషయాన్ని ఇక్కడ యు. ఎన్. ఐ. విలేకరికి చెప్పారు. రుద్రసాగర్ సంఘటనపై న్యాయమూర్తి విచారణ అవసరమని సాంకేతిక నిపుణుల దర్యాప్తు చాలునని ఆయనచెప్పారు.

ఘటకేశ్వర్‌లో పాఠశాల విద్యార్థుల స్వపరిపాలనాదినం

ఘటకేశ్వర్, ఫిబ్రవరి 11

స్థానికజిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈనెల 7వతేదీనస్థానిక స్వపరిపాలనాదినం జరిపి, ఆయా ఉపాధ్యాయుల నిబ్బందిని, పాత్రలను మిక్కిలి సమర్థతతో నిర్వహించారు. పాత్రల పోషణలో ఉత్తములుగా ఎన్నికచేయబడిన వారికి బహుమతులను ఇవ్వడానికి నిర్ణయించినారు. క్రమశిక్షణ, యూనిఫారమ్ కలిగినందుకు 7వతరగతి 'బి' సెక్షన్‌కు లభించింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎం. కేవుడు రావు, విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. పాఠశాల వార్షికోత్సవంనాడు ఈ బహుమతులు ఇవ్వబడుతాయని ప్రధానోపాధ్యాయుడు చెప్పారు.

భారత వాణిజ్య ప్రతినిధివర్గం కైరో చేరిక

కైరో, ఫిబ్రవరి 11 (పి.టి.ఐ)

భారత, ఐక్యఅరబ్ రిపబ్లిక్ యుగోస్లావియాల మధ్య వాణిజ్యసంబంధాల గురించి కైరోలో చర్చలలో పాల్గొనే నిమిత్తం వాణిజ్య మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఆహుజా నాయికత్వాన భారత ప్రతినిధి వర్గం నిన్న ఇక్కడకు చేరుకుంది

అధికారికంగా కైరో పర్యటన ఈ నెల 14న ప్రారంభం కానుంది. ఈ లోగా, భారత ప్రతినిధివర్గం అరబ్ రిపబ్లిక్ అధికారులతో జరుపుతారు.

సంచులకువాడే నూలు వస్త్రంపై ఎగుమతి సుంకం తగ్గింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11 (యు.ఎన్.ఐ)

సంచులకు ఉపయోగించే నూలు వస్త్రంపై ఎగుమతి సుంకాన్ని 600 రూపాయల నుండి 200 రూపాయల వరకు తగ్గించారు. ఆ తగ్గింపు నేటి నుండి అమలులోకి వచ్చింది.

వాణిజ్య ప్రతినిధుల అభ్యర్థనమేరకు వస్త్రంపై సుంకాన్ని తగ్గించారు.

విజయవాడలో విద్యుచ్ఛక్తి శాఖ సిబ్బంది ప్రదర్శనలు

విజయవాడ, ఫిబ్రవరి 11 (పి.టి.ఐ)

విజయవాడవిద్యుచ్ఛక్తి శాఖనిబ్బంది దాదాపు 700 మంది నిన్నటి రోజుది ఇక్కడ పెద్ద ఊరేగింపు జరిపి, తమ కోర్కెలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని నినాదాలు చేశారు.

ప్రభుత్వ సిబ్బందికి ఇచ్చిన ప్రకటనలో తమకు కూడా కరువుభత్యం మంజూరు చేయాలని కోరుతూ గత జనవరి 29 నుండి సిబ్బంది సమ్మెను జరుపుతున్నారు.

ఆరు నెలలవాడ ఇరవైనాలుగు గంటలపాటు ప్రభుత్వం విద్యుచ్ఛక్తి శాఖ సిబ్బంది కోర్కెలను నెరవేర్చేవరకు సమ్మెను కొనసాగించాలని నిర్ణయించారు.

బలము మరియు శక్తికోసం!

హెల్త్ కోసం సంపూర్ణ మల్టీ

Bournvita

THE IDEAL FOOD DRINK FOR STRENGTH AND VIGOUR

కేడబరీస్ బోర్న్‌విటా

బోర్న్‌విటా పోషకత్వంనకు సమతిత మైనది. కండరములు మరియు దేహాలను బలపరచుటకు ప్రోటీన్‌లు, బలము మరియు శక్తికోసం కార్బొహైడ్రేట్‌లు, ఎముకలను దృఢంగా చేయుటకు అవసరమైనవి మరియు ఆరోగ్యవంతమైన అతి ముఖ్యమైన విటమిన్‌లు మీకు లభించును. బోర్న్‌విటా తయారు చేసుకోవడం సులభం మరియు అతి రుచిగా ఉంటుంది!

10వ సంయుక్తవారం!

బ్రహ్మాండమైన వర్ణచిత్రం!

భక్త విజయం

ఈస్ట్‌మన్ కలర్

చిత్రపు నారాయణమూర్తి • డి.వి.నరసరాజు

సంగీతం: ఎస్.రాజేశ్వరరావు • నవయుగ

AVM PRODUCTIONS

బసంత్-హైదరాబాద్ అలంకార్-సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

ఆకాశవాణి

సోమవారం 13-2-1967

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోహెర్ట్జ్)

ఉ॥ 6-00 వందేమాతరం, మంగళధ్వని కార్యక్రమవివరణ 6-10 భక్తిరంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 మా కిముత్తావలి 6-50 వాద్యగోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 ఎ మధులేటప్పు 7-30 సంస్కృత పాఠం 7-45 సాహ్రీయసంగీత్ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 మల్లికార్జునమన్సూర్ 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు 12-05 ప్రసార సమాప్తి.

12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి రిలే) 1-00 స్త్రీల కార్యక్రమము (హిందీ) 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రపథి నే 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ మూచన. లలిత సంగీతం 2-10 ఉర్దూలో వార్తలు 2-20 మరాటీ పాటలు 2-50 ప్రసార సమాప్తి

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు 5-35 లలిత సంగీతం. 5-50 వద్యపఠనం 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) (హైదరాబాద్ కడపలు మాత్రమే) 6-25 ముఖ్య ప్రకటనలు విరామ సంగీతం 6-30 వ్యావసాయిక విషయాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష 7-30 విశ్వతరంగిణి గోష్ఠి 7-45 చిత్రసీమ 8-40 చిత్రసీమ 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 జానపద గేయాలు 9-45 రసమయి సాహిత్య కార్యక్రమము (విజయవాడ నుండి రిలే) 10-00 మల్లికార్జున మన్సూర్ 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 హిందీలో వార్తలు 10-40 వాతావరణ సూచన. జనగణమన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

కడప

388.8 మీ (900 కిలోహెర్ట్జ్)

ఉ॥ 8-30 నుండి రా॥ 10-40 వరకు శనివారములు మాత్రము

సా॥ 5-30 నుండి రా॥ 11-10 వరకు

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోహెర్ట్జ్)

సా॥ 5-30 నుండి రా॥ 10-40 వరకు

89.42 మీ (3355 కిలోహెర్ట్జ్) (హైదరాబాద్ మాత్రమే)

ఉ॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 7-30 లలిత సంగీతం 7-45 ప్రసార సమాప్తి.

62.50 మీ (4800 కిలోహెర్ట్జ్)

6-00 హైదరాబాద్ ఎ వలె 6-30 సావిత్రి సత్యమూర్తి; వయొలిన్ 9-30 వాతావరణ. సూచన ప్రసారసమాప్తి.

42.02 మీ (7140 కిలోహెర్ట్జ్)

మ॥ 11-45 హైదరాబాద్ ఎ వలె 12-05 ప్రసార సమాప్తి.

12-30 హైదరాబాద్ ఎ వలె 1-00 ఎ. మధులేటప్పు 1-30 హైదరాబాద్ ఎ వలె 2-10 గానమధు 2-20 హైదరాబాద్ ఎ వలె 2-50 ప్రసార సమాప్తి.

62.50 మీ (4800 కిలోహెర్ట్జ్)

సా॥ 5-30 హైదరాబాద్ ఎ వలె 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ ఎ వలె 9-20 విరామ సంగీతం (ఢిల్లీనుండి రిలే) 9-30 హైదరాబాద్ ఎ వలె 10-00 సావిత్రి సత్యమూర్తి; వయొలిన్ 10-30 హైదరాబాద్ ఎ వలె 10-40 వాతావరణ మూచన, జనగణమన ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోహెర్ట్జ్)

ఉ॥ 6-00 వందేమాతరం, శుభోదయం, ప్రసారవిశేషాలు 6-10 భక్తిరంజని (హైదరాబాద్ నుండి రిలే) 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 మా కిముత్తావలి 6-50 బజారు ధరలు 6-55 విరామ సంగీతం 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ వలె 7-30 సంస్కృత పాఠము (హైదరాబాద్ నుండి రిలే) 7-45 సంగీత శిక్షణ (జూనియర్లకు 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 హైదరాబాద్ వలె 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు హైదరాబాద్ నుండి రిలే 12-05 ప్రసార సమాప్తి

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 అడ్డాల లలితాదేవి 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ మూచన, ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు 5-35 లలిత సంగీతం. వద్యపఠనం (హైదరాబాదునుండి రిలే) 6-00 ఆంగ్లంలో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 వాద్యబృందము 6-25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం 6-30 పంట సీమలు, 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ వలె 7-45 చిత్రతరంగిణి ఫిల్మ్ సంగీతం 8-40 సుబద్ధ సంగీత్ 9-00 ఆంగ్లములో వార్తలు 9-20 విరామ సంగీతం 9-30 ఆంధ్రప్రదేశ్ జానపదగేయాలు (హైదరాబాద్ నుండి రిలే) 9-45 రసమయి సాహిత్య కార్యక్రమం 10-00 భక్తిరంజని; తత్వాలు, హిందీ భజనలు; 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 జనగణమన, ప్రసార సమాప్తి.